WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం మే 31, 2025

| సంపుటి - 21 | పేజీలు -12 + 8 |
| --- | --- |
| సంచిక 254 | వెల - 7 |

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు




**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని

- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం

వివరాలు 2లో..

TV3 CHANNEL

# జర్నలిస్టుల ఉద్యమ బావుటా టీజేఎఫ్



నేడు నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో ఘనంగా టీజేఎఫ్ రజతోత్సవ సంరంభం

**హైదరాబాద్, (నినాదం):**

*చరిత్రలో ఇరవై ఐదు ఏళ్లు, సాధారణమైన విషయం కాదు, ఎన్నో ఒడిదొడుకులు, ఎన్నో అవాంతరాలు, అవమానాలు, అవహేళనలు, మీతో ఏమవుతుంది అన్న ఎత్తిపొడుపులు... తెలంగాణ అంటూ తిరిగితే మీకు భవిష్యత్తులో ఉద్యోగాలు ఉండవు, మీడియా మొత్తం ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లో ఉంది. జాగ్రత్తా...అంటూ హెచ్చరికలు. ఇలాంటి వాటన్నింటిని తట్టుకొని, అవమానాలను దిగమింగుకొని, అవహేళనలను ఎదుర్కొని ముందుకు సాగడం అంటే అంత సులువైనదేమీ కాదు. వెనకా, ముందూ ఎవరూ లేరూ... ఏ పార్టీల మద్దతూ లేదు. జేబులో పావలా గవ్వ లేదూ... అయినా, ఓ బలైమన ఆకాంక్ష. పోరాట పటిమ, మమ్మల్ని ముందుకు నడిపించింది.*

మలి దశ తెలంగాణ ఉద్యమం 1997 లోనే ప్రారంభం అయింది. స్వరాష్ట్ర ఆకాంక్ష, వలస దోపిడీ పాలన నుంచి విముక్తి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న తరుణం. వలసాంధ్ర పాలకుల దోపిడీ విధానాలు, అన్నిరంగాల్లో తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్షపై పోరాటం చేయాలని యావత్ తెలంగాణ సమాజం అంతా పొయ్యిమీది కుండలో గటుక ఉడుకుతున్నట్లుగా... ఉడుకుతోంది. లోలోపల గుజుగులాటలు... పెనుగు లాటలు. అక్కడో ఇక్కడో చిన్న చిన్న సమావేశాలు, సదస్సులు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరిగిన వివక్షపై మేధోమథనాలు. మొట్ట మొదటగా మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలే ప్రారంభించాయి. అభ్యుదయ భావాలు గల శక్తులు తెలంగాణ సమాజంలో స్వరాష్ట్ర ఉద్యమం కోసం కదలికను తీసుకువచ్చాయి. 1997 మార్చి 8,9 తేదీలలో భువనగిరిలో గద్దర్ ఇన్నయ్య, పాశం యాదగిరిల నాయకత్వంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల తెలంగాణ రాష్ట్రం– అవశ్యకత సదస్సు, బహిరంగ సభ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఒక చారిత్రక సందర్భం. ఒక పునాది రాయి. ఇదే సమయంలో గాదె ఇన్నయ్య ''దగాపడ్డ తెలంగాణ'' పేరుతో తెలంగాణ ప్రాంతానికి సాగునీరు, విద్యుత్, ఉద్యోగాలు, నిధులల్లో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఒక పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఆ పుస్తకం ఉద్యమానికి ఒక స్ఫూర్తి. ఇలా మలిదశ తెలంగాణ ఉద్యమం తొలి నాళ్లలో బుద్ధిజీవులు అనుకున్నవారే ముందుగా కార్యాచరణను ప్రారంభించారు. దీంతో ప్రజా ఉద్యమాలకు మద్దతు తెలిపే సంఘాలు, సంస్థలు, పార్టీలు తెలంగాణ ఒక ప్రజాస్వామిక ఆకాంక్ష అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాల్సిందేనని మద్దతు పలకడం మొదలు పెట్టాయి. ఇలా తెలంగాణ సభలు, సమావేశాలకు వెళుతూ, కవర్ చేస్తూ, వాటిల్లో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో మమేకం అవుతున్న కొద్ది మంది జర్నలిస్టులం తెలంగాణ కోసం జర్నలిస్టులుగా మనం కూడా మనవంతు పాత్రను ఎందుకు నిర్వర్తించవద్దు అని అనుకున్నాం. మరి ఎట్లా...? పత్రికలు, మీడియా సంస్థలు అన్నీ అప్పటికి ఆంధ్ర ప్రాంతం వారి చేతుల్లోనే ఉన్నాయి. యాజమాన్యాలు, బాస్ లు అంతా వాళ్లే... మనం 'తెలంగాణ' అంటే మన ఉద్యోగాలు ఉంటాయా...? మనం మనగలుగుతామా.... ఇలా తర్జన, భర్జనలు చర్చోపచర్చలు సాగాయి. ఏదైతే అది అయిందీ, తెలంగాణ కోసం మనం నిలబడదాం... ఉద్యోగాలు ఉన్నా...




### ఏర్పడి నేటికి 25 ఏళ్లు

పోయినా ఒక్కటే, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఈ భూమి పుత్రులుగా మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిద్దాం అని అనుకున్నాం. అల్లం నారాయణ, క్రాంతి, పిట్టల శ్రీశైలం, రమణ కుమార్, శశికాంత్, కందూరి రమేష్ బాబు, రాజేష్ అనే ఒక ఏడుగురం 2001, మే 31న హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా '' తెలంగాణ జర్నలిస్టు ఫోరం''ను ఏర్పాటు చేశాం. ఇది జర్నలిస్టుల ఉద్యమ చరిత్రలో లిఖించదగిన రోజు. ఇదే వేదికగా అప్పటికే తెలంగాణలో ప్రముఖులైన తెలంగాణ జర్నలిస్టులతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరం ఎంత ఉంది అని వివరిస్తూ రాసిన వ్యాసాలతో 'మే 31, తెలంగాణ జర్నలిస్టులు' పేరుతో ఒక పుస్తకాన్ని తీసుకువచ్చాం. అట్లా ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టు ఫోరం ప్రయాణం నెమ్మది నెమ్మదిగా తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి, మహోద్యమంగా రూపుదిద్దుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పాటు చేసే సభలు సమావేశాల్లో పాల్గొనడం, వారికి మద్దతు తెలపడం. తెలంగాణ కోసం కొట్లాడే, మాట్లాడే వారందరినీ ఒక వేదిక మీదకు తీసుకురావడం వంటివి టిజెఎఫ్ అనేకం చేసింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకూ నిర్వహించిన కలం ఖవాతు, తెలంగాణను వ్యతిరేకించే వ్యక్తులు, పార్టీలను కూడా ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి వారితో తెలంగాణకు సానుకూలంగా నిర్ణయం, ప్రకటనలు చేయించడం ఉద్యమంలో జర్నలిస్టు ఫోరం నిర్వహించి కీలక పాత్ర. ఉస్మానియ యూనివర్సిటీలో అన్ని విద్యార్థి సంఘాలు తెలంగాణను కోరుకుంటున్నాయి. కానీ ఎవరికి వారుగా సంఘాల పేరుతో ఉద్యమాలు చేస్తూ, కొన్ని సందర్భాల్లో చిన్న, చిన్న విషయాల్లో ఒకరిని ఒకరు వ్యతిరేకించుకునే పరిస్థితులు











2లో..

## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

- బిఆర్‌ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారంగాంధీ భవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవి త ఎపిసోడ్ టీ కప్పులో

▸▸వివరాలు 2లో

## పథకాల అమలుకు... పునరంకితం కావాలి

అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన




3

## హాజీపూర్ గ్యాంగ్ సన్నబియ్యమూ స్మగ్లింగ్

- రెండు నెలల్లో 8 లారీలు..!
- ఓ లారీ పట్టుబడటంతో గుట్టు బట్టబయలు
- వాంకిడి, నిర్మల్, జగిత్యాలకు రవాణా






ధర్మారం వద్ద ఇటీవల పట్టుబడ్డ రేషన్ బియ్యం లారీ (ఫైల్)

*ప్రభుత్వం పేదలకోసం పంపిణీ చేసే దొడ్డుబియ్యం సన్న బియ్యంగా మారినా స్మగ్లింగ్ మాత్రం ఆగటంలేదు. రేషన్ అక్రమ రవాణాను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రకంగా చేపట్టిన పథకాన్ని సైతం కొందరు నిర్వీర్యం చేస్తున్నా రు. క్షేత్రస్థాయినుండి రాష్ట్ర స్థాయివరకు సివిల్ సప్లై అధికారులు మొదలు లా అండ్ ఆర్డర్, టాస్కు ఫోర్స్ పోలీసులు, విజిలెన్స్ మొదలగు అధికారుల పర్యవేక్షణ ఉన్నా మంచిర్యాల జిల్లా హాజీపూర్ గ్యాంగ్ వీరెవరినీ లెక్కచేయటం లేదు. ఇటీవల పెద్దపల్లి జిల్లా ధర్మారం పోలీసులకు పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడటమే ఇందుకు సరైన నిదర్శనం.*

**మంచిర్యాల ప్రతినిధి,మే 30( నినాదం):**

**రెండు నెలల్లో 8 లారీలు..!**

మంచిర్యాల జిల్లాలోగల హాజీపూర్ లో రేషన్ స్మగ్లింగ్ చేసే నలుగురు సభ్యులు గల ఓ ముఠా కలదు. ఈ దందాలో వీరంతా కరుడుగట్టిన మాఫియాగా పేరుంది. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ ప్రారంభంనుండి సదరు దందాకు చెందిన దాదాపు అందరూ దుకాణం కట్టేయగా, హాజీపూర్ గ్యాంగ్ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇదివరకటంతకాకపోయినా అడపాదడపా స్మగ్లింగ్ సాగిస్తూనే ఉన్నారు. గడిచిన ఈ రెండు నెలల కాలంలో వరంగల్, జగిత్యాల, నిర్మల్ మొదలగు జిల్లాలకు సుమారు 7 నుండి 8 లారీల సరుకు తరలించినట్లు తెలిసింది. ధర్మారం వద్ద రెండువందల క్వింటాళ్లకు పైగా బియ్యాన్ని తరలిస్తున్న ఓ లారీ పట్టుబడటంతో హాజీపూర్ ముఠా బాగోతం వెలుగుచూసింది. పేదలు తింటలేరని వందల కోట్ల భారాన్ని భరించి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుడితే, వాటిని సైతం స్మగ్లింగ్ చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వీరిపై పీడీ యాక్టు తరహా కఠిన చట్టాలు అమలుచేసైనా పేదల బియ్యాన్ని సంరక్షించాలని కోరుతున్నారు.

## బ్రహ్మోస్‌తో పాక్‌కు నిద్రలేని రాత్రులు

- వందల మైళ్లు చొరబడి ఉగ్రస్థావరాలపై దాడి
- మన సాయుధ సంపత్తి సత్తాను గుర్తించిన ప్రపంచం
- స్వదేశీ తయారీ ఆయుధాలతోనే బుద్ధి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్ ముగియలేదు
- కాన్పూర్ సభలో ప్రధాని మోదీ ప్రసంగం

**కాన్పూర్, (నినాదం):**

ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ ఆయుధ శక్తికి యావత్ ప్రపం చం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా బ్రహ్మోస్ క్షిపణులు మన దేశ శత్రువులకు నిద్ర లేకుండా చేశాయని ప్రధాని మోడీ అన్నారు.

▸▸వివరాలు 2లో



## కూటమి అరాచక పాలనకు ఏడాది


- జూన్ 4న వెన్నుపోటు దినంగా నిరసన
- జగన్ పిలుపు మేరకు కార్యక్రమాలు: సజ్జల



2

## కడప మహానాడు అద్భుత విజయం

- జిల్లా నాయకత్వమంతా శ్రమించి పనిచేశారు
- కార్యకర్తల సమిష్టికృషి అభినందనీయం
- టెలి కాన్ఫరెన్స్‌లో నేతలను ప్రశంసించిన చంద్రబాబు



2

**అమరావతి(నినాదం):** కడప మహానాడు అద్భుతంగా జరిగిందని.. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు... కార్యకర్తలకు హ్యాట్సాఫ్ అని అభినందించారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రులంతా కార్యకర్తల్లా పని చేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహానాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో...

## రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత



2

- వృద్ధులు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు
- జూన్ 1నుంచి ఆదివారాల్లోనూ పంపిణీ ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, (నినాదం):** ప్రజా పంపిణీ వ్యవస్థలో డీలర్లే ముఖ్యమని, వారు బాధ్యతతో సరు కులు పంపిణీ చేయాలని,ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా

## కూటమి అరాచక పాలనకు ఏడాది

అమరావతి,: రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అరాచక, మోసపూరిత పాలనకు జూన్ 4కు ఏడాది అవుతుందని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి అన్నారు.. ఆ రోజు వైసిపి నిరసన దినంగా పిలుపునిచ్చిందని అన్నారు. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు పాలనకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతీ జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడిరచారు..ఏడాదిలో ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ప్రశ్నించే గొంతులు లేవకుండా భయోత్పాతాన్ని సృష్టించిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఉండదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది లోనే 95 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఏడాదిలో ఎంత విధ్వంసం చేయాలో చంద్రబాబు చూపించారని ఎద్దేవా చేశారు.. అధికారం చేతిలో ఉంటే ఎన్ని దాడులు చేయొచ్చ నేది చేసి చూపించారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పి అధికారం లోకి వచ్చారని.. ఇప్పుడు పీ4 అంటున్నారని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఎవర్నో తీసుకువస్తాను.. మీరు మీరు చూసుకోండి అంటున్నారని.. ఈ మధ్య మరీ బరితెగించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు.. ఎవరూ ప్రశ్నించకుండా హింసాకాండ క్రియేట్ చేస్తున్నారన్నారు.. గతంలో మామకు వెన్నుపోటు– పొడిచారు.. ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ పొడుస్తున్నారని విమర్శించారు.. వెన్నుపోటుకు పేటెంట్ అంటే చంద్రబాబే గుర్తుకు వస్తారన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు– పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటుదినం పోస్టర్‌ను నేతలతో కలసి సజ్జల ఆవిష్కరించారు. చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు– పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు– వేసిన ప్రజలకే వెన్నుపోటు– పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ వెన్నుపోటు–దినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటుమోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత

ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. గతంలో కార్డుదారుల కుటు–ంబాలకు కుటు–ంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్స ప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒక వేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ–పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢల్లీిలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ– కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.



# జర్నలిస్టుల ఉద్యమ బావుటా టీజేఎఫ్

వచ్చినప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు అందరినీ రమేష్ హజారీ నడుపుతున్న ప్రొగ్రెసివ్ మీడియాలో కూర్చొ బెట్టి వారం దరికీ నచ్చచెప్పి, అందరి లక్ష్యం తెలంగాణే అయినప్పుడు వేరు వేరుగా పోరాడితే సమైక్యాంధ్ర పాలకులు విభజించి పాలించి, అణచివేస్తారని, చిన్న, చిన్న విషయాలను పక్కన పెట్టి లక్ష్య సాధన కోసం విద్యార్థులు అందరూ ఒకటై పోరాడాలని చెప్పి, ఉస్మానియాయూనివర్సిటీ విద్యార్థి జెఏసీని ఏర్పాటు అయ్యేలా వారిని గైడ్ చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టు ఫోరంది. ఉస్మానియ యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి జెఏసిగా ఏర్పడడానికి మొట్ట మొదటి భూమి కను పోషించింది టిజెఎఫ్. తెలుగుదేశం పార్టీలో ఉండి, చంద్రబాబు నాయుడుకు నాయకత్వంలో పనిచేస్తున్న ప్రస్తుత అప్పటి మాజీ మంత్రి పోచారం శ్రీని వాస్ రెడ్డిని ఆర్టీసి కళ్యాణ మండపం వేదికగా ఏర్పా టు చేసిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం సభలో ఆయన టిడిపి రాజీనా మా చేసి తెలంగాణ కోసం టిఆర్ ఎస్ పార్టీలో చేరేలా చేసిన సంస్థ టిజెఎఫ్. అసెంబ్లీలో తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలను వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా సీమాంధ్ర ప్రాంత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డిలు చేసినప్పుడు మాక్ అసెంబ్లీని నిర్వహించి తెలంగాణ లోని అన్ని పార్టీల ఎమ్మెల్యేను పిలిచి ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చింది తెలంగాణ జర్నలిస్టు ఫోరం.

**ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద టిజెఎఫ్ ధర్నా:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర కీలకమైనది. భారత దేశ చరిత్రలో ఒక అస్తిత్వ ఉద్యమ పోరాటంలో కానీ, ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో కానీ జర్నలిస్టులు పాల్గొన్న ఏకైక ఉద్యమం తెలంగాణ ఉద్యమం. సాతంత్ర్య ఉద్యమం తర్వాత స్వరాష్ట్ర ఉద్యమం కోసం జర్నలిస్టు రోడ్డెక్కిన చరిత్ర టిజెఎఫ్ దే. 2011 మే 19న రాష్ట్ర సాధన కోసం ఢిల్లీ దాకా వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసిన ఏకైక జర్నలిస్టు సంఘం టిజెఎఫ్. అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పెట్టాలని ఢిల్లీలో నినదించిన సంస్థ టిజెఎఫ్. అసెంబ్లీలో తెలంగాణ ఎమ్మెల్యేలను మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నప్పుడు లక్డీకాపూల్ లో ఉన్న శ్రీధర్ ఫంక్షన్ హాల్ లో మాక్ అసెంబ్లీని ఏర్పాటు చేసి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అణచివేతను, అసెంబ్లీలో తెలంగాణ శాసనసభ్యుల గొంతు నొక్కడాన్ని ఒక నిరసన రూపంలో తెలియజేసిన సంస్థ టిజెఎఫ్. ఛలో అసెంబ్లీ, సకలజనుల సమ్మె, సాగరహారం వంటి కీలకమైన ఉద్యమాలలో కదం, కదం కలిపి నడచిన సంస్థ తెలంగాణ జర్నలిస్టు ఫోరం. చివరికి రాష్ట్ర విభజన బిల్లు అసెంబ్లీ ఆమోదం కోసం వచ్చినప్పుడు, ఆ బిల్లును చర్చకు రాకుండా అడ్డుకునేందుకు సీమాంధ్రకు చెందిన అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకమై తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తున్నపుడు, తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలను ఒకే వేదిక మీదకు తెచ్చి లక్డికాపూల్ లోని ఆశోకా హోటల్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, శాసనసభలో ఫ్లోర్ కో–ఆర్డినేషన్ ఎలా ఉండాలని గైడ్ చేసిన సంస్థ తెలంగాణ జర్నలిస్టు ఫోరం. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలా తెలంగాణ ఉద్యమం ఆసాంతం నడుస్తున్న చరిత్రకు, చరిత్ర మలుపు తిరిగిన ప్రతీ సందర్భానికి సాక్ష్యం తెలంగాణ జర్నలిస్టు ఫోరం.టిజెఎఫ్– టియుడబ్ల్యూజె:తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కొద్ది రోజుల ముందే 2014 మార్చి 9న తెలంగాణ జర్నలిస్టు ఫోరం– తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియుడబ్ల్యూజె) గా ఆవిర్భవించింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అల్లం నారాయణ గారి నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయడానికి ఒక యూనియన్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు టిజెఎఫ్ టియూడబ్ల్యూజే గా అవతరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టివి ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఉద్యోగులకు సంస్థల యాజమాన్యాలు సక్రమంగా వేతనాలు ఇవ్వనప్పుడు స్టూడియో ఎన్, సివిఆర్, ఎట్ న్యూస్ వంటి మీడియా సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఉద్యోగులకు వేతనాలు ఇప్పించిన సంఘం టియుడబ్ల్యూజె. పోరాట నేపథ్యంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం(TUWJ) తన వంతు పాత్రను పోషిస్తుంది.ఈ సుదీర్ఘ ప్రయాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో మరణించిన జర్నలిస్టు కలం వీరులందరికీ నివాళులు అర్పిస్తూ....

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామీర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి. షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్– పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్–పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# జర్నలిస్టుల జాతర రజతోత్సవంకు తరలిరావాలి

### టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్

**కోరుట్ల(నినాదం):** జర్నలిస్టుల జాతర రజితోత్సవ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకుందామని టీయూడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్ అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల జాతర పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 31న హైదరాబాద్లో జరగనున్న జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టు లు తరలిరావాలని పిలుపు నిచ్చారు. టీయూడబ్ల్యూజె, టీజెఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జగిత్యాల జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలని అన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మన యూనియన్ ఆవిర్భవించి0దని అన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. యూనియన్ ఏర్పడి 25 ఏళ్ళు పూర్తి సందర్భంగా హైదరాబాద్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'నిర్వహిస్తున్నామని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యలు హాజరవుతా రన్నారు. ఈ జాతరకు మనతో పాటు జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై సక్సెస్ చేయాలన్నారు. ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, రాజుకుమార్,ప్రభాకర్, సంతోష్ ,ముకేశ్, పరందాంలు, సతీష్, నవీన్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.



# కవిత పంచాయితీలో బిజెపిని ఎందుకు లాగుతారు

***- బిఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మా మాకు పట్టలేదు - పదేళ్ల దోపిడీ చేసి...ఉద్యమకారులను అన్యాయం చేశారు***
***- కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్న చరిత్ర వారిది - దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి***
***- పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం - మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు***

హైదరాబాద్: కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్, `లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్దలు కొట్టినట్లు– చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించా రు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు.



పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్ లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు– ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని అన్నారు.

## కడప మహానాడు అద్భుత విజయం

రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ప్రజలతో నాయకులు మరింత మమేక మవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని... ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడిరచారు. మరోవైపు కోనసీమ జిల్లాలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం మధ్యాహ్నం గంటలకు ముమ్మిడివరం మండలం సి.హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు– చేసిన హెలిపాడ్‌లో సీఎం దిగనున్నారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1:05 గంటలకు కాట్రేనికోన మండలం చెయ్యారులో ఉపాధి హామీ పథకంలో పూడికతీత తీసే ఉపాధి కూలీలతో మాటామంతి నిర్వహిస్తారు. అనంతరం అక్కడే ఏర్పాటు– చేసిన కార్యక్రమంలో పలువురు అర్హులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు. అదే గ్రామంలో ఏర్పాటు– చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్తులతో సమావేశం కానున్నారు. అక్కడే జిల్లాకు సంబంధించి పేదల సేవలో బంగారు కుటుంబ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలో 3:35 గంలకు నియోజకవర్గం లోని టీ–డీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొననున్నారు. 5:15 గంటలకు గున్నేపల్లి హెలిప్యాడ్ నుంచి తిరిగి ప్రయాణం కానున్నారు. జిల్లాలో సుమారు ఐదు గంటల పాటు– సీఎం పర్యటన జరగనుంది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు–ను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ కృష్ణారావు, చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజులు పరిశీలించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని వారు కోరారు.

### బ్రహ్మోస్‌తో పాక్‌కు
# నిద్రలేని రాత్రులు

శుక్రవారం ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ త్రివిధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సోదరీమణుల కోపాన్ని ప్రపంచమంతా చూసిందని తెలిపారు. పాకిస్థాన్ లోపల.. వందల మైళ్ల లోపల.. వారి ఇళ్లల్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసినట్లు– తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ గజగజలాడిరదని.. దెబ్బతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసిందని వెల్లడిరచారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడిరచాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పుర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేఠీలోని ఏకే203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రదాడులపై భారత్ ఎప్పుడూ తీవ్రంగా స్పందిస్తుందని.. సైన్యం సమయం, ప్రణాళికలు వేసుకుని దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇక అణు బెదిరింపులకు భారత్ ఎప్పుడూ భయపడదని తెలిపారు. స్వచ్ఛమైన కాన్పూర్ శైలిలో చెప్పాలంటే.. శత్రువు ఎక్కడున్నా వాళ్ల అంతు చూస్తామని మోదీ హెచ్చరించారు. కేవలం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆయుధాలనే ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించినట్లు– చెప్పారు. ప్రపంచమంతా మేక్ ఇన్ ఇండియా శక్తిని.. మన దేశీ ఆయుధాలను చూసిందన్నారు. ఇక మన బ్రహ్మోస్ క్షిపణులు శత్రు భూభాగంలోకి ప్రవేశించి లక్ష్యాలను గుర్తించి విధ్వంసం సృష్టించిందని వెల్లడిరచారు. రక్షణ రంగంలోని పెద్ద కంపెనీలన్నీ ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయని.. అమేఠీకి సమీపంలోనే ఏకే–203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. బ్రహ్మోస్ కొత్త చిరునామా ఉత్తరప్రదేశేనని మోదీ ప్రకటించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలు నిలిపేసింది. వీసాలను రద్దు చేసింది. అలాగే అటారీ సరిహద్దు నిలిపేసింది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతే కాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆపరేషన్ సిందూర్‌తో
# పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

**- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం**
**- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు**
**- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన**

శ్రీనగర్, : పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినందనీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసాగుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినంగా జవాబిస్తామని హె, `చరించారు.ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు–వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ–వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు–ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

**UNITY Small Finance Bank**

## Unity Small Finance Bank Limited

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రూజ్ (ఈ), ముంబయి - 400098

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని తేదీన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1) సోమ్నాథ్ ట్రేడింగ్ కంపెనీ, 2) బస్వబోయిన ప్రణవంత్, 3) బస్వబోయిన శారదా<br>రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005017524<br>స్వాధీనత రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ : 29.05.2025 | డిమాండ్ నోటీసు తేదీ : 10.02.2024, తేదీ : 03.02.2025 నాటికి రూ.53,15,602.41 (రూపాయలు యాభై మూడు లక్షల పదిహేను వేల ఆరు వందల రెండు మరియు పైసలు నలభై ఒక్కటి మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు అదనము. |

**తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ : ఆస్తి నెం.1 :** హైదరాబాద్, పంజాగుట్ట వద్ద గల సర్వే నెం.118/2 మరియు 118/4 లలో ఆవరణ నెం.8-3-949/4 & 5 లలో "మధుస్ హౌస్" గా పిలువబడే భవనములో 640 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 14.35 చ.గ.ల విస్తీర్ణం అవిభాజ్యవాటాతో పాటు 700 చ.అ.ల (కామన్ ఏరియా టు వీలర్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణం సూపర్ బిల్టప్ ఏరియాతో విడి ఇంటి నెం.8-3-949/4 & 5/ఎల్-జి-1 తో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం. ఎల్‌జి-1 స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా ప్రకారం) ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : రోడ్, దక్షిణం : ప్యాసెజ్, తూర్పు : ఎల్‌జి-2, పడమర : పొరుగువారి భూమి.
**ఆస్తి నెం.2 :** హైదరాబాద్, పంజాగుట్ట వద్ద గల సర్వే నెం.118/2 మరియు 118/4 లలో ఆవరణ నెం.8-3-949/4 & 5 లలో "మధుస్ హౌస్" గా పిలువబడే భవనములో 640 చ.గ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 4.35 చ.గ.ల విస్తీర్ణం అవిభాజ్యవాటాతో పాటు 212 చ.అ.ల (కామన్ ఏరియా టు వీలర్ పార్కింగ్‌తో కలిపి) విస్తీర్ణం సూపర్ బిల్టప్ ఏరియాతో విడి ఇంటి నెం.8-3-949/4 & 5/జి-2తో గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నెం.జి-2 స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా ప్రకారం) ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : కారిడార్ మరియు మెట్లు, దక్షిణం : షాప్ నెం.జి-1, తూర్పు : షాప్ నెం.జి-4, పడమర : కారిడార్.

**తేదీ: 31.05.2025, ప్రదేశం: తెలంగాణ** సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

## HINDUJA HOUSING FINANCE LIMITED

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

### ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం- IV-A) (రూల్ 8 (6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271, నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిల **మొత్తం** రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 16-జూన్-2025 -1100 గంటలు -1400 గంటలు. బయానా చివరి తేదీ: 18-జూన్-2025న సా. 5 గం.ల వరకు. ఇ-వేలం తేదీ/సమయం: 20-జూన్-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

| | | | |
|---|---|---|---|
| 1 | LAN NO.AP/HDB/HYDB/A000000342. 1. శ్రీ ఉదయ్ కృష్ణ కల్లేపల్లి 2. శ్రీమతి శ్రీదేవి కల్లేపల్లి. ఇరువురి నివాసం: ఇం.నెం. 2-3-735/4, లలితానగర్, రోడ్ నెం.4, తట్టి అన్నారం, నాగోల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500 068. స్వాధీనత తేదీ: 07-03-2024 | | |
| | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 07-10-2021 & రూ.17,56,940/- 28/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ. 27,78,504/- | రిజర్వ్ ధర రూ.49,27,400/- | బయానా (ఇఎండి): రూ.4,92,740/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆస్తి షెడ్యూల్: తెలంగాణలోని కుంట్లూరు గ్రామపంచాయత్ పరిధిలోని హయత్‌నగర్ రెవెన్యూ మండలం, ఆర్‌ఆర్ జిల్లా, కుంట్లూరు గ్రామంలో ఉన్న 150 చదరపు గజాల లేదా 125.41 చదరపు మీటర్ల (300 చదరపు గజాలలో) తూర్పు భాగంలో ప్లాట్ నెం.14లో నిర్మించిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.13, తూర్పు: ప్లాట్ నెం.7, పశ్చిమం: ప్లాట్ నెం.14 పశ్చిమ భాగం | | |
| 2 | LAN NO. AP/HDB/TRKP/A000000068. 1. శ్రీ జయ కుమార్ రామిశెట్టి 2.శ్రీమతి శివ నాగలక్ష్మి రామిశెట్టి. నివాసం: ఫ్లాట్ నెం.412, శ్రీ సాయి అనురాగ్ న్యూ టౌన్ ఫేజ్-2, తూంకుంట, షామీర్‌పేట్(మం) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500078. స్వాధీనత తేదీ: 18-02-2025 | | |
| | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం: 16-11-2024 & రూ.46,01,996/- 28/05/2025 నాటికి బకాయి మొత్తం: రూ. 48,29,976/-. | రిజర్వ్ ధర రూ.48,00,000/- | బయానా (ఇఎండి): రూ.4,80,000/- |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: డాక్యుమెంట్ నెం. 1228/2023 తేదీ 03-03-2023 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ కింద కవర్ చేయబడిన ఆస్తి. తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, షామీర్‌పేట్ మండలం, తూముకుంట గ్రామం & మున్సిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 93లోని భాగములో మొత్తం 2136.22 చ.గ.ల విస్తీర్ణములో 44.50 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో 1170.0 చ.అ.ల (కామన్ ఏరియా & ఒక కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లుతో కలుపుకొని) కట్టబడి ప్రదేశముతో "ఎస్ కె రెసిడెన్సీ"గా పిలువబడే కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.105 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి, తూర్పు: సర్వే నెం. 93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి, పశ్చిమం: సర్వే నెం. 93లోని మెస్సర్స్ అనురాగ్ ఇన్‌ఫ్రా-ప్రాజెక్ట్స్ భూమి. | | |

చెల్లింపు విధానం :- అన్ని చెల్లింపులు హైదరాబాద్ వద్ద చెల్లించబడేలా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా RTGS/NEFT ద్వారా చెల్లించవలెను.

ప్రత్యేక సూచనలు / హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటిరి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లు / బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన ఏవైనా వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:-1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రిసోర్స్ ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు (ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి) ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా లోపానికి బాధ్యత వహించవు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటర్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటర్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటర్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఈ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఈ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ ఓన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం-68, 3వ అంతస్తు సెక్టార్ 44 గుర్గావ్ హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, మిస్ ధరణి మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@clindia.com 7. ఇ-వేలంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తిగల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 18-06-2025న లేదా అంతకు ముందు చెల్లించాలి. 9. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, అధీకృత అధికారి, HHFL బ్రాంచ్ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271, నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో సమర్పించాలి. చివరిగా 18-06-2025న మ. 03:00 గంటలలోపు పంపాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ - (పైన పేర్కొన్న విధంగా) ఆస్తి (పైన పేర్కొన్న విధంగా)" అని వ్రాయాలి. 10. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటర్‌తో పేర్కొన్న బయానాను చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 11. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం స్వయంచాలకంగా ప్రతిసారీ 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 12. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ లిమిటెడ్, బ్రాంచ్ కార్యాలయం: అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271, నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 కు ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి సర్వీస్ ప్రొవైడర్. 14. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది. మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/RTGS/Chq ద్వారా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాలి. 15. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 16. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 17. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయంలో) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి, లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 18. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 19. మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్ పేరున అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ కొరకు వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఖర్చులు మరియు ఇతర అనుషంగిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 22. అధీకృత అధికారి నిర్ణయం తుది, కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన అందరు బిడ్డర్లు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారిని సంప్రదించండి: శ్రీ అప్పల ప్రీతం కిషోర్, సంప్రదించు నెం. 9963566656, 9701926791. 25. ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 15 (పదిహేను) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్, తేదీ: 31.05.2025. సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

GAYATRI

## గాయత్రి షుగర్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి-2, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ - 500082, తెలంగాణ, ఇండియా. ఇ-మెయిల్: compliance.gayatrisugars@gayatri.co.in
CIN: L15421TG1995PLC020720

**31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల సమూన**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.12.2024 (ఆడిట్ కాని) | త్రైమాసికపు ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | సంవత్సరపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | సంవత్సరపు ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 19,525.57 | 10,953.27 | 22,462.98 | 33,610.84 | 37,711.06 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 3,885.40 | 123.99 | 3,361.65 | 107.25 | 703.94 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 3,885.40 | 123.99 | 3,361.65 | 107.25 | 703.94 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 3,885.40 | 123.99 | 3,361.65 | 107.25 | 703.94 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత) | 3,880.60 | 113.18 | 3,336.03 | 70.03 | 660.71 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-) | 7,430.05 | 6,769.05 | 6,479.71 | 7,430.05 | 6,479.71 |
| 7. | రిజర్వు (రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | | | | (15,901.94) | (15,668.14) |
| 8. | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (అసాధారణ ఐటముల ముందు) (ఒక్కొక్కటి రూ. 10 చొప్పున) | | | | | |
| | బేసిక్ (రూ. లలో) | 5.29 | 0.18 | 5.19 | 0.16 | 0.93 |
| | డైల్యూటెడ్ (రూ. లలో) (*యాంటీ డైల్యూటివ్) | 3.75 | 0.10 | 2.83 | 0.11 | 0.57 |

**గమనిక:**
1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 29 మే, 2025న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.gayatrisugars.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కొరకు
సం/-
టి. సరిత రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00017122)

ప్రదేశము: హైదరాబాద్
తేది: 29.05.2025

# పథకాల అమలుకు... పునరంకితం కావాలి

- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన



నల్లగొండ ప్రతినిధి, మే 30 (నినాదం న్యూస్): పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ఉద్యోగులు రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి పునరంకితం కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రాదామ్య పథకాలైన ధాన్యం సేకరణ, వ్యవసాయం, రుతుపవనాలు, ఇందిరమ్మ ఇండ్లు,భూ భారతి పథకాలపై ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించి నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పంటలు, ధాన్యం సేకరణ ,నీటిపారుదల విషయంలో రాష్ట్రంలోనే అత్యధికంగా ఉన్న జిల్లాగా పేరుగాంచిందని, నల్గొండ జిల్లా భారతదేశానికి భాండాగారంగా నిలవాలని ఆకాంక్షించారు .నల్గొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధి రాష్ట్రానికి మార్గదర్శకం కావాలని అన్నారు. అధికారులు ఇప్పటి వరకు ఉన్న నిర్లిప్తతని వదిలేసి పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలని, ముఖ్యంగా రానున్న రాష్ట్ర అవతరణ దినోత్సవం నుండి ప్రజల సేవకు అందరు కలిసి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులందరూ మరింత ప్రతిభావంతంగా పనిచేయాలని కోరారు. ఇరిగేషన్ విషయంలో కృష్ణాజలాలను పూర్తిగా వాడుకునేందుకు తమ హయాంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ను పూర్తి చేస్తామని చెప్పారు. వివిధ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, సంక్షేమానికి సంబంధించి శాసనసభ్యుల మాటే చివరి మాటగా పాటించాలని ,అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం లోపు సివిల్ పనులన్నింటికీ టెండర్లు, ఇతర అనుమతులన్నీ పూర్తి చేసుకుని వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేపట్టే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఈ సంవత్సరం లక్ష మెట్రిక టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములను మంజూరు చేస్తామని, ఇందుకుగాను స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్లతో ఆయన కోరారు. నల్గొండ జిల్లాకు అదనంగా ఏ ఈ ఓ లు కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు ఏఈఓ లను నియమించుకునే అధికారం కలెక్టర్లకు ఇచ్చామని, అందువల్ల వెంటనే అవసరమైనంత మంది ఏ ఈ ఓ లను నియమించుకుని ప్రభుత్వానికి అనుమతి కోసం రాయాలని ఆయన సూచించారు. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు అవకాశం ఉందని, అందువల్ల రైతులు పామాయిల్ తోటలు పెంచాలని, ప్రత్యేకించి నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఎక్కువ అవకాశం ఉన్నందున సూర్యాపేట నల్గొండ మధ్యన ఆయిల్ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు . .వరి పంట వేసి ఇబ్బందులు పడవద్దని, అలాగే ఎరువులు ,యూరియా వాడకాన్ని తగ్గించాలని, డిమాండ్ ఉన్న పంటలు వేయాలని రైతులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం అత్యధికంగా ధాన్యం సేకరణ చేయడం పట్ల నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని అభినందించారు. వచ్చే సీజన్ నుండి అన్ని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు , ధాన్యం ఆరబెట్టే యంత్రాలను ఇస్తామని ,ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం లో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాధించలేని విధంగా దాన్యం సేకరణ తెలంగాణ రాష్ట్రంలో చేయడం జరిగిందని, మే 29,2023 నాటికి రాష్ట్రంలో యాసంగిలో కేవలం 47 లక్షల మెట్రిక టన్నుల వరి ధాన్యాన్నీ కొంటె, ఈ సంవత్సరం మే 29 నాటికి 67 లక్షల మెట్రిక టన్నులు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సన్నబియ్యం పై సుమారు 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, గతంలో రెండు కోట్ల 87 లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దొడ్డు బియ్యం అందించగా, 70% అక్రమంగా తరలించబడిందని, తమ ప్రభుత్వం సన్న బియ్యం పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఉచితంగా ఇస్తున్నామన్నారు. సూర్యాపేట ఫారెస్ట్ భూములాన్నిటికి తిరిగి పచ్చ దనం తీసుకువచ్చేలా అవసరమైతే తన ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు ఇవ్వడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 12 లక్షల భూములు సాగు లో ఉన్నాయని, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం రెండులక్షల మెట్రిక టన్నుల ధాన్యం ఎక్కువగా పండించామని,ఇందుకుగాను జిల్లా కలెక్టర్ ను ఆయన అభినందించారు.సమావేశంలో ఎమ్మెల్యేలు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, బత్తుల లక్ష్మారెడ్డితోపాటు పలువురు ఎమ్మెల్యేలు కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లతో మాన్సూన్ ప్రిపరేటరీ సమావేశం




హైదరాబాద్, మే 30 (నినాదం న్యూస్): జీహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్ పరిధిలో కార్పొరేటర్ లతో మాన్సూన్ ఎమర్జెన్సీ ప్రిపరేటరీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులతో పాటు కార్పొరేటర్లు కూడా హాజరై, వర్ష కాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే సమస్యలు వివరించారు, అత్యవసర రోడ్ల రిపేర్ ప్రాధాన్యత, నాలాల పరిశుభ్రత తదితర అంశాలపై చర్చించారు. డిప్యూటీ మేయర్ గారు క్రమశిక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం సమయస్ఫూర్తిగా పనిచేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు, వర్షపు సమయం లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్ లో ఉన్న నాలాల పనులను త్వరగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.అందరికీ సహకారాన్ని అందించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని డిప్యూటీ మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పరిధి లోని కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వ్యాపారాలు చేస్తే.. చర్యలు తప్పవు

- జిల్లాలో నకిలీ ఇంజన్ ఆయిల్ పట్టివేత
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట, కోదాడ,మే 30(నినాదం న్యూస్): నకిలీ వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూర్యా పేట జిల్లా ఎస్పీ కె. నరసింహా అన్నారు.శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... సులభం గా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ కు చెందిన కాకాని నాగ వెంకటేశ్వర్ 1998 నుండి విజయవాడలోని ఇంజన్ ఆయిల్ కంపెనీలో ఇంజన్ ఆయిల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ఉద్యోగం చేసేవాడని,ఇంజన్ ఆయిల్ తయారీలో అనుభవం రావడం తో డూప్లికేట్ ఇంజన్ ఆయిల్(నకిలీ ఇంజన్ ఆయిల్) తయారు చేయడం మొదలు పెట్టాడన్నారు. నకిలీ ఇంజన్ ఆయిల్ తయారు చేసి స్టిక్కర్లు వేసి బైకు మెకానిక్ లకు తక్కువ ధరకు సరఫరా చేసేవాడని తెలిపారు.కలకత్తా నుండి Castrol, Pro Honda, Hero, Servo, Bajaj DTS స్టిక్కర్లు, లేబుల్స్, ప్లాస్టిక్ డబ్బాస్ తెప్పించి విజయవాడలో దొరికే మడ్డి ఆయిల్ ఫిల్టర్ చేసే వారి వద్ద నుండి నకిలీ ఇంజన్ ఆయిల్ తక్కువ ధరకు కొని పెద్ద పెద్ద డ్రమ్ములు కొనుగోలు చేసి విజయవాడలో తన ఇంటి వద్దనే లీటర్ ప్లాస్టిక్ బాటిల్స్ లో నకిలీ ఇంజన్ ఆయిల్ నింపి టిన్ క్యాప్స్ సీల్ చేసి తయారు చేసేవాడని తెలిపారు. బైక్ మెకానిక్ లకు గుర్తుపట్టని విధంగా లీటర్ 200 రూపాయల చొప్పున అమ్ముతూ బైక్ మెకానిక్ వాళ్ళని మోసం చేస్తున్నాడని అన్నారు.2007 సంవత్సరంలో విజయవాడలో తన ఇంటిలో నకిలీ ఇంజన్ ఆయిల్ బాటిల్స్ లు నింపుతుండగా పట్టుకున్న పోలీసులు విజయవాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేస్ నమోదు చేశారని తెలిపారు. నిందితుడి దగ్గర నుండి 14 లక్షల విలువ గల టొయోటా కారు 16 ,00,000/- లక్షల నకిలీ ఇంజన్ ఆయిల్ స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కేస్ లో చకచక్యంగా వ్యవహరించి నకిలీ ఆయిల్ వ్యాపారస్తున్ని పట్టుకున్న , సి సిఎస్ సి ఐ శివ సి, సిబ్బంది నే, కోదాడ రూరల్ ఎస్ ఐ అనిల్ రెడ్డి సి సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్, కోదాడ రూరల్ సి ఐ రజిత రెడ్డి, తదితరులు ఉన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఖైరతాబాద్ బ్రాంచ్, 6-1-84, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. ఫోన్ నెం. 040-23421615/16/17/18/19/20. మెయిల్ ఐడి: khaira@bankofbaroda.com

### స్వాధీనతా ప్రకటన
### (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్, 2002 (SARFAESI) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు **తేది: 17.02.2025న జారీ చేసిన డిమాండ్ నోటీసు & 04.03.2025న పేపర్ ప్రచురణ** ప్రకారము **రుణగ్రహీతలు/హామీదారులు అనగా 1. మెస్సర్స్ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్, 2. శ్రీ నందమూరి శ్రీనివాస్, 3. శ్రీమతి నందమూరి సురేఖ లను** నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 461.42 లక్షలు (రూపాయలు నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షల నలభై రెండు వేలు మాత్రమే + వడ్డీ మరియు ఇతర ఖర్చులను ఏదైనా ఉంటే రికవరీ తీసివేసి)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు/హామీదారులు రుణ బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **28 మే, 2025న లాంఛన ప్రాయముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
కావున ప్రత్యేకించి భాగస్వాములు మరియు హామీదారులను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం **రూ. 461.42 లక్షలు (రూపాయలు నాలుగు కోట్ల అరవై ఒక్క లక్షల నలభై రెండు వేలు మాత్రమే + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే రికవరీ తీసివేసి క్రింద వర్తించును).**

#### స్థిరాస్తుల వివరణ

1. రంగారెడ్డి జిల్లా, ఎల్.బి. నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద, ఉప్పల్ మం॥, నాగోల్ గ్రా॥, సమతాపురి కాలనీ, బ్లాక్ నెం. 3 వద్ద సర్వే నెం. 133, ప్లాట్ నెం. 19 (పడమటి భాగము) భాగములో సమాన తనఖాగా ఉన్న భూమి మరియు భవనము. మొత్తం ఏరియా 125 చ॥గ॥లు. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి శ్రీనివాస్ తండ్రి ఎన్. రాంబాబు. సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 19 పి భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 19 భాగము, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** రోడ్డు.
2. రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ గ్రామ పంచాయతీ క్రింద, సర్వే నెం. 326, సదాశివ హెవెన్స్, ప్లాట్ నెం. 121-బి & 112-ఎ లో సమాన తనఖాగా ఉన్న భూమి మరియు భవనము. మొత్తం ఏరియా 138.89 చ॥గ॥లు. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి శ్రీనివాస్ తండ్రి ఎన్. రాంబాబు. సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 125 పి & 126 పి, **తూర్పు:** ప్లాట్ నెం. 122, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** రోడ్డు.
3. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, కొహెడ గ్రా॥ వద్ద 400 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 313 ఉత్తరం & దక్షిణ భాగములు. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
4. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, కొహెడ గ్రా॥ వద్ద సర్వే నెం. 848, 400 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 309. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
5. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, కొహెడ గ్రా॥ వద్ద సర్వే నెం. 848, 220 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 310. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
6. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పసుమాముల గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 126/భాగము, ఒక్కొక్కటి 141 చ॥గ॥లు, మొత్తం కలిపి 282 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 31, 32. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
7. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పసుమాముల గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 136/భాగములో 200.37 చ॥గ॥లు విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 34. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
8. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పిగ్లిపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 51/ఎ, గ్రీన్ హిల్స్‌లో ఒక్కొక్క ప్లాటు 200 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెంలు. 41, 48 & 48. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
9. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పిగ్లిపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 51/ఎ, గ్రీన్ హిల్స్‌లో 200 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 29. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
10. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పిగ్లిపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 51/ఎ, గ్రీన్ హిల్స్‌లో 200 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 64. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**
11. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మం॥, పిగ్లిపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 51/ఎ, గ్రీన్ హిల్స్‌లో 200 చ॥గ॥ల విస్తీర్ణములో తనఖాగా ఉన్న నివాస ప్లాట్ నెం. 60. **ఆస్తి యజమాని శ్రీ నందమూరి ట్రాన్స్‌పోర్టర్స్ ప్రతినిధిగా దాని మేనేజింగ్ భాగస్వామి శ్రీ నందమూరి శ్రీనివాస్.**

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28.05.2025
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

## INCRED FINANCIAL SERVICES LIMITED

InCred finance

ప్రాంతీయ కార్యాలయ చిరునామా: ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 57-2-15, 2వ అంతస్తు, శ్రీ నివాస్, పంటకాలువ రోడ్, విజయవాడ-520010.
అధీకృత అధికారులు -గణపురం నాగరాజు & శ్రీకాంత్ సి, సంప్రదించు వివరాలు: 9618030085 & 9866010586, ఇమెయిల్: ganapuram.nagaraju@incred.com & srikanth.cindam@incred.com

### స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడు నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారిచే భౌతికముగా స్వాధీనం చేసుకొనబడిన సదరు స్థిరాస్తి **రుణగ్రహీతలైన రాజారామ్ రేడియేటర్స్, అనుమాస శ్రీవల్లి & సుధీర్ అనుమాస** వారి నుండి **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు బకాయి ఉన్న మొత్తం రుణ ఖాతా నెం. LNHYD31523-246346258** కు సంబంధించి **రుణబకాయి మొత్తం రూ. 31,80,247.82 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఎనభై వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు ఎనభై రెండ మాత్రమే)** సదరు మొత్తాన్ని **రాబట్టుకొనుటకు** క్రింద తెలిపిన ఆస్తిని సెక్యూర్డు క్రెడిటార్‌చే "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలానే" "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన" తేది: **03.07.2025**న బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. **రిజర్వు ధర రూ. 47,39,602/- (రూపాయలు నలభై ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల రెండు మాత్రమే) బయానా రూ.4,73,960.20 (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల అరవై మరియు పైసలు ఇరవై మాత్రమే)** తేది.02.07.2025న సా॥ 6.00 గం॥ల వరకు ది **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి ద్వారా ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు ఆస్తి కొనుగోలు కొరకు సీలు వేసిన వేలం వినతితో పాటు అందుకోవలెను. ఆస్తిని తేది.25.06.2025 నుండి 02.07.2025 వరకు తనిఖీ చేసుకోవచ్చును. **వేలం తేదీ మరియు సమయం 03.07.2025న మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 6.00 గం॥ల వరకు.** సదరు వేలమును **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,** ఇం.నెం.6-3-1107 & 1108, 4వ అంతస్తు, బిఆర్‌ఆర్ కాంప్లెక్స్, హెచ్‌ఎస్‌బిసి బిల్డింగ్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 వద్ద నిర్వహించబడును.

**తనఖా ఆస్తి వివరణ : ఆస్తి : తెలంగాణ రాష్ట్రం 501301, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, చిర్యాల్ గ్రామం & గ్రామ పంచాయతి వద్దగల సర్వే నెం.180, 184, 185 & 186 యొక్క భాగంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి బిల్టప్ ఏరియా 900.0 చ..అ.లతో 133.0 చ.గ.లు లేదా 111.18 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.4-115/8-10 తో ఫ్లాట్ నెం.43 భాగం (తూర్పు భాగం)లో గల నివాస ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.42, పడమర: ఫ్లాట్ నెం.43 భాగం, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫ్లాట్ నెం.34 భాగం.**

అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు **ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క వెబ్‌సైట్ : అనగా **https://www.incred.com/Auction_Notices.html.** లో ఏర్పాటు చేసిన లింక్‌కు రెఫర్ చేయడమైనది.

ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి
తేది : 31.05.2025
సం/- (అధీకృత అధికారి)
ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

## కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

నాగోల్ బ్రాంచ్ (DPCD 6488)
మల్లిస్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, సర్వే నెం.137, ఉప్పల్-నాగోల్ మెయిన్ రోడ్, నాగోల్, హైదరాబాద్-500068.
ఫోన్ - 040-040-28704336, ఇ-మెయిల్ cb6488@canarabank.com,

### చరాస్తుల వేలం అమ్మకపు ప్రకటన

క్రింద తెలిపిన వాటి కొనుగోలు కొరకు ప్రజానికము నుండి ఆఫర్లు కోరుతున్నారు
తెలంగాణ-500068, హైదరాబాద్, కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్ ద్వారా వేలం వేయబడుతున్న చరాస్తులు

దిగువ వారికి, శ్రీ మద్దెల ప్రసాద్ తండ్రి మద్దెల లక్ష్మయ్య, ఇం.నం. 11-16-82, భగత్ సింగ్ నగర్, సరూర్ నగర్, రంగారెడ్డి తెలంగాణ-500035. ఫోన్ : 9493242636.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన చారాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టగా వాటిని కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్ వారు స్వాధీనము చేసుకొని శ్రీ మద్దెల ప్రసాద్ తండ్రి మద్దెల లక్ష్మయ్య, ఇం.నం.11-16-82, భగత్ సింగ్ నగర్, సరూర్ నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500035. నుండి కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్, హైదరాబాద్, వారికి చెందిన బకాయి మొత్తం అనగా తేది **26.05.2025** నాటికి **రూ.7,71,706/-** (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల ఏడు వందల ఆరు మాత్రమే) ప్లస్ **27.05.2025** నుండి దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన వాహనాలను "ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే" ప్రాతిపదికన తేది: **17.06.2025**న విక్రయిచబడును.

| క్ర.సం. | వివరాలు | పరిమాణం | రిజర్వు ధర (రూ.లలో) | బయానా ధర |
|---|---|---|---|---|
| 1 | MAHINDRA XYLO D4 MDI CRDE 2WD 8STR BS1V/05-2017, Date of Registration:11/08/2017, Regn No TS07UE4385 (TAXI PLATE Chassis No MA1YA2JJKH2E49368, ENGINE NO: JJH4E79666 Type of body : HARD TOP | 1 | రూ. 1,46,000/- | రూ. 14,600/- |

బయానాను 13.06.2025న లేదా ఆలోగా సా.4.00 గం.లకు డిపాజిట్ చేయవలెను

*బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు లేవు.
అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రెఫర్ చయగలరు. లేదా కెనరా బ్యాంక్, హైదరాబాద్ నాగోల్ బ్రాంచ్, ఫోన్ నం. 040-29704336, మొబైల్ నెం. 9000209026, 9676340346, కు సంప్రదించవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: ఎ) వాహనము/ మెషినరీని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **తేది: 13.06.2025న ఉ॥ 11.00గం॥ నుండి సా॥ 4.00గం॥ల** వరకు ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చు. బి) రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు వాహనము/ మెషినరీ విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలము ప్రక్రియ సమయమున వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచుకోవచ్చును. సి) రిజర్వు ధరలో 10% బయానా అధీకృత అధికారి, **కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్, హైదరాబాద్** పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్, హైదరాబాద్ **ఖాతా నెం.209272434, IFSC Code CNRB0006488,** ఖాతాకు **RTGS/NEFT** /ఫండ్ బదిలీ ద్వారా **తేది : 13.06.2025న సా॥4.00 గం॥లకు** లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. డి) బయానా చెల్లింపు తరువాత కాగోరు బిడ్డర్లు దిగువ డాక్యుమెంట్లు/ వివరాల కాపీని **కెనరా బ్యాంక్, నాగోల్ బ్రాంచ్, హైదరాబాద్** కు స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా **13.06.2025న సా.4.00 గం.లకు** లేదా ఆలోగా దాఖలు చేయాలి. **i)** బయానా మొత్తము నిమిత్తము డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా దాఖలు చేయవలెను. ఒక వేళ RTGS/NEFT ద్వారా చెల్లించినచో **UTR** నంబర్‌తో దాన్ని ఎక్నాలెడ్జ్‌మెంట్ రశీదు, **ii)** పాన్‌కార్డ్, ఐడి ప్రూఫ్ మరియు అడ్రస్ ప్రూఫ్ ఫోటో కాపీలు దాఖలు చేయవలెను. అయినప్పటికి బిడ్ మొత్తమునందు బ్యాలెన్స్ మొత్తము చెల్లించు సమయమున బ్యాంక్‌కు విజయవంతమైన బిడ్డరు ఈ డాక్యుమెంట్లు ఒరిజినల్ సమర్పించవలెను. **iii)** బిడ్డర్ల పేరు, సంప్రదించు నం., చిరునామా, ఇ-మెయిల్ ఐడి. **iv)** బయానా ఆన్‌లైన్ రిఫండ్ కొరకు బిడ్డర్లు యొక్క బ్యాంక్ ఖాతా వివరములు. **(ఇ)** విజేతకానీ బిడ్డర్లకు ధరావత్తు తిరిగి చెల్లించబడును. అట్టి ధరావత్తుపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. **ఎఫ్)** పైన తెలియజేయబడిన ప్రకారము వేలము రిజర్వు ధర నుండి ప్రారంభించబడును. **బిడ్డర్లు వారి ఆఫర్లను రూ.5,000/- గుణాంకములలో** మెరుగుపరచుకొనవచ్చును. ఆఫ్‌లైన్ వేలం ముగింపుపై అత్యధిక బిడ్డు (రిజర్వు ధర పైన) దాఖలు చేసిన బిడ్డరు, వేలంలో విజయవంతమైన బిడ్డరుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డరు పేర అమ్మకము ఖరారు చేయబడును. **(జి)** విజయవంతమైన బిడ్డరుగా అతడు/ ఆమెను ప్రకటించిన వెంటనే అమ్మకం ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన బయానాతో సహా) గెలుపొందిన బిడ్డరు చెల్లించాలి మరియు మిగిలిన మొత్తము సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకము నిర్ధారించిన తేది నుండి **24గం॥ లలోగా** చెల్లించాలి. అమ్మకపు ధర చెల్లించుటలో గెలుపొందిన బిడ్డరు విఫలమైనచో అతనిచే డిపాజిట్ చేయబడిన మొత్తమును ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి ద్వారా జప్తు చేసుకొనబడును మరియు సదరు ఆస్తి మరలా అమ్మకమునకు పెట్టబడును. **హెచ్) రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు)** కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు గెలుపొందిన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున **TDS** చెల్లించవలెను ఇది విడిగా గెలుపొందిన కొనుగోలుదారుచే చెల్లించవలెను. **(ఐ)** కన్వెయన్స్ కొరకు స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ చార్జీలు మొదలగునవి అన్ని వర్తించు చార్జీలు విజయవంతమైన బిడ్డరే భరించవలెను. **(జె)** ఎటువంటి ముందస్తు కారణములు తెలుపకనే వేలము యొక్క నిబంధనలు మరియు షరతులు వాయిదా వేయుటకు/ రద్దుచేయుటకు లేదా మార్పుచేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. **కె)** ఒక వేళ బిడ్డర్లకు ఇంటర్నెంట్ సదుపాయము లేకున్నచో, కాని ఇ-వేలములో పాల్గొనుటకు ఆసక్తి ఉన్నచో వారు సంబంధిత సర్కిల్ ఆఫీసును సంప్రదించవచ్చును లేదా హైదరాబాద్, నాగోల్-బ్రాంచ్, హైదరాబాద్ బ్రాంచ్ వద్దగల సదుపాయ కేంద్రమువద్ద అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయబడును. **ఎల్)** తదుపరి వివరముల కొరకు **సంప్రదించండి: శ్రీ ఎ కృష్ణమూర్తి, బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైదరాబాద్, నాగోల్ బ్రాంచ్, హైదరాబాద్, (ఫోన్ నం. 041-29704336. మొబైల్ నెం.9000209060, 9676340346), ఇ-మెయిల్ ఐడి: cb6488@canarabank.com.**

తేది: 27.05.2025, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి!

సంపాదకీయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఏపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమాన ప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబం తెలంగాణను అప్పులపాలు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిఆర్‌కు ఏటిఎం లాగా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించుకుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగాణను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇదిలావుంటే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసుకోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అర్థం అవుతోంది.. ఇప్పుడది రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండ బెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరంపెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం, కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడాఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్లది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవు తుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవ డానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికి నూరు పాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుం బానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగాలేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే.. ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

## స్వాతంత్ర్యోద్యమంలో జైలుకెళ్ళిన తొలి తెలుగు మహిళ

**నేడు దువ్వూరి సుబ్బమ్మ వర్ధంతి**



శ్వేత జాతీయుల పాలనలో వారి అరాచకాలకు వ్యతిరేకంగా మహాత్మాగాంధీ ఇచ్చిన సందేశాలకు ప్రభావితమై ఎందరో వ్యక్తిగత ఇబ్బందులను అధిగమించి, బ్రిటీష్ పాలకులకు దేశం నుంచి వెళ్ల గొట్టాలనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగారు. అలాంటి వారిలో దువ్వూరి సుబ్బమ్మ గాంధీజీ ప్రశంసలు పొందిన వనిత. బ్రిటీష్ వారి బానిన సంకెళ్లను తెంచి భరతమాత దాస్య విముక్తి కోసం జరిగిన స్వతంత్ర పోరాటంలో ఎందరో మహిళలు స్ఫూర్తి దాయకంగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఆ చారిత్రక ఉద్యమంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా త్యాగాలకు సిద్ధ పడ్డారు. మహిళలు గడప దాటని కట్టుబాట్ల కాలంలో, భరతమాత దాస్య సంకెళ్లను తెంచేందుకు స్వతంత్ర పోరాటం చేస్తూ ఉద్యమానికి ఎందరో మహిళలు ఊపిరిగా నిలిచారు. అలనాటి మహిళలలో ప్రధమ వరసలో నిలిచే మహిళల్లో తొలి మహిళగాజైలుకు వెళ్ళిన ధీశాలి దువ్వూరి సుబ్బమ్మ. దేశ బాంధవి, సమాజ సేవకురాలు దువ్వూరి సుబ్బమ్మ 1880 - 31మే, 1964) స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన తొట్ట తొలి తెలుగు మహిళ. స్త్రీ జనోద్ధరణకు కృషి చేస్తూనే సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆమె చురుకుగా పాల్గొన్నారు. రాజమండ్రిలో స్త్రీలకు విద్య నేర్పించడం కోసం పాఠశాల, వసతిని ఏర్పాటు చేసారు. కాకినాడలో (1923) జరిగిన కాంగ్రెస్ సభలో సుబ్బమ్మ చేసిన సేవలకుగాను 'దేశ బాంధవి' అనే బిరుదు పొందారు. సుబ్బమ్మ తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామం గ్రామంలో 1880 సంవత్సరం నవంబరు నెలలో మధ్యతరగతి వైదిక బ్రాహ్మణ కుటుంబంలో మల్లాది సుబ్బావధాని దంపతులకు జన్మించారు. దువ్వూరి వెంకయ్యతో బాల్య వివాహం జరగడం, భర్తను చిన్నతనంలోనే కోల్పోయి బాల్య వితంతువు కాగా, ఆ రోజుల ఆచారమును బట్టి ఆమెకు కేశములు తీసివేసినా, తలకు ముసుగు వేసినా, సంప్రదాయ కట్టుబాట్లను కాదని, వేషంకు సిగ్గు పడక, ఆధ్యాత్మిక చింతగల వారైనా, స్వాతంత్ర్య పోరాటంలోనికి పరుగులు తీసిన ధీశాలి.

# జర్నలిస్టుల ఉద్యమ పతాక టీజేఎఫ్‌కు 25 ఏళ్లు

**చరిత్రలో ఇరవై ఐదు ఏళ్లు, సాధారణమైన విషయం కాదు, ఎన్నో ఒడిదొడుకులు, ఎన్నో అవాంతరాలు, అవమానాలు, అవహేళనలు, మీతో ఏమవుతుంది అన్న ఎత్తిపొడుపులు... తెలంగాణ అంటూ తిరిగితే మీకు భవిష్యత్తులో ఉద్యోగాలు ఉండవు, మీడియా మొత్తం ఆంధ్రా యాజమాన్యాల చేతుల్లో ఉంది. జాగ్రత్తా...అంటూ హెచ్చరికలు. ఇలాంటి వాటన్నింటిని తట్టుకొని, అవమానాలను దిగమింగుకొని, అవహేళనలను ఎదుర్కొని ముందుకు సాగడం అంటే అంత సులువైనదేమీ కాదు. వెనకా, ముందూ ఎవరూ లేరూ... ఏ పార్టీల మద్దతూ లేదు.... జేబులో పావలా గవ్వ లేదూ... అయినా, ఓ బలైమన ఆకాంక్ష. పోరాట పటిమ, మమ్మల్ని ముందుకు నడిపించింది.**

మలి దశ తెలంగాణ ఉద్యమం 1997 లోనే ప్రారంభం అయింది. స్వరాష్ట్ర ఆకాంక్ష, వలస దోపిడీ పాలన నుంచి విముక్తి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న తరుణం. వలసాంధ్ర పాలకుల దోపిడీ విధానాలు, అన్నిరంగాల్లో తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్షపై పోరాటం చేయాలని యావత్ తెలంగాణ సమాజం అంతా పొయ్యిమీది కుండలో గటుక ఉడుకుతున్నట్లుగా... ఉడుకుతోంది. లోలోపల గుణుగులాటలు... పెనుగు లాటలు. అక్కడో ఇక్కడో చిన్న చిన్న సమావేశాలు, సదస్సులు. నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణకు జరిగిన వివక్షపై మేధోమథనాలు. మొట్ట మొదటగా మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలే ప్రారంభించాయి. అభ్యుదయ భావాలు గల శక్తులు తెలంగాణ సమాజంలో స్వరాష్ట్ర ఉద్యమం కోసం కదలికను తీసుకువచ్చాయి. 1997 మార్చి 8,9 తేదీలలో భువనగిరిలో గద్దర్- ఇన్నయ్య, పాశం యాదగిరిల నాయకత్వంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల తెలంగాణ రాష్ట్రం- అవశ్యకత సదస్సు, బహిరంగ సభ తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఒక చారిత్రక సందర్భం. ఒక పునాది రాయి. ఇదే సమయంలో గాదె ఇన్నయ్య "దగాపడ్డ తెలంగాణ" పేరుతో తెలంగాణ ప్రాంతానికి సాగునీరు, విద్యుత్, ఉద్యోగాలు, నిధులల్లో జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ ఒక పుస్తకాన్ని తీసుకువచ్చారు. ఆ పుస్తకం ఉద్యమానికి ఒక స్ఫూర్తి. ఇలా మలిదశ తెలంగాణ ఉద్యమం తొలి నాళ్లలో బుద్ధిజీవులు అనుకున్నవారే ముందుగా కార్యాచరణను ప్రారంభించారు. దీంతో ప్రజా ఉద్యమాలకు మద్దతు తెలిపే సంఘాలు, సంస్థలు, పార్టీలు తెలంగాణ ఒక ప్రజాస్వామిక ఆకాంక్ష అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాల్సిందేనని మద్దతు పలకడం మొదలు పెట్టాయి. ఇలా తెలంగాణ సభలు, సమావేశాలకు వెళుతూ, కవర్ చేస్తూ, వాటిల్లో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో మమేకం అవుతున్న కొద్ది మంది జర్నలిస్టులం తెలంగాణ కోసం జర్నలిస్టులుగా మనం కూడా మనవంతు పాత్రను ఎందుకు నిర్వర్తించవద్దు అని అనుకున్నాం. మరి ఎట్లా...? పత్రికలు, మీడియా సంస్థలు అన్నీ అప్పటికి ఆంధ్ర ప్రాంతం వారి చేతుల్లోనే ఉన్నాయి. యాజమాన్యాలు, బాస్ లు అంతా వాళ్లే... మనం 'తెలంగాణ' అంటే మన ఉద్యోగాలు ఉంటాయా...? మనం మనగలుగుతామా.... ఇలా తర్జన, భర్జనలు చర్చోప చర్చలు సాగాయి. ఏదైతే అది అయిందీ, తెలంగాణ కోసం మనం నిలబడదాం... ఉద్యోగాలు ఉన్నా... పోయినా ఒక్కటే, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఈ భూమి పుత్రులుగా మన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిద్దాం అని అనుకున్నాం. అల్లం నారాయణ, క్రాంతి, పిట్టల శ్రీశైలం, రమణ కుమార్, శశికాంత్, కందూరి రమేష్ బాబు, రాజేష్ అనే ఒక ఏడుగురం 2001, మే 31న హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వేదికగా " తెలంగాణ జర్నలిస్టు ఫోరం"ను ఏర్పాటు చేశాం. ఇది జర్నలిస్టుల ఉద్యమ చరిత్రలో లిఖించదగిన రోజు. ఇదే వేదికగా అప్పటికే తెలంగాణలో ప్రముఖులైన తెలంగాణ జర్నలిస్టులతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరం ఎంత ఉంది అని వివరిస్తూ రాసిన వ్యాసాలతో 'మే 31, తెలంగాణ జర్నలిస్టులు' పేరుతో ఒక పుస్తకాన్ని తీసుకువచ్చాం. అట్లా ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టు ఫోరం ప్రయాణం నెమ్మది నెమ్మదిగా తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి, మహోద్యమంగా రూపుదిద్దుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పాటు చేసే సభలు సమావేశాల్లో పాల్గొనడం, వారికి మద్దతు తెలపడం. తెలంగాణ కోసం కొట్లాడే, మాట్లాడే వారందరినీ ఒక వేదిక మీదకు తీసుకురావడం వంటివి టిజెఎఫ్ అనేకం చేసింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకూ నిర్వహించిన కలం ఖవాతు, తెలంగాణను వ్యతిరేకించే వ్యక్తులు, పార్టీలను కూడా ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి వారితో తెలంగాణకు సానుకూలంగా నిర్ణయం, ప్రకటనలు చేయించడం ఉద్యమంలో జర్నలిస్టు ఫోరం నిర్వహించి కీలక పాత్ర. ఉస్మానియ యూనివర్సిటీలో అన్ని విద్యార్థి సంఘాలు తెలంగాణను కోరుకుంటున్నాయి. కానీ ఎవరికి వారుగా సంఘాల పేరుతో ఉద్యమాలు చేస్తూ, కొన్ని సందర్భాల్లో చిన్న, చిన్న విషయాల్లో ఒకరిని ఒకరు వ్యతిరేకించుకునే పరిస్థితులు వచ్చినప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు అందరినీ రమేష్ హజారీ నడుపుతున్న ప్రొగ్రెసివ్ మీడియాలో కూర్చో బెట్టి వారందరికీ నచ్చచెప్పి, అందరి లక్ష్యం తెలంగాణే అయినప్పుడు వేరు వేరుగా పోరాడితే సమైక్యాంధ్ర పాలకులు విభజించి పాలించి, అణచివేస్తారని, చిన్న, చిన్న విషయాలను పక్కన పెట్టి లక్ష్య సాధన కోసం విద్యార్థులు అందరూ ఒకటై పోరాడాలని చెప్పి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జెఏసీని ఏర్పాటు అయ్యేలా వారిని గైడ్ చేసిన ఘనత తెలంగాణ జర్నలిస్టు ఫోరంది. ఉస్మానియ యూనివర్సిటీ విద్యార్థులు విద్యార్థి జెఎసిగా ఏర్పడడానికి మొట్ట మొదటి భూమికను పోషించింది టిజెఎఫ్. తెలుగుదేశం పార్టీలో ఉండి, చంద్రబాబు నాయుడుకు నాయకత్వంలో పనిచేస్తున్న ప్రస్తుత అప్పటి మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఆర్టీసి కళ్యాణ మండపం వేదికగా ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం సభలో ఆయన టిడిపి రాజీనామా చేసి తెలంగాణ కోసం టిఆర్ ఎస్ పార్టీలో చేరేలా చేసిన సంస్థ టిజెఎఫ్. అసెంబ్లీలో తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలను వారు ఏ పార్టీకి చెందిన వారైనా సరే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా సీమాంధ్ర ప్రాంత ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డిలు చేసినప్పుడు మాక్ అసెంబ్లీని నిర్వహించి తెలంగాణ లోని అన్ని పార్టీల ఎమ్మెల్యేను పిలిచి ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చింది తెలంగాణ జర్నలిస్టు ఫోరం.

### ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద టీజేఎఫ్ ధర్నా

తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం పాత్ర కీలకమైనది. భారత దేశ చరిత్రలో ఒక అస్తిత్వ ఉద్యమ పోరాటంలో కానీ, ప్రత్యేక రాష్ట్ర సాధన పోరాటంలో కానీ జర్నలిస్టులు పాల్గొన్న ఏకైక ఉద్యమం తెలంగాణ ఉద్యయం. సాతంత్ర్య ఉద్యమం తర్వాత స్వరాష్ట్ర ఉద్యమం కోసం జర్నలిస్టు రోడ్డెక్కిన చరిత్ర టిజెఎఫ్ దే. 2011 మే 19న రాష్ట్ర సాధన కోసం ఢిల్లీ దాకా వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేసిన ఏకైక జర్నలిస్టు సంఘం టిజెఎఫ్. అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పెట్టాలని ఢిల్లీలో నినదించిన సంస్థ టిజెఎఫ్. అసెంబ్లీలో తెలంగాణ ఎమ్మెల్యేలను మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నప్పుడు లక్డీకాపూల్ లో ఉన్న శ్రీధర్ ఫంక్షన్ హాల్ లో మాక్ అసెంబ్లీని ఏర్పాటు చేసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అణచివేతను, అసెంబ్లీలో తెలంగాణ శాసనసభ్యుల గొంతునొక్కడాన్ని ఒక నిరసన రూపంలో తెలియజేసిన సంస్థ టిజెఎఫ్. ఛలో అసెంబ్లీ, సకలజనుల సమ్మె, సాగరహారం వంటి కీలకమైన ఉద్యమాలలో కదం, కదం కలిపి నడచిన సంస్థ తెలంగాణ జర్నలిస్టు ఫోరం. చివరికి రాష్ట్ర విభజన బిల్లు అసెంబ్లీ ఆమోదం కోసం వచ్చినప్పుడు, ఆ బిల్లును చర్చకు రాకుండా అడ్డుకునేందుకు సీమాంధ్రకు చెందిన అన్ని పార్టీల శాసనసభ్యులు ఏకమై తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేస్తున్నపుడు, తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలను ఒకే వేదిక మీదకు తెచ్చి లక్డికాపూల్ లోని ఆశోకా హోటల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, శాసనసభలో ఫ్లోర్ కో-ఆర్డినేషన్ ఎలా ఉండాలని గైడ్‌చేసిన సంస్థ తెలంగాణ జర్నలిస్టు ఫోరం. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇలా తెలంగాణ ఉద్యమం ఆసాంతం నడుస్తున్న చరిత్రకు, చరిత్ర మలుపు తిరిగిన ప్రతీ సందర్భానికి సాక్ష్యం తెలంగాణ జర్నలిస్టు ఫోరం.

### టీజేఎఫ్- టీయూడబ్ల్యూజే..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కొద్ది రోజుల ముందే 2014 మార్చి 9న తెలంగాణ జర్నలిస్టు ఫోరం- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ( టియుడబ్ల్యూజె) గా ఆవిర్భవించింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అల్లం నారాయణ గారి నాయకత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేయడానికి ఒక యూనియన్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు టిజెఎఫ్ టియూడబ్ల్యూజే గా అవతరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టివి ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఉద్యోగులకు సంస్థల యాజమాన్యాలు సక్రమంగా వేతనాలు ఇవ్వనప్పుడు స్టూడియో ఎన్, సివిఆర్, ఎట్ న్యూస్ వంటి మీడియా సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఉద్యోగులకు వేతనాలు ఇప్పించిన సంఘం టియుడబ్ల్యూజె. పోరాట నేపథ్యంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం(TUWJ) తన వంతు పాత్రను పోషిస్తుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో మరణించిన జర్నలిస్టు కలం వీరులందరికీ నివాళులు అర్పిస్తూ.... వారందరికీ టిజెఎఫ్ పక్షాన జోహార్లు.

( మే 31కి తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా)



**- ఎ.రమణకుమార్, సీనియర్ జర్నలిస్టు (టీజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు)**

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో TJF పాత్ర కీలకం

**TJF ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో రజతోత్సవాలు**

**త్యాగాల పునాదుల మీద తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం పదేళ్ల అనతి కాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణం.**

**ఈ నెల 31న నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో ఘనంగా రజతోత్సవ సంబురాలు**

**రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున పాల్గొననున్న జర్నలిస్టులు**

**2001 మలిదశ ఉద్యమం నుండి నేటి వరకు తెలంగాణ జర్నలిస్టుల త్యాగాలు, అనుసరించిన కార్యాచరణ, సాధించిన విజయాలపై చర్చా ... ప్రసంగాలు**

**టీజేఎఫ్ రజతోత్సవ సభలో పాల్గొననున్న తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, కవులు, కళాకారులు**

**రాష్ట్రం కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఉద్యమ నినాదం స్ఫూర్తిని కొనసాగిద్దాం - టీజేఎఫ్**

**తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో, తెలంగాణ జర్నలిస్టులు రాష్ట్ర సాధన ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అల్లం నారాయణ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ శక్తులను సమన్వయం చేస్తూ, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్)ఆవిర్భావించి మే 31 నాటికి 25 సంవత్సరాలు.**

ఈ నేపథ్యంలో టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు మే 31న ప్రారంభమై ఏడాది కాలం పాటు కొనసాగనున్నాయి.అందులో భాగంగా ప్రారంభోత్సవ వేడుకలను నక్లెస్ రోడ్లోని జలవిహార్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం దాకా నిర్వహించడం జరుగుతున్నది.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి నాటి ఉద్యమ జనరలిస్టులు టీజేఎఫ్ టి యు డబ్ల్యూ జే నాయకులు జర్నలిస్టు మిత్రులు హాజరుకానున్నారు. టి జె ఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగే ప్రారంభ సభలో నాటి ఉద్యమంలో పాల్గొన్న అన్ని తెలంగాణ ప్రజా సంఘాలు ఉద్యమ శక్తులు వివిధ మేధావి వర్గాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.తెలంగాణ మలి దశ ఉద్యమ సారథిగా కేసీఆర్ ముందుకు వచ్చి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన మూడు నెలల కాలంలోనే తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఉద్యమానికి అండగా నిలిచేందుకు తెలంగాణ జర్నలిస్టు భూమిపుత్రులు ఏర్పాటు చేసుకున్న జర్నలిస్టు వేదిక టీజేఎఫ్. నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, పార్టీలను ఉద్యమ శక్తులను మేధావులను కవులు కళాకారులను రచయితలను ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ సమాచారాన్ని చేరవేస్తూ కీలకపాత్ర పోషించింది టీజేఎఫ్. ఉద్యమాన్ని నీరుగార్చాలని ఉమ్మడి రాష్ట్ర పాలకుల కుట్రలను తిప్పికొడుతూ ఉద్యమ ఐక్య సంఘటనను నిరంతరం పట్టు సడలకుండా అప్రమత్తం చేస్తూ తన వంతు చారిత్రక పాత్రను టీజెఎఫ్ పోషించింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని ప్రజల ఆకాంక్షను వినిపిస్తూ సాగిన తెలంగాణ జర్నలిస్టుల పోరాటం దేశ చరిత్రలోనే గొప్పది. మొక్కవోని పోరాటంతో పట్టుదలతో ప్రాణ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నది తెలంగాణ సమాజం.తెలంగాణ ప్రజా పోరాటానికి తలవగ్గిన నాటి భారత ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితులలో తెలంగాణ ను రాష్ట్రంగా ప్రకటించింది. పదేళ్లపాటు హైదరాబాదు ఉమ్మడి రాజధాని అనే నిబంధన మరికొన్ని చిక్కులతో ఆంధ్రతో అంటుపెట్టి పాస్ చేసిన రాష్ట్ర విభజన బిల్లు కొంత అసంతృప్తిని మిగిలిచింది. తెలంగాణ ఉద్యమాన్ని తొక్కిపటాలని చూసిన నాటి చంద్రబాబు నాయుడు సహా తెలంగాణ వ్యతిరేక శక్తులు అవకాశం కోసం అంటిపెట్టుకొని ఉంటూనే ఉన్నాయి.

ఉమ్మడి రాజధాని పేరుతో హైదరాబాద్ గడ్డమీద తిష్ట వేసి వచ్చిన తెలంగాణను తెర్లు చేయాలని కుట్రలను అప్పటికే మొదలైనయి. ఈ విషయాన్ని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వాచ్ డాగ్ లాగ పసిగట్టింది. ఈనగాసి నక్కల పాలు అయ్యే ప్రమాదం నుంచి తెలంగాణను రక్షించుకోవాలనే ఉద్దేశంతో, భారత ప్రభుత్వం విధించిన ఉమ్మడి రాజధాని నిబంధన పోయి తెలంగాణ స్వయం పాలన నిలదొక్కుకునే దాకా, తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఏర్పాటైన పదేళ్లపాటు అండగా నిలవాలని విధానపరమైన నిర్ణయం నాటి టీజేఎఫ్ తీసుకున్నది.60 ఏళ్ల తెలంగాణ ప్రజల త్యాగాలు ఆకాంక్షలను వాస్తవ రూపంగా ముందుకు వచ్చిన స్వరాష్ట్ర పాలన బాలారిష్టాలు దాటి పాలనాపరమైన రాజకీయపరమైన స్థిరత్వం సిద్ధించేదాకా కంటికి రెప్పలా కాపాడుకునే గురుతర బాధ్యతను తీసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం స్వరాష్ట్రంలో టీయూడబ్ల్యూజే యూనియన్ ఏర్పాటు చేసుకుంది.తద్వారా 10 సంవత్సరాల పాటు కొనసాగిన స్వయంపాలనలో భాగస్వామ్యమై తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమాన్ని వారి అభివృద్ధిని దేశంలో మరే రాష్ట్రంలో చేపట్టిన విధంగా ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకుపోయిన ఘనత టీజేఎఫ్ టి యు డబ్ల్యూ జే ది. నాటి టీజేఎఫ్ కన్వీనర్‌గా టియుడబ్ల్యూజే అధ్యక్షులుగా ఉన్న అల్లం నారాయణ ప్రెస్ అకాడమీ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి తెలంగాణ జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు. భారతదేశ జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి చరిత్రలోనే ఎన్నడు చోటుచేసుకుని అనేక పథకాలను జర్నలిస్టుల కోసం అమలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నాటి పదేళ్ల తెలంగాణ నూతన ప్రభుత్వం. కాగా..పదేళ్ల పాటు సాగిన తెలంగాణ నూతన స్వయంపాలన, తెలంగాణకు పాలనాపరమైన స్థిరత్వాన్ని తీసుకురావడం దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర నిలబెట్టడం గొప్ప విషయం.ఈ నేపథ్యంలో పదేళ్ల పాటు చారిత్రక పాత్రను పోషించిన అనంతరం తిరిగి జర్నలిస్టులు గా ప్రజల తరపున పనిచేసేందుకు తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నది టి యు డబ్ల్యూ జే టి జే ఎఫ్ సంఘం. అదే సందర్భంలో... నాడు తెలంగాణ జర్నలిస్టులతో భుజం భుజం కలిపి ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారునికి రజతోత్సవ వేల అభినందనలు తెలుపుతున్నాం. మే 31 నాడు జరిగే టీజేఎఫ్ సభలో నాటి ఉద్యమకారులందరూ పాల్గొని ప్రసంగాలను వినిపించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్టులుగా భవిష్యత్ కార్యాచరణ ఏ విధంగా ఉండాలనే అంశం మీద రాష్ట్ర కార్యవర్గం చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది.

**తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్ట్ జై తెలంగాణ... జై టీజేఎఫ్..**



**- రమేశ్ హజారి టీజేఎఫ్ కోఆర్డినేటర్**

# ట్రెండ్ సెట్టర్ ఘట్టమనేని కృష్ణ

**నేడు ఆంధ్రా జేమ్స్ బాండ్ జయంతి**

తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నటుడు కృష్ణ. నిజానికి తెలుగు చిత్రసీమలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్. నట శేఖరునిగా, సూపర్ స్టార్ గా స్వయం కృషితో తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న గొప్పతనం ఆయనది. ఎన్టీఆర్ లాగా పౌరాణికాల, ఏఎన్ఆర్ లాగా సాంఘికాల, కాంతారావు లాగా జానపదాల, శోభన్ బాబు లాగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో నటించకున్నా, చిరంజీవి లాగా నృత్యం చేయ లేక పోయినా, ఇవన్నీ పక్కన పెట్టి, మాస్ ఓరియంటెడ్, ఎంటర్టైనర్ కౌబాయ్ జేమ్స్ బాండ్ చిత్రాలలో నటించి, యువతను థియేటర్ బాట పట్టించి, ఎందరికో రోల్ మోడల్ గా నిలిచిన అసాధ్యుడు కృష్ణ. కృష్ణ సాధించింది మామూలు స్టార్ డమ్ కానే కాదు. ఒక సమయంలో ఊరూరా కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి అంటే అది సామాన్య విషయం కాదు. సినీ పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్ పై పట్టు ఉన్న కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమలో చేయని ప్రయోగం లేదు. తెలుగు వెండి తెరకు సరికొత్త ఒరవడులు దిద్దుతూ.. ఆయన పరిచయం చేయని కొత్త ప్రయోగం అంటే అతిశయోక్తి కాదు.

కృష్ణ (ఘట్టమనేని శివరామ కృష్ణమూర్తి) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. 1942 మే 31న గుంటూరు జిల్లా, తెనాలి మండలం తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని వీర రాఘవయ్య చౌదరి, నాగరత్న దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. 1964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు తన ఫోటోలు పంపించి, పలు వడపోతల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ద్వారా కృష్ణన ఇద్దరు కథా నాయకుల్లో ఒకడిగా ఎంపిక కాబడినాడు. అలా తెలుగు చిత్రసీమలో అడుగు పెట్టిన కృష్ణ నట జీవితం ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్ర పోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉన్నాయి. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు, 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు, 1970లో 16 సినిమాలు, 1971లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదల కావడం గమనార్హం. 1972లో ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. ప్రపంచంలో మరే నటుడికీ ఇలాంటి రికార్డు లేదు. తెలుగులో "తొలి జేమ్స్ బాండ్ సినిమా" (గూఢచారి 116), తొలి "కౌబాయ్ సినిమా" (మోసగాళ్ళకు మోసగాడు), తొలి "ఫుల్ స్కోప్ సినిమా" (అల్లూరి సీతారామ రాజు), "తొలి 70ఎంఎం సినిమా" (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే.



తెలుగులో సాంతకేతికంగానూ పలు తొలి తెలుగు సినిమాలు కృష్ణవే. కొల్లేటి కాపురంతో తెలుగులో ఆర్.ఓ. సాంకేతికత పరిచయం చేశాడు. మొదటి ఓఆర్‌డబ్ల్యు కలర్ సాంకేతిక తతో తీసిన సినిమా గూడుపు ఠాణి. తొలి తెలుగు ఫ్యూజీ కలర్ చిత్రం భలే దొంగలు. తెలుగులో 70 ఎంఎం సాంకేతికత ఉపయోగించిన తొలి సినిమా సింహాసనం. సింహాసనం సినిమా స్టీరియోఫోనిక్ 6 ట్రాక్ సాంకేతికతతో సౌండ్ టెక్నాలజీ వాడిన తొలి తెలుగు సినిమా. అల్లూరి సీతారామరాజు తెలుగులో ఫుల్‌స్కోప్ సినిమాల్లో మొదటిది. బాక్సాఫీస్ రికార్డుల పరంగా చూస్తే, మద్రాస్ నగరంలో వంద రోజులు పూర్తిచేసుకున్న తొలి తెలుగు చిత్రంగా చీకటి వెలుగులు, హైదరాబాద్ నగరంలో ఏడాది పాటు ఆడిన తొలి తెలుగు సినిమాగా అల్లూరి సీతారామరాజు నిలిచిపోయాయి. 1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవడానికి జూబ్లీ హిల్స్ లో 10 ఎకరాల స్థలాన్ని ఇవ్వగా, 1983 నవంబరు 21న నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభింప చేసుకుని కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు. స్వంత నిర్మాణ సంస్థ పద్మాలయా పిక్చర్స్ ద్వారా 1971లో తీసిన మోస గాళ్ళకు మోసగాడు మాత్రం భారీ విజయాన్ని, సాహసిగా కృష్ణకు పేరును తెచ్చి పెట్టింది. మోస గాళ్ళకు మోసగాడు సినమా ఆంగ్లం లోకి ట్రెజర్ హంట్ పేరిట అనువాదమై 123 దేశాల్లో విడుదలైంది, మంచి విజయాన్ని సాధించింది. కృష్ణకు 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం, 2003లో ఎన్టీఆర్ జాతీయ పుర స్కారం, 2008లో ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, 2009లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆస్ట్రేలియా ప్రభుత్వం కృష్ణను గౌరవిస్తూ ఓ పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. 1976లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కె.వి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా కృష్ణ "నటశేఖర" బిరుదును అందుకున్నాడు. 1972లో జైఆంధ్ర ఉద్యమం జరిగినప్పుడు కృష్ణ ఆ ఉద్యమానికి బహిరంగంగా మద్దతు నిచ్చాడు. 1984 అక్టోబరులో ఇందిరా గాంధీ దారుణహత్యకు గురైనప్పుడు కృష్ణ ఆమె అంత్యక్రియలకు ఢిల్లీ వెళ్ళి, రాజీవ్ గాంధీని కలవడం జరిగింది. అలా 1984లో కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 1989లో కృష్ణ కాంగ్రెస్ తరఫున ఏలూరు లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీచేసి విజయం సాధించాడు. 2009 ఎన్నికల్లో వై.ఎస్.రాజశేఖర రెడ్డి కోరక మేరకు కాంగ్రెస్ పార్టీకి కృష్ణ కుటుంబం నైతిక మద్దతు అందించింది. కరువు బాధితుల సహాయ నిధికి సినిమా తారల యాత్ర పేరుతో 1972 అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు విజయవాడ, తెనాలి, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ లలో తోటి నటీనటులు, సాంకేతిక నిపుణులను కూడగట్టి కార్యక్రమాలు నిర్వహించాడు. వచ్చిన డబ్బు సహాయ నిధికి అందిం చారు. ప్రముఖ నటుడు, నిర్మాత, దర్శకుడు, పద్మాలయా స్టూడియో అధినేత, మాజీ ఎంపీ, సూపర్‌స్టార్ కృష్ణ (80) 2022 సంవత్సరం నవంబర్ 15న కార్డియాక్ అరెస్టుకు గురై, ఆసుపత్రికి తరలించబడి చికిత్స పొందుతూ తనువు చాలించి, ఆయన తుదిశ్వాస విడిచి, అశేష అభిమానులను శోక సంద్రంలో ముంచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్ : 9440595494**

## కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**అల్వాల్, మే 30 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ రాజ శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి వారి కాలనీ సమస్యలు తెలియజేసి అదేవిధంగా సిద్ధి వినాయక దేవాలయం సమీపంలో గల భారీ చెట్టుకొమ్మలు విద్యుత్ తీగల ఆనుకొని ఉండడంతో వర్షం , గాలులు వీచినప్పుడు స్థానికులు కరెంటు షాక్ కు గురవుతున్నారని , చెట్టు కొమ్మలు కొట్టివేయాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాజ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏడుకొండలు ప్రధాన కార్యదర్శి జయప్రకాశరావు , రాము, శ్రీకాంత్ , ప్రకాష్ రెడ్డి, సాయి కుమార్, బి



ఆర్ యస్ నాయకులు జెఏసి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదార్(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని పార్టీ శ్రేణుల ద్వారా ఎమ్మెల్యే కేపీ వివేకానందు తెలుసుకున్నారు. వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకము ద్వారా లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి శుక్రవారం లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసే అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడు

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్ ) :** ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనంగా, మనిషి ఇలా బ్రతకాలి, అని ఒక ఆదర్శవంత మైన జీవితాన్ని గడిపి, మానవ జన్మకున్న విశిష్ఠతను ఆవిష్కరించిన రామాయణ నాయకుడు, ధర్మమూర్తి శ్రీరామచంద్రమూర్తి అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ లో గల శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సాక్షాత్తూ వైకుంఠవాసుడే అయినా ఎక్కడా తాను దేవుడినని కాని, దైవత్వాన్ని ప్రకటించడం కాని చేయలేదన్నారు. పరిపూర్ణంగా మానవుడు ఎలా జీవించాలో శ్రీరామచంద్రమూర్తి అలా జీవించి చూపాడని తెలిపారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్దయ్య, జి.కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి. సత్యం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చీర్యాలలో కనీస వసతులకు నోచుకోలేని ప్రజలు

- అధికారులు నిర్లక్ష్యమా, స్థానిక ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యమా

**కీసర ప్రతినిధి, మే 30, (నినాదం న్యూస్)** ఫమేడ్చల్ జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడా మున్సిపాలిటీ చీర్యాల గ్రామం విలినమైనప్పటి నుంచి కనీస వసతులు నోచుకోలేకపోతున్నామని గ్రామ ప్రజలు వాపోతున్నారు. తమ మొర కనీసం స్పందించే నాయకులు గాని, అధికారులు గాని కరువయ్యారని అందుకు నిదర్శనం ఎస్సి కాలనిలో గత ఆరు నెలలుగా ప్రాధమిక, కనీస అవసరాలు తీర్చే బోర్ కాలిపోతే ఇప్పటివరకు మరమ్మత్తు చేయడం లేదని, పలుసార్లు స్పెషల్ ఆఫీసర్ సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా మండల ఎం ఈ ఓ పరిశీలించి సెక్రెటరీకి చెప్పినా వృధా ప్రయాసే అయిందని, అతిముఖ్యంగా వైకుంఠధామంలో కనీసం నీటి వసతి కాదుకదా లైట్లు లేని పరిస్థితి, చిమ్మచీకట్లో దాదాపు నాలుగు మృతుదేహాలను దహణసంస్కారాలు నిర్వహించడం జరిగిందని. అదేరోజు విద్యుత్ శాఖ ఇంచార్జ్ కి ఫోటోలు వీడియోలు పంపించిన చూద్దాం అన్నాడే తప్ప ఇంతవరకు ఒక లైటు వెయ్యలేకపోయారని, ఈరెండు ప్రధాన సమస్యలను దమ్మాయిగూడా కమిషనర్ ద్రుష్టికి తీసుకెళ్లగా కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కనీసం స్పందించడం లేదని, వీటన్నికి కారణం దళితవాడనా లేక ఎలక్షన్లు లెవనా, కనీస



మౌలిక సదుపాయాలు కల్పించడానికి కూడా ఎంపీలు, ఎం ఎల్ ఏలతో ఫిర్యాదు చేయాలా లేకా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలా, ఏదైమైన వార్డు ఆఫీసర్ బాధ్యత వహించి బోరు మరమ్మతు చేయించి, లైట్లను తక్షణమే వేయాలని, లేనిచో తమ గ్రామ సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


### సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN: L18100TG2007PLC053831
రిజిస్టర్డ్ ఆఫీస్: 1వ అంతస్తు, సూర్యటవర్స్, 105, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్ టిజి 500 003 కార్పొరేట్ ఆఫీస్: ఎ-101, కన్వా అపార్ట్‌మెంట్, 128, చావోని, కటోల్ రోడ్, నాగ్‌పూర్ 440 013, మహారాష్ట్ర. టెలీ నంబర్: 040 27813360, 0712-2591072 ఇ-మెయిల్: samba.ngp@gmail.com, వెబ్‌సైట్: www.suryaamba.com

31.03.2025 నాటి సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన స్వతంత్రఆర్థిక ఫలితాల నమూన (రూ.లక్షలలో)

| వివరాలు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
|---|---|---|---|---|---|
| | 31-03-2025 ఆడిట్ అయినవి | 31-12-2024 ఆడిట్ కానివి | 31-03-2024 ఆడిట్ అయినవి | 31-03-2025 ఆడిట్ అయినవి | 31-03-2024 ఆడిట్ అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 5,537.80 | 5,565.57 | 5,557.43 | 21,539.66 | 21,936.82 |
| ప్రస్తుత కాలానికి లాభం(పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్) | 107.21 | 130.36 | 103.17 | 284.97 | 240.79 |
| ప్రస్తుత కాలానికి లాభం పన్ను తరువాత * | 83.72 | 96.13 | 72.44 | 117.29 | 175.07 |
| ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) ప్రస్తుత కాలానికి (పన్ను తరువాత) (లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 104.07 | 91.01 | 57.76 | 122.37 | 154.82 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/- చొప్పున) | 293.19 | 293.19 | 293.19 | 293.19 | 293.19 |
| గత సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధముగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) & ఇతర ఈక్విటీ | - | - | - | 5,981.66 | 5,888.60 |
| షేర్ ప్రకారం ఆదాయములు (వార్షికం కానిది) (రూ.లలో) | | | | | |
| బేసిక్: | 2.86 | 3.28 | 2.47 | 4.00 | 5.97 |
| డైల్యూటెడ్: | 2.86 | 3.28 | 2.47 | 4.00 | 5.97 |

* రిపోర్టింగ్ కాలానికి సంబంధించి అసాధారణమైన మరియు అసాధారణమైన అంశాలు ఏవీ లేవు.
గమనికలు:
1. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి కంపెనీ ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించి సిఫార్సు చేసింది మరియు మే 30, 2025న జరిగిన వారి సమావేశంలో కంపెనీ బోర్డు ఆమోదించింది. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి సంబంధించిన స్వతంత్ర ఆర్థిక ఫలితాలపై దాని చట్టబద్ధమైన ఆడిటర్లు మార్పులేని అభిప్రాయంతో ఆడిట్ నివేదికను జారీ చేశారని కంపెనీ ధృవీకరిస్తుంది.
2. తదుపరి వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేరుకు 1.00/- చొప్పున తుది డివిడెండ్‌ను బోర్డు సిఫార్సు చేసింది.
3. ప్రస్తుత కాల ప్రదర్శనకు అనుగుణంగా, మునుపటి కాల గణాంకాలను తిరిగి సమూహపరిచారు.
4. పైన పేర్కొన్నది సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లైన BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.suryaamba.com లో అందుబాటులో ఉన్నాయి.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
డిఐఎన్: 00013314
తేది: 30.05.2025
ప్రదేశం: సికింద్రాబాద్



### వేదవాగ్ సిస్టమ్స్ లిమిటెడ్

1-89/జి/113 ఎన్ఆర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్ -500081
CIN: L72200TG1998PLC29240, ఫోన్: 70324 95959, ఇమెయిల్: info@vedavaag.com

31.03.2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల (స్వతంత్ర మరియు ఏకీకృత) నమూనా రూ. లక్షలలో

| వివరములు | స్వతంత్ర | | | | | ఏకీకృత | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
| | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.12.2024 (ఆడిట్ కానివి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.12.2024 (ఆడిట్ కానివి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.03.2024 (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 1,766.23 | 1,921.56 | 1,693.23 | 7,264.38 | 6,163.22 | 2,911.41 | 2,948.64 | 2,304.78 | 10,593.04 | 8,679.15 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 138.85 | 274.58 | 292.17 | 906.22 | 811.13 | 71.93 | 426.41 | 249.37 | 1,134.45 | 989.70 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 138.85 | 274.58 | 292.17 | 906.22 | 811.13 | 71.93 | 426.41 | 249.37 | 1,134.45 | 989.70 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 104.24 | 201.41 | 214.49 | 674.77 | 603.84 | 49.22 | 315.35 | 218.64 | 841.32 | 788.99 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 2,321.87 | 2,292.50 | 2,292.50 | 2,321.87 | 2,292.50 | 2,321.87 | 2,292.50 | 2,292.50 | 2,321.87 | 2,292.50 |
| ఇతర ఈక్విటీ | | | | 11,238.05 | 9,893.05 | | | | 12,509.75 | 10,998.13 |
| ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | | | | | | | | | | |
| 1. బేసిక్ రూ. | 0.45 | 0.88 | 0.94 | 2.91 | 2.63 | 0.21 | 1.38 | 0.95 | 3.62 | 3.44 |
| 2. డైల్యూటెడ్ రూ. | 0.45 | 0.88 | 0.94 | 2.91 | 2.63 | 0.21 | 1.38 | 0.95 | 3.62 | 3.44 |

**గమనికలు:**
ఎ) సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా **www.bseindia.com, www.vedavaag.com** వద్ద కూడా లభించును.
బి) కంపెనీ యొక్క పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 30/05/2025న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించబడినవి.

డైరెక్టర్ల బోర్డు ద్వారా మరియు తరఫున
సం/- జె. మురళి కృష్ణ,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00016054
ప్రదేశం: హైదరాబాద్
తేది: 30-05-2025



### SURYAVANSHI SPINNING MILLS LIMITED

CIN. L14220TG1978PLC002390
నమోదిత కార్యాలయం: సూర్య టవర్స్, 105, 6వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్ - 500 003, తెలంగాణ. ఫోన్: 91-40-040-27843333 E-mail I.D: info@suryavanshi.com; Website: www.suryavanshi.com

31/03/2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సర ముగింపు | |
|---|---|---|---|---|---|---|
| | | 31-03-2025 ఆడిట్ అయినవి | 31-12-2024 ఆడిట్ కానివి | 31-03-2024 ఆడిట్ అయినవి | 31-03-2025 ఆడిట్ అయినవి | 31-03-2024 ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 196.42 | 46.77 | 146.04 | 282.97 | 221.5 |
| 2 | ప్రస్తుత కాలానికి నికరలాభం / (నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్) | 119.19 | (8.33) | 83.59 | (69.61) | 17.79 |
| 3* | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 529.97 | (8.33) | 472.39 | 341.84 | 678.23 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 530.58 | (8.33) | 472.39 | 348.44 | 678.23 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర అదాయం | | | | | |
| 6 | (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | 530.58 | (8.33) | 472.39 | 348.44 | 678.23 |
| 7 | ఈక్విటీ వాటా మూలధనం | 490.86 | 490.86 | 490.86 | 490.86 | 490.86 |
| 8 | రిజర్వులు గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) | - | - | - | - | - |
| 9 | ఒక వాటాకు ఆదాయములు (వార్షికం కానిది) | | | | | |
| | బేసిక్: (రూ.) | 10.81 | (0.17) | 9.62 | 7.10 | 13.82 |
| | డైల్యూటెడ్: (రూ.) | 10.81 | (0.17) | 9.62 | 7.10 | 13.82 |

**గమనికలు** పైన తెలిపిన త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com and www.suryavanshi.com వద్ద కూడా లభ్యమగును.

డైరెక్టర్ల బోర్డు తరఫున మరియు కొరకు
ఆర్.కె. అగర్వాల్
DIN: 00041892
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 30-05-2025



### కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం.40, ఐడిఎ, బాలానగర్, హైదరాబాద్ - 500037, తెలంగాణ. ఫోన్ : 040-23076543.
ఇ-మెయిల్: kilinvestorservices@gmail.com, Website : www.keerthiindustries.com, CIN: L11100TG1982PLC003492.

31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూన

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు | | | సంవత్సరపు ముగింపు | |
|---|---|---|---|---|---|---|
| | | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.12.2024 (ఆడిట్ కాని) | 31.03.2024 (ఆడిట్ అయినవి) | 31.03.2025 (ఆడిట్ అయినవి) | 31.03.2024 |
| 1. | మొత్తము ఆదాయము | 2,290.30 | 3,068.08 | 5,023.33 | 11,974.13 | 21,211.79 |
| 2. | ఇతర ఆదాయము | 158.14 | 21.91 | 39.70 | 249.08 | 133.83 |
| 3. | మొత్తం ఖర్చులు | 2,982.16 | 4,059.12 | 5,988.92 | 15,591.81 | 23,419.65 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (533.72) | (969.13) | (925.89) | (3,368.60) | (2,074.03) |
| 5. | పన్నుకు ముందు ప్రస్తుత కాలానికి నికర లాభము/ (నష్టము) (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటములు తరువాత) | (533.72) | (969.13) | (925.89) | (3,368.60) | (2,074.03) |
| 6. | పన్నుకు తరువాత ప్రస్తుత కాలానికి నికర లాభము/ (నష్టము) (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటములు తరువాత) | (398.18) | (878.87) | (448.55) | (2,277.22) | (1,568.73) |
| 7. | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయము ((ప్రస్తుత కాలానికి లాభం/ (నష్టం)) పన్ను (తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కలిగియున్నది) | (408.82) | (878.87) | (470.06) | (2,287.86) | (1,590.24) |
| 8. | పెయిడ్ అఫ్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ప్రతివాటాకు రూ.10/-) | 801.67 | 801.67 | 801.67 | 801.67 | 801.67 |
| 9. | ప్రతివాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ.10/-) (కొనసాగిన మరియు కొనసాగింపు లేని ఆపరేషన్స్ కొరకు) (బేసిక్ & డెల్యూటేడ్) | (5.10) | (10.96) | (5.86) | (28.54) | (19.84) |

**గమనిక:**
ఎ. 31 మార్చి, 2024 నాటి ముగింపు త్రైమాసికపు కొరకు పై ఫలితాలు సెబి ద్వారా జారీ చేయబడిన మార్గదర్శకాలు మరియు భారలో అంగీకరించిన సాధారణ ఇతర అకౌంటింగ్ సూత్రాలు మరియు దాని క్రింద జారీ చేసిన సంబంధిత రూల్స్‌తో చదువబడే కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియాన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind-AS) కు అనుగుణంగా తయారీ చేయబడినవి.
బి. పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు తేది: 29.05.2025న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి.
సి. గత ఆర్థిక కాలానికి సంబంధించి సంకెలు, అవసరమని భావిస్తే రిగ్రూప్/ రి అరెంజ్/ రిస్టేటెడ్ చేయబడుతాయి.
డి. సెబి ఎల్‌ఓడిఆర్ రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. ఈ వివరణాత్మక ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా **www.bseindia.com** వద్ద లభ్యమగును.

కీర్తి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
(Er. J.S. రావు)
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00029090
ప్రదేశము: హైదరాబాద్
తేది: 29.05.2025



### అంజని ఫుడ్స్ లిమిటెడ్

CIN: L65910AP1983PLC004005
నమోదిత కార్యాలయం: డా॥ బి.వి.రాజు మార్గ్, విష్ణుపూర్, దుర్గాపూర్, గరగపర్రు రోడ్, భీమవరం-534202, ప.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్. వెబ్‌సైట్: www.anjanifoods.in టెలి నెం. 040-40334848 ఇమెయిల్-ఐడి: cs@freshchoice.in

31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు & సంవత్సర ముగింపు కొరకు ఏకీకృత మరియు స్వతంత్ర ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాలు నమూన
(ఐసిఎఐ ద్వారా జారీ చేయబడిన అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి) (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | ఏకీకృత | | | | | స్వతంత్ర | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.12.2024 (ఆడిట్ కానివి) | త్రైమాసికపు ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 31.12.2024 (ఆడిట్ కానివి) | త్రైమాసికపు ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2025 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31.03.2024 (ఆడిట్ అయినవి) |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 1,427.39 | 1,649.90 | 1269.63 | 5976.53 | 5159.07 | 1265.80 | 1471.23 | 1,124.90 | 5,320.63 | 4,605.67 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్నుకు పూర్వము, మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్) | 22.00 | 64.57 | 48.05 | 176.07 | 178.06 | 38.86 | 58.71 | 63.86 | 192.77 | 200.52 |
| 3* | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 22.00 | 64.57 | 48.05 | 176.07 | 178.06 | 38.86 | 58.71 | 63.86 | 192.77 | 200.52 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 12.12 | 48.73 | 26.96 | 133.70 | 122.92 | 28.08 | 43.29 | 41.66 | 149.74 | 143.11 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 0.95 | - | 2.10 | 0.95 | 2.10 | (0.89) | - | 1.69 | (0.89) | 1.69 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 | 558.98 |
| 7 | గత అకౌంటింగ్ సంవత్సరము యొక్క బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | - | - | - | 1,024.55 | 881.72 | - | - | - | 1,055 | 905.86 |
| 8 | షేర్ ప్రకారం ఆదాయములు (ఇపిఎస్) అసాధారణ ఐటముల పూర్వము | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.07 | 0.16 | 0.13 | 0.51 | 0.48 | 0.10 | 0.15 | 0.15 | 0.54 | 0.51 |
| | (బి) డైల్యూటెడ్ | 0.07 | 0.16 | 0.13 | 0.51 | 0.48 | 0.10 | 0.15 | 0.15 | 0.54 | 0.51 |
| 9 | షేర్ ప్రకారం ఆదాయములు (ఇపిఎస్) అసాధారణ ఐటముల తరువాత | | | | | | | | | | |
| | (ఎ) బేసిక్ | 0.07 | 0.16 | 0.13 | 0.51 | 0.48 | 0.10 | 0.15 | 0.15 | 0.54 | 0.51 |
| | (బి) డైల్యూటెడ్ | 0.07 | 0.16 | 0.13 | 0.51 | 0.48 | 0.10 | 0.15 | 0.15 | 0.54 | 0.51 |

గమనిక:
గమనిక: గమనిక: 31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు పైన తెలిపిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. 31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సర ముగింపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com ) వద్ద కూడా లభ్యమగును.

QR కోడ్‌ని స్కాన్‌చేసి ఫలితాలను చూడవచ్చును

డైరెక్టర్ల బోర్డు తరఫున మరియు కొరకు
సం/-
కలిదిండి ఆదిత్య విస్సాం
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 06791393
తేది: 30.05.2025
ప్రదేశము: హైదరాబాద్

# టీజేఎఫ్ రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

- తెలంగాణ కోసం పోరాడిన ప్రతి జర్నలిస్ట్ ఆహ్వానితులే
- టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి



**ఖమ్మం, మే30(నినాదం న్యూస్):** తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001, మే 31న అల్లం నారాయణ సారథ్యంలో 'తెలంగాణ జర్నలిస్టుల ఫోరం'గా ఏర్పడి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని 2001 నుండి 2014 వరకు అనేక పోలీస్ కేసులు, లాఠీ దెబ్బలు, జైలు పాలైనప్పటికీ పోరాటం ఆపకుండా తెలంగాణను సాధించుకున్నాం అన్నారు. తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టు సంఘంగా టీజేఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో హైదరాబాదులో శనివారం జరిగే టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి జర్నలిస్టులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... తెలంగాణ సాధించుకున్న జర్నలిస్టుల సంఘంగా టీజేఎఫ్ చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా అల్లం నారాయణ సారథ్యంలో తెలంగాణ జర్నలిస్టులకు నగదు కొట్టలేని ప్రత్యేక నిధి ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, మరణించిన ప్రతి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం, భార్యలకు పెన్షన్, చదువుకునే పిల్లలకు ఆర్థిక సాయం ఇలా జర్నలిస్టుల సంక్షేమాభివృద్ధికి పాటుపడ్డారన్నారు. అనంతరం జర్నలిస్టులు రజతోత్సవ సభలను జయప్రదం చేయాలని ఖమ్మం పట్టణంలో ప్రెస్ క్లబ్ నుండి పాత బస్టాండ్, జడ్పీ సెంటర్, బైపాస్ రోడ్డు, డీఆర్డీఏ, బస్ డిపో మీదుగా మయూరి సెంటర్లోని అమరవీరుల స్థూపం వరకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రేపు హైదరాబాద్ లో జరిగే రజతోత్సవ వేడుకలకు ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నుండి ఉదయం 6 గంటలకు బస్సులు బయలుదేరును. జర్నలిస్టులు సమయపాలన పాటించి రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విజేత, మందటి వెంకటరమణ, మండల ఉపేందర్, అమరవరపు కోటేశ్వరరావు, కాపర్తి నరేందర్, టీవీన్ చక్రవర్తి, శ్రీధర్ శర్మ, తిరుపతిరావు, ఉత్కంఠం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షకార్యదర్శులు యలమందల జగదీష్, కరీమ్ అశోక్, పాశం వెంకటేశ్వర్లు, హుస్సేన్, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మూల జీవన్ రెడ్డి, మోహన్, కిరణ్, సాయి, ఎవీఎన్ సాయి, పానకాలరావు, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, ఐస్యంపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, యాదగిరి, గిరి, వెంపటి నాయుడు, పెండి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీచేసిన జడ్పీ సీఈవో



**ఆళ్లపల్లి, మే 30 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా జడ్పీ సీఈవో నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. తదనంతరం కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పలు పంచాయతీల కార్యదర్శులు ఈజియస్ సిబ్బందితో సమావేశమై ఆమె మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలోపు ఇంకుడు గుంతలు, ఫారం పండు, కమ్యూనిటి సోపిడ్స్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని, ఇందిరమ్మ లబ్ధిదారులు గృహ నిర్మాణాలు నాణ్యతతో నిర్మించుకునేటట్టు అధికారులు పలు సలహా సూచనలు లబ్ధిదారులకు చేస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రాజు యువ వికాస్ పథకం ఎంపిక పట్ల అర్హులైన నిరుద్యోగ యువతకు చేరే విధంగా మండల కమిటీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులను గుర్తించాలని ఆమె కోరారు.

# క్రైస్తవ భక్తులకు యేసు సువార్తను ప్రకటించిన ఫాదర్ యాకోబుకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి, మే 30 నినాదం న్యూస్ :** మండలంలోని పునీత పౌలు, పేతుర్ల దేవాలయ ఆర్సియం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు ఆరేండ్లుగా విచారణ పరిధిలోని, మర్కోడు, జిన్నెలగూడెం, గుండాల, ఆళ్లపల్లి గ్రామాల్లోని క్రైస్తవ భక్తులకు యేసు సువార్తను ప్రకటించి, ఖమ్మం మేత్రాసనకు బదిలీ కావడం, మద్రాస్ నుండి, యేసు తిరు హృదయ సభ విచారణ రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్ స్థానిక ఆళ్లపల్లి విచారణకు నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని, ఖమ్మం రోమన్ కతోలిక మిషన్ మేత్రాసన వికార్ జనరల్, దానవాయి గూడెం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ తప్పేట శౌరి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురి గురువుల ఆధ్వర్యంలో దివ్యబలి పూజను సమర్పించారు. వీడ్కోలు, స్వాగతం కార్యక్రమాలకు చెన్నై నుండి ఫాదర్స్ జయానంద్, సుందర్, రవి, డీకెన్ బ్రదర్స్ సతీష్, నవీన్ల ఆధ్వర్యంలో సమిష్టి దివ్యబలి పూజను సమర్పించారు. అదేక్రమంలో స్థానిక డిఎస్ఎస్ సుపీరియర్ సిస్టర్ మేరీశాంతాల్ నల్గొండ జిల్లాకు బదిలీ కావడం జరిగిందని, పోలీస్ కానిస్టేబుల్ ముత్తమాల శ్రీనివాసరావు పూజ దంపతులు అన్నపురెడ్డిపల్లి ఠాణాకు బదిలీ కావడంతో సంఘస్తులు పలువురికి పట్టు శాలువలతో సత్కరించి, సన్మానించడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ తెలిపారు. అనంతరం వికార్ జనరల్ ఫాదర్ శౌరి మాట్లాడుతూ..గత 6 సంవత్సరాలుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఆళ్లపల్లి విచారణలోని పలు గ్రామాల్లోని ఏసుక్రీస్తు సువార్తను విరామం లేకుండా ఆధ్యాత్మికంగా సేవలు అందించడంతో మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లోని క్రైస్తవ భక్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సన్మాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. దేవునిలో ఆత్మీయ ఎదుగుదలతో సువార్త ఆరాధన కార్యక్రమాల్లో ఉల్లాసంగా పాల్గొనేలా తాను ఎంతో కృషి చేయడం, అభివృద్ధి పరచడంలో శభాష్ అనిపించుకుంటూ ఖమ్మం మేత్రాసనకు బదిలికావడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ సిస్టర్స్ సుపిరియర్ మేరీ శాంతాల్, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, ఉపదేశి కిరణ్, నాగేశ్వరరావు, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాంబాబు, సత్యం చారి, మహేందర్, యూత్ ఇందు కుమార్, జీవన్, నవీన్, భరత్, మహిళలు సులోచన, లలిత,రుక్మిణి,సునీత,మంగ, రమణ, రాణి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పనిచేయాలి

- 300 మంది వలంటీర్లకు 12 రోజుల పాటు శిక్షణ
- ప్రమాదాల సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 1077 నెంబర్‌తో కంట్రోల్ రూమ్
- జిల్లా అధికారులు, ఆపద మిత్రలతో విపత్తుల నిర్వహణపై సమావేశం నిర్వహించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, మే30(నినాదం న్యూస్):** విపత్తు సమయంలో ప్రణాళిక ప్రకారం పని చేసే ప్రజల ప్రాణ, విలువైన, ముఖ్యమైన పత్రాలు నష్టపోకుండా నివారించవచ్చని, ఎప్పుడూ కూడా అలోచనతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఆపద మిత్రలకు విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ మొదటి తారీఖు వరకు వచ్చిన వరదల కారణంగా నగరం ఆపదలో చిక్కుకుందని, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అద్భుతంగా పని చేయడంతో అతి తక్కువ ప్రాణ నష్టంతో బయటపడి, 15 రోజుల వ్యవధిలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించగలిగామని తెలిపారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ప్రస్తుతం ట్రాక్ చేస్తున్నామని, వరదల సమయంలో గ్రామం నుంచి జిల్లా వరకు వివిధ స్థాయిలలో వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారం అందిస్తామని అన్నారు. రాబోయే బుధవారం మండల స్థాయిలో ఆపదమిత్రల పరిచయ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రమాదాల సమాచారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 1077 కు అందిన వెంటనే కంట్రోల్ రూమ్ నుంచి విపత్తు పరిస్థితులపై సంబంధిత ప్రాంతాలకు సమాచారం అందుతుందని, అక్కడ రెస్క్యూ బృందాలతో పాటు ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు వెళ్లి విపత్తు సమయాలలో విధులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లు ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల పట్ల ప్రజలలో ఉన్న నిర్లక్ష్యవైఖరి తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అధికారులు హెచ్చరించిన నష్టటికీ ఇండ్లు ఖాళీ చేయకుండా ఉండటం వల్ల కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయని, రాబోయే రోజులలో ఇటువంటి ప్రమాదాలు, ఇబ్బందులు కాకుండా చూడాలని అన్నారు. ఆపద మిత్రలు ప్రజలతో భాగస్వామ్యం కావాలని అన్నారు. విపత్తు వచ్చే ప్రాంతాల్లోని ఇండ్లకు జిప్ లాక్ బ్యాగులు ముందస్తుగానే పంపిణీ చేయాలని, ముఖ్యమైన పత్రాలు, ఆభరణాలు వాటిలో పెట్టి ప్రజలు రెడీగా ఉండాలని, ప్రభుత్వం నుంచి అలర్ట్ రాగానే ఖాళీ చేసేలా సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందస్తుగానే గుర్తిస్తున్నా మని, రిలీఫ్ సెంటర్ లలో బాత్రూం మరమ్మతులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి గ్రామంలో రిలీఫ్ సెంటర్ ఎక్కడ ఉంటుందో ఆపద మిత్రలకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రమాదం వచ్చినప్పుడు సైనికులు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రజలను కాపాడ్తారని, అదే విధంగా ధైర్యంగా ప్రజలను రక్షించేందుకు ముందుకు వచ్చిన ఆపద మిత్రలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్రలకు అవసరమైన సేఫ్టీ జాకెట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో ఇతరులను కాపాడే ప్రయత్నం ప్రణాళిక బద్ధంగా చేయాలని, విపత్తు సమయంలో ప్రజలలో గాబరా తగ్గించాలని, ముందుగా వారితో పరిచయం ఉంటేనే ఇది సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఆపద మిత్రలు వారి మండలం పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్, ఇతర మండల అధికారుల ఫోన్ నెంబర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశాలు జారీ చేశామని, నీటి వనరులు, పెద్ద చెరువుల సమీపంలో ఉన్న గ్రామాల్లో ముందుగా బోట్ లు, తెప్పలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ఆపద మిత్రలకు శిక్షణ అందించిన ట్రెయినర్స్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో 3 బ్యాచ్ లలో 12 రోజుల పాటు 300 మంది వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ అందించామని, వీరికి ఇన్సూరెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆపద మిత్ర శిక్షణ క్రింద వాలంటీర్లకు అగ్ని మాపక శాఖ, సింగరేణి, నీటిపారుదల, విద్యుత్ శాఖల క్రింద రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ అందించామని తెలిపారు. 12 రోజుల్లో 300 మంది వాలంటీర్లకు 10 రోజుల పాటు తరగతి గదులలో, 2 రోజుల పాటు గ్రామానికి తీసుకుని వెళ్లి క్షేత్రస్థాయి ఎక్కడి నుంచి వరద వస్తుంది, ఏ ప్రాంతాలు ఎక్కువ ప్రభావం చెందుతాయి, వృద్ధులు, పిల్లలు ఎక్కడ ఉన్నారు వంటి పలు అంశాలలో శిక్షణ అందించామని, అదే విధంగా గ్రామ మ్యాప్ తయారు చేశామని అన్నారు. విపత్తు సమయంలో ప్రమాదం జరిగే ప్రాంతాల వివరాలు ఆపద మిత్రలు తెలియ జేస్తే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉన్నందున రెస్క్యూ జరిగే ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం ఆపద మిత్రలు 12 రోజులపాటు తమకు అందించిన శిక్షణ వివరాలు, గత ఏడాది వచ్చిన వరదల సమయంలో ఎదుర్కొన్న పరిస్థితుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆపద మిత్రలకు కలెక్టర్ మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, సిపిఒ ఏ. శ్రీనివాస్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు..

- ఎండ తీవ్రతను తట్టుకునేలా ప్రతి గ్యాలరీలో కూలర్లు ఏర్పాటు
- పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో జరగనున్న వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, మే30(నినాదం న్యూస్):** జూన్ 2న జరుగనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులను బట్టి తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వేదికను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా ఉండాలని తెలిపారు. వేడుకలకు సౌండ్ సిస్టం ఏర్పాటు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని, విఐపి, ప్రజలకు, విద్యార్థులకు గ్యాలరీలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఆహ్వానం అందాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి మినట్ టు మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరణ, జాతీయ పతాకావిష్కరణ, తెలంగాణ గీతం ఆలాపన, ముఖ్య అతిథి సందేశం, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన, పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ సందర్శన పక్కాగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. అవతరణ వేడుకలకు వచ్చే ప్రజలకు, పిల్లలకు ఎండ తగలకుండా పూర్తి స్థాయిలో టెంట్ వేయాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని గ్యాలరీ లలో వేడిని తట్టుకునేలా కూలర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాభావ పరిస్థితులు ఉంటే అందుకు తగ్గ ముందస్తు చర్యలు తీసుకోవాలని వివరించారు. వి.ఐ.పి లకు ప్రత్యేకంగా రిఫ్రెష్మెంట్, స్నాక్స్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు వచ్చే ప్రజలకు కూడా రిఫ్రెష్మెంట్ ఏర్పాటు చేయాలని, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, ప్రెస్ గ్యాలరీ, త్రాగునీరు, పండ్లు ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పని సరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో పద్మశ్రీ, పోలీస్ అడ్మిన్ ఆర్ఐ కామరాజు, అర్బన్ తహసిల్దార్ సైదులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వితనషాపులను తనిఖీచేసిన మండల వ్యవసాయాధికారులు



**ఖమ్మం,మే 30 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మంచుకొండ మరియు రఘునాధపాలెం గ్రామాలలోని విత్తనాల షాపుల యందు మండల టాస్క్ ఫోర్స్ మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి మరియు రఘునాధపాలెం ఎస్సై నరేష్ గారి ఆధ్వర్యంలో విత్తనాల షాపులను తనిఖీ చేయడం జరిగింది. సందర్భంగా టాస్కోఫర్స్ అధికారులు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా లైసెన్స్ కలిగిన విత్తన షాపుల యందు మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత విత్తన రసీదు తప్పనిసరిగా తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. రైతులు స్థానిక పరిస్థితులకు అనుకూలమైనటువంటి మంచి దిగుబడినిచ్చే మంచి కంపెనీల విత్తనాలను ఎంచుకోవాలని సూచించడం జరిగింది. గ్రామాల్లో తిరుగుతూ అధిక దిగుబడి ఆశ చూపిస్తూ బిల్లులు లేకుండా విత్తనాలమ్మేటటువంటి వారి నుంచి అప్రమత్తంగా ఉండాలని అటువంటి వారి దగ్గర నుంచి విత్తనాలను కొనుగోలు చేయకూడదని సూచించడం జరిగింది. నిషేధిత గడ్డి మందు తట్టుకొని పెరిగేటటువంటి పత్తి వంగడాలను ప్రభుత్వం అనుమతి లేదని అటువంటివి విత్తనాలు అమ్మిన కొనడం జరిగిన నేరం అని తెలియజేయడం జరిగింది. విత్తన వ్యాపారులందరూ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలని అనుమతి లేని విత్తనాలను విక్రయించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

# ఉపాధిహామీ చట్టం పరిరక్షణకై ఉద్యమిద్దాం





- నాయకులు పొన్నం, నున్న, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు

**ఖమ్మం,మే 30(నినాదం న్యూస్):** కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలో వచ్చిన నాటి నుండి వ్యవసాయ కార్మికులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకానికి కేటాయించవలసిన నిధులను కేటాయించకుండా తగ్గిస్తూ 2025 సంవత్సరానికి గాను కేవలం 69 వేల కోట్లు కేటాయించటం వలన పది దినాలు తగ్గిపోయి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారు ఉపాధి హామీ పనుల పరిరక్షణకై చట్టంలో సమగ్రంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ముట్టడి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో పొన్న వెంకటేశ్వరరావు నున్న నాగేశ్వరరావు బుగవీటి సరళ బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతు కూలీలకు ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ వ్యవసాయ కూలీలకు సమగ్ర అభివృద్ధికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టమును సమర్థవంతంగా అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్ల రూపాయల కేటాయించాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు కూలి ఆరు రోజులు ఇవ్వాలని ప్రభుత్వాని కోరారు. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ కార్పోరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పుజెప్పు ప్రైవేటుగాన చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన ఆరు గ్యారెంటీ వాగ్దానాలు అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సభ అనంతరం వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఖమ్మం కలెక్టర్ ముజముల్ ఖాన్ కు వేసా కూలీల డిమాండ్లతో కూడిన మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు విడుదల చేయడానికి కృషి చేస్తానని ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని మిగతా పై సమస్యలను ప్రభుత్వ దృష్టికి పంపిస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు. సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు తాళ్లపల్లి కృష్ణ వత్సవాయి జానకి రాములు కొండెబోయిన నాగేశ్వరరావు పొన్నగంటి సంగయ్య కె.వి.రెడ్డి ప్రతాపనేని వెంకటేశ్వరరావు జాజిరి శ్రీనివాసరావు తన్నీరు కృష్ణార్జునురావు నాంద్ర ప్రసాద్ బంధం రాజ్యం వడ్లమూడి నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి. రాజు. ఎస్ కే మీరా గొడవర్తి నాగేశ్వరరావు బిక్కసారి గంగాధర్ రామలింగేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఐద్వా జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ సిఐటియు జిల్లా నాయకులు ఎస్ నవీన్ రెడ్డి భూక్య శ్రీనివాసరావు దొంగల తిరుపతిరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల భద్రయ్య తాలూరి వెంకటేశ్వరరావు అంగిరేకుల నరసయ్య పడిగల నాగేశ్వరరావు షేక్ ఇమామ్ తిరపయ్య బంధం శ్రీనివాసరావు బాదావత్ శీను కారేపల్లి రవి ఇటుకల లెనిన్ గుమ్మా నరసింహారావు తల్లాడ నాగేశ్వరరావు గాయం తిరుపతిరావు మహిళ కూలి నాయకులు మంగమ్మ .అరుణ సక్కుబాయి అమరావతి. మచ్చ మనీ. వృత్తి సంఘాల నాయకులు బోడబట్ల సుదర్శన్ బట్టు పురుషోత్తం గాలి అంజయ్య కర్ణాకర్ సత్తెనపల్లి శ్రీను పగడాల నాగేశ్వరరావు గోవిందు. రంగు హనుమంతచారి సారంగి పాపారావు ఎస్.కె ఇమామ్ బాణాల శ్రీను.వైరా సుధాకర్. అర్బన్ ఉపేందర్. కుటుంబరావు గద్దల జనార్ధన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ పాల్గొన్నారు.


# ఎంపీ వద్దిరాజును కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



**ఖమ్మం,మే 30(నినాదం):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ఏచ్పీఎస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఎల్ఏచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ల ఆధ్వర్యాన పలువురు నాయకులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపర్చాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మైదాన ప్రాంతాలలో ఐటీడీఏలను నెలకొల్పాలని కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈవిధంగా తమ న్యాయమైన హక్కుల సాధనకుసంపూర్ణమద్దతునివ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజుకు వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రాజేష్, దశరథ్ నాయక్ ల వెంట ఏల్ఏచ్పీఎస్ నాయకులు శివాజీ నాయక్,నందూ నాయక్, గణేష్ నాయక్,లాలునాయక్ తదితరులు ఉన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

- ఎస్సై చలికంటి నరేష్




**హుజూర్‌నగర్, మే 30 (నినాదం న్యూస్):** ప్రజల శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పోలీసులు కాల్వపల్లి గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో చనగాని నర్సింహారావు అనే వ్యక్తి అనుమతి లేకుండ డీజే ఏర్పాటు చేసి, ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన కలవకుంట్ల గణేశ్ వివాహ ఊరేగింపులో డీజే ఉపయోగించబడుతుండటంతో, ఇది ప్రజా శాంతికి భంగం కలిగిస్తుందని వెంటనే పోలీసులు డీజే వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున, ప్రజలు అనుమతులు లేకుండా డీజే లు వినియోగించకూడదని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**దారి అడిగినందుకు యువకుడిపై దాడి..**

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన దుపాటి మోహన్ అనే యువకుడు హుజూర్‌నగర్ పట్టణంలో డిగ్రీ పరీక్షలు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో మామిడి రమేశ్ ఇంటి వద్ద డీజే పాటలతో డ్యాన్స్ చేస్తున్న యువకులను దాటి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన సిద్ధు, హుజూర్‌నగర్‌కు చెందిన సంపత్, జీవన్, నరేశ్, మాధవరైనిగూడెం గ్రామానికి చెందిన కాటబోయిన విష్ణు, నిమ్మల విష్ణు కలసి మోహన్‌ను రాయితో కొట్టి గాయపరిచినట్లు తెలిపారు మోహన్ తల్లి దుపాటి నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎల్‌వోసీ పత్రం మంజూరు పత్రాలు అందించిన ఎంపీ రఘురాం

- నిమ్స్‌లో మోకాలి శస్త్ర చికిత్సకు రూ. 75,000 కేటాయింపు



**ఖమ్మం,మే 30(నినాదం న్యూస్):** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గాంధీ నగర్ కు చెందిన కొలకాని పరిమళ అత్యవసర వైద్య చికిత్స కు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ. 75 వేలకు ఎల్ వోసీ పత్రం మంజూరైంది. ఇటీవల బాధితురాలు ఎంపీ ని కలిసి మోకీళ్ళ నొప్పితో చాలా ఇబ్బంది పడుతున్నానని, ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంది. వెంటనే స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి.. ప్రత్యేక శ్రద్ధ చూపి హైదరాబాద్ లోని నిమ్స్ లో మోకాలి శస్త్ర చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 75,000లను మంజూరు చేయించారు. ఈ మేరకు శుక్రవారం ఎల్ వోసీ మంజూరు పత్రాన్ని హైదరాబాద్ లోని తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు.. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాటి దరఖాస్తుకు లోన్ రాలే...

# నేడు దరఖాస్తుకు అవకాశం లేకపాయే...

**కోదాడ (అనంతగిరి), మే 30(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటును అందించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా పొందే సబ్సిడీ లోన్ల కోసం గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఎదురుచూస్తున్నారు... ప్రభుత్వం కూడా ఆదిశగా పూర్తిస్థాయిలో విచారణ చేసి నేరుగా లబ్ధిదారులకు విడతలవారీగా రుణాలు అందించేందుకు జూన్ రెండో తారీఖున ప్రొసీడింగ్ కాపీలను అందజేయనుంది.... ఇదిలా ఉండగా అర్హత ఉండి కూడా ఈ పథకానికి కొంతమంది దూరం కావాల్సి వచ్చింది. గత ప్రభుత్వంలో ఎస్టీ కార్పొరేషన్ పథకానికి అనంతగిరి మండలం నుండి ఎస్టీ కులస్తులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ప్రభుత్వం 40 మందిని అర్హులుగా గుర్తించి వారికి కార్పొరేషన్ పథకం ద్వారా లోన్ మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలను అందించింది. ప్రొసీడింగ్ కాపీలు అందడంతో డబ్బులు పడతాయని ఆశగా లబ్ధిదారులు ఎదురు చూశారు. కానీ కారణాలు తెలియదు కానీ వారికి లోన్ మంజూరు




కాలేదు. ప్రభుత్వం మారడంతో అలోన్ పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు కూడా వారికి అవకాశం లేకుండా పోయింది. గతంలో దరఖాస్తు చేసి ఉండడంతో లోన్ మంజూరనట్లుగా చూపించడంతో ప్రస్తుతం రాజీవ్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేదని వారు పేర్కొన్నారు. దీంతో మండల వ్యాప్తంగా 40 మంది ఎస్టీ లబ్ధిదారులు ప్రభుత్వం స్పందించి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

**దరఖాస్తుకు అవకాశం లేదు...**
**- భూక్యా నాగరాజు, పాలవరం తండా, అనంతగిరి మండలం..**



గతంలో ఎస్టీ కార్పొరేషన్ లోన్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. ప్రొసీడింగ్ పత్రం సైతం అందించారు. లోన్ మంజూరు అవుతుంది అనుకున్నాను కానీ కాలేదు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకుందామనుకుంటే ఆన్లైన్లో తీసుకోవడం లేదు. దీంతో ఆ పథకానికి అవకాశం లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి తిరిగి మరల దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి.

## మహిళలకు తోడుగా సఖీ



**నూతనకల్, మే 30నినాదం న్యూస్:** మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సఖీ కేంద్రాల ద్వారా బాధిత స్త్రీలకు అండగా నిలుస్తుందని సూర్యాపేట సఖీ కేంద్రం కేస్ వర్కర్ ఎస్.సుజాత తెలిపారు. మండల పరిధిలోని శనివారం తాళ్లసింగారం ఉపాధి హామీ కూలీలకు సఖీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గృహహింస,వరకట్నం,పనిచేసే చోట వేధింపులు,లైంగిక హింస,ఆడపిల్లల అమ్మకం,రవాణా,ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొనే అతివలు, బాలికలకు భరోసా కల్పిస్తున్నామని కౌన్సెలింగ్ నిర్వహిస్తూ అవసరమైన వారికి పోలీసులు,న్యాయ సేవలు ఉచితంగా అందిస్తూ కష్టాల కడలి నుంచి ఒడ్డుకు చేరుస్తున్నామని మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181లో సంప్రదించాలని సూచించారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధి హామీ నిర్వాహకుడు మల్లారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో 6 నెలల జైలు

- చెక్ అమౌంట్ రూ.4,90,000 చెల్లించాలని కోర్టు తీర్పు

**కోదాడ,మే 30(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలో గవర్నమెంట్ టీచర్ గా పనిచేస్తున్న అనుములపురి కృష్ణయ్య తన కుటుంబ ఖర్చుల నిమిత్తం కలకోవకు చెందిన మండవ చంద్రయ్య వద్ద 2018లో 5లక్షలు డబ్బులు అప్పుగా తీసుకొని 2019 జులై 7న ఆ అప్పు బాపతు 4లక్షల 90వేలకు చెక్ ఇచ్చారు. అట్టి చెక్ బ్యాంక్ లో వేయగా అది సరియైన బాలన్స్ లేక బౌన్స్ అయింది. ఆ చెక్ బౌన్స్ విషయంలో మండవ చంద్రయ్య తరుపున సాధు శరత్ బాబు లీగల్ నోటీస్ పంపి,కోదాడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు ఫైల్ చేసి,ట్రయిల్ నిర్వహించారు.కృష్ణయ్య నిందితున్ని తరుపున నాళం రాజయ్య వాదించారు, ఇరువైపుల సాక్ష్యాలు, వాదనలు విన్న కోర్టు శుక్రవారం న కోర్టు తుది తీర్పు వెలువరించింది. నిందితున్ని దోషిగా నిర్ధారించిన కోర్టు 6 నెలలు జైలు శిక్ష,చెక్ అమౌంట్ 4లక్షల 90వేలు ఒక నెల రోజుల్లో చెల్లించాలని తీర్పు చెప్పింది. ఈ తీర్పు పై పైకోర్టులో అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

## చలో వరంగల్‌ను విజయవంతం చేయాలి

- నల్ల శ్రీకాంత్ జాంభవ్



**చింతపల్లి,మే 30( నినాదం న్యూస్):** నేడు వరంగల్ కు రానున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అను బంధ సంఘాలు భారీగా తరలిరావాలని, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ పిలుపునిచ్చారు. పద్మశ్రీ అవార్డు ను స్వీకరించి, తన జన్మభూమి వరంగల్ గడ్డ మీద నేడు అడుగు పెట్టబోతున్న తమ జాతి అధినేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కు వరంగల్ రైల్వే స్టేషన్ లో భారీ ఎత్తున ఘన స్వాగతం పలకడానికి సంఘ నాయకులంతా తరలిరావాలనే ఆయన కోరారు.వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరి హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రం వరకు వేలాది వాహనాలు, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 5. 00 గంటలకు కాళోజీ కళా క్షేత్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు, రోహిత్, శివకుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మే 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందుల గురి చేయకుండా..
# ధాన్యం కొనుగోలు చేయాలి

- కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదు
- కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మే 30 (నినాదం న్యూస్):** రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గణపురం మండలం బుర్రకాయల గూడెంలోని ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా లక్ష్మారెడ్డిపల్లెలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యపు తేమ శాతాన్ని పరిశీలించి నిర్దేశిత శాతం తేమ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.గణపురం మండలం బుర్రకాయలగూడం వద్ద ధనలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ని పరిశీలించి మిల్లర్ తో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలకుండా వాహనాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే దిగుమతి చేసుకోవాలని, అందుకు తగినంత మంది హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. తేమ శాతాన్ని పరిశీలించాలని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రతి రైస్ మిల్లు వద్ద రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాటు చేసి దాన్యం వాహనాలు రోజుల తరబడి ఉంచొద్దని తక్షణమే దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శుక్రవారం వరకు 12,319 మంది రైతుల నుండి 74,425 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. గత సంవత్సరం ఈ సీజన్ లో 43,990 మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగిందని గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు విలువ 172.66 కోట్లు కాగా ఇప్పటి వరకు 79.68 కోట్లు చెల్లింపులు జరిగాయని అన్నారు. గత సంవత్సరం ఈ సీజన్ నాటికి కొనుగోలు చేసిన దానికంటే ఈ సీజన్ లో 30435 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





**మహాదేవపూర్ మే 30 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను మహాదేవపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీపాద చౌక వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు.పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు రమ్య, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కోట రాజబాబు, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, కటకం అశోక్, విలాస్ రావు, రామ్మోహన్,అస్రార్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, కడార్ల నాగరాజు,చక్రధర్,గట్టయ్య, వెంకటరమణ, సంతోష్, షకీల్, సారయ్య, సడవలి తోపాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, మే 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లూరి మధు, బేతల్లి మధుకర్ రెడ్డి, పసునూటి రాజేందర్, చల్లూరి సమ్మయ్య, జోగ బుచ్చయ్య,,పానుగంటి శ్రీనివాస్, భౌతు రాజేష్, పొనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, షేక్ హుస్సేన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన బంగారు మైసమ్మతల్లి దేవాలయం

- భారీగా హాజరుకానున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లుచేసిన ఆలయ నిర్వహకులు



**కోదాడ (అనంతగిరి), మే 30(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గోల్ తండా గ్రామంలో ప్రతి రెండేళ్లకు ఒక సారి జరిగే బంగారు మైసమ్మ తల్లి జాతరకు ఆలయం ముస్తా బయింది. నేడు నిర్వ హించే ఈ జాతరకు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారు. తెల్లవారుజాము నుండే పూజా కార్యక్రమాలతో జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ నిర్వహకులు పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## చెక్ డ్యాం మరమ్మతులు పూర్తి చేయాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి),మే 30(నినాదం న్యూస్):** చెక్ డ్యాం మరమ్మత్తుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అనంతగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చనుపల్లి గ్రామ శివారులో పాలేరు వాగు పై నిర్మించి ప్రమాదపు అంచున ఉన్న చెక్ డ్యాం ను ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చనుపల్లి పాలేరు వాగు ఉప్పొంగి చాలా నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే.వరద ఉధృతి కారణంగా చెక్ డ్యాం కింద ఉన్న రైతుల పొలాలకు భారీ ఎత్తున గండ్లు పడి పంటలు కొట్టుకుపోయి భారీ నష్టం జరిగింది.ఆ గండ్లకు వెంటనే మరమ్మతులు చేపిస్తామని అధికారులు చెప్పినప్పటికీ,వర్షాకాలం వస్తున్నా నేటి వరకు పనులు మొదలు పెట్టలేదని ఆయన ఆరోపించారు.పంట పొలాలకు నీరు అందించేందుకు వ్యవసాయ భూమి లోపల వేసిన పైపులు సైతం ఇటీవల వచ్చిన వరదలకు పైకి తేలి కనబడుతున్నవని,డ్యాం కింద ఉన్న రైతులకు రాబోయే కాలంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు మేలు జరిగేలా ఆగండ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన కోరారు.

## రోడ్డు వెడల్పు కుదించితే..
# సహించేది లేదు

- 60 అడుగుల వెడల్పుతో రోడ్డుకు ఇరుపక్కలా బౌండరీలు వేయాలి
- అఖిలపక్ష రాజకీయ పార్టీల డిమాండ్
- 26 అడుగుల రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేత



**వైరా, మే 30 (జనార్ధన్ న్యూస్):** వైరా రింగ్ రోడ్ నుండి వైరా ప్రాజెక్ట్ కుడికాలువ వరకు 26 అడుగుల వెడల్పుతో జరుగుతున్న రోడ్డు నిర్మాణం పనులను అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం నిలిపి వేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి 80 సంవత్సరాల క్రితం వైరా ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న అప్పటి నుండి నేటి వరకు వైరా రిజర్వాయర్ వెళ్ళు రోడ్డు 100 అడుగులు వెడల్పు ఉంటుందని పూర్వీకులు చెబుతున్నారు. అట్టి రోడ్డుకు నిర్మాణ పనులు ప్రతిపాదించిన ఆనాటి పాలకవర్గం 100 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డును 60 అడుగుల వెడల్పుకు కుదించి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరై పనులు ప్రారంభించిన నేటి పాలకులు 60 అడుగుల వెడల్పు రోడ్డును 26 అడుగులకు కుదించి నిర్మాణం చేపట్టారు. ఈ రోడ్డుకు ఇరుపక్కలా 10 అడుగుల రోడ్డు బిటీ వేయాలని, రోడ్డు మధ్యలో రెండు అడుగులు డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎస్టిమేట్ కాపీలు ఉన్నట్టు నిర్మాణం చేస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో నిర్ణయించిన ప్రకారం అరవై అడుగుల రోడ్డు నిర్మాణం చేయాలని, 60 అడుగుల వెడల్పుతో బౌండరీ రాళ్ళు వేస్తూ రోడ్డు ఫార్మేషన్ చేయాలని, నిధుల మంజూరు అయిన దానిని బట్టి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఇ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపాదన ఇచ్చిన ప్రకారము రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని అఖిలపక్ష నాయకులకు చెప్పటంతో ప్రస్తుతం జరుగుతున్న పనులు ఇప్పుడు అవసరం లేదని, జరుగుతున్న పనులను వెంటనే ఆపేయాలని, నిర్దిష్టంగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అన్ని రకాల కొలతలు చూపించిన తర్వాతే నిర్మాణం చేపట్టాలని అఖిల పక్ష రాజకీయ పార్టీలు డిఇ నరేష్ రెడ్డిని డిమాండ్ చేయడంతో పనులు నిలిపివేయడం జరిగింది. తక్షణమే భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వైరా ప్రాజెక్టు ఆనకట్ట సంబంధించిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, వైరా ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రిజర్వాయర్ ప్రదేశాల్లో ప్రస్తుతం మార్నింగ్ వాకర్స్ రద్దీ కూడా బాగా ఎక్కువగా ఉన్నదని, కావున వైరా రిజర్వాయర్ వెళ్ళు రోడ్డును నాణ్యతగా నిర్మాణం చేయాలని, సరైన పద్ధతిలో, సరైన కొలతలతో రోడ్డును నిర్మించాలని అఖిల పక్షం రాజకీయ పార్టీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, టీడీపీ నాయకులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై మంత్రుల సమీక్ష సమావేశం







**సూర్యాపేట ప్రతినిధి మే 30 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ధాన్యం సేకరణ ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి పథకాల పై శుక్రవారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ తో కలిసి లాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ధాన్యం సేకరణ, నీటిపారుదల విషయంలో రాష్ట్రంలోనే అత్యధికంగా పేరు గాంచామని నల్లగొండ జిల్లా భారతదేశానికి భాండాగారంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇరిగేషన్ విషయంలో కృష్ణా జలాలను పూర్తిగా వాడుకునేందుకు తమ హయాంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ ను పూర్తి చేస్తామని తెలిపారు. వివిధ పథకాల అమలులో ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని సంక్షేమానికి సంబంధించి శాసనసభ్యుల మాటే చివరి మాటగా పాటించాలని అర్హులైన వారి కి సంక్షేమ పథకాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .సివిల్ పనులకు టెండర్లను ఇతర అనుమతులను పూర్తిచేసుకుని వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేపట్టే విధంగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న సీజన్ నుండి అన్ని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు ధాన్యం ఆరబెట్టి యంత్రాలను అందజేస్తామని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు . ఈ సంవత్సరం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని గత సంవత్సరంతో పోలిస్తే 20 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,బీర్ల ఐలయ్య, పొందూరు జైవీర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్సీలు శంకర్ నెల్లికంటి సత్యం కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు
- నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు
- లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి



**పటాన్ చెరు మే 30 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి,మే30,(నినాదం న్యూస్):** నియోజకవర్గంలోని మోండా మార్కెట్ డివిజన్,వెస్ట్ మారేడ్ పల్లి పరిధిలోని నెహ్రూ నగర్ పార్క్ లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. శుక్రవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయం అంటే కేవలం ఎన్నికలకు మాత్రమే పరిమితమని, నేను నన్ను అనుసరించే నాయకులు గానీ కేవలం ప్రజల సేవకే ప్రాధాన్యం ఇస్తామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదని, కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యమని, నియోజకవర్గానికి తాగునీటికి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూరు చేయించి, రిజర్వాయర్లు నిర్మించడానికి కృషి చేస్తున్నానని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సంతోష్ యాదవ్ ను మనస్పూర్తిగా అభినందిస్తున్నాని, మీరు కూడా అభివృద్ధి చేసే మమ్ములను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు విఠలేశ్వర స్వామి టెంపుల్ ఛైర్మన్ గౌరీ శంకర్,డివిజన్ కాంగ్రెస్ నాయకులు వైష్ణవి, నాగేష్ యాదవ్,నందికంటి రవి బాబూరావు,వెంకట్రాజు, బాబూరావు ముదిరాజ్, దేవేందర్,పంగ రాజయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబీర్ చెరువును ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ లోని అంబీర్ చెరువును అభివృద్ధి, పరిరక్షణ పనులపై సమీక్ష కోసం బి.ఆర్.ఎస్.పార్టీ విప్ ఎమ్మెల్యే కె. పి. వివేకానంద, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సంబంధిత శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రగతి నగర్ నుండి వచ్చే మురికి నీటిని అంబీర్ చెరువులో కలవకుండా డైవర్షన్ చేసి శంషిగూడ ఔట్ లెట్ లో కలిపి చెరువును కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.దీని కోసం రూ.90 లక్షలతో రూపొందించిన పనుల ప్రణాళికను త్వరగా చేపట్టి, రానున్న వర్షాకాలం లోపే నిర్మాణం పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అంబి చెరువు నీటి నిల్వ సామర్థ్యం, శుభ్రత, ఫుట్‌పాత్, వాకింగ్ ట్రాక్ వంటి అభివృద్ధి అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.అంబీర్ చెరువును ప్రగతి నగర్ ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన పర్యావరణ వనరుగా అభివృద్ధి చేయాలని వారు తెలిపారు. ప్రభుత్వం తరపున అవసరమైన నిధులు, అనుమతుల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ శాఖ డి.ఈ.ఈ. నరేంద్ర, ఏ.ఈ.ఈ. లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, నాయకులు సాంబశివా రెడ్డి, స్టాలిన్ రెడ్డి, శ్రీకర్ గుప్తా, అర్పిత ప్రకాష్, శిల్పా స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుంది

- ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షులు ఎస్‌బీ గుల్షన్



**కొడంగల్, మే 30 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్ బి గుల్షన్ అన్నారు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో ముస్లింలకు చేసిందేమి లేదని ఆరోపించారు. కొడంగల్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న ఉర్దూ ఘర్ (షాదీఖానా) నిర్మాణం కోసం ఎన్నోసార్లు ఆందోళనలు, ధర్నాలు చేసినప్పటికీ... ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. షాదీ ఖానా నూతన భవనం నిర్మిస్తామని ప్రొసీడింగ్ లతో కాలయాపన చేయడం తప్ప,పనులు ప్రారంభించడం లేదన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టకపోవడం విడ్డురంగా ఉంది. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం సీఎం హొదాలో ఉన్నా...కొడంగల్ ప్రాంత అభివృద్ధి చేపట్టడంలో వెనకడుగు వేయడం సరైంది కాదని హితువు పలికారు. ఇప్పటికైనా ఉర్దూ ఘర్ నిర్మాణ పనులు చేపట్టాలని,లేని పక్షంలో భారీఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ రోమన్, ఎండీ. మూర్తజా హుస్సేన్, ఎండీ. అజర్, సయ్యద్ అక్తర్ హుస్సేన్, షేక్ ఆబీద్, ఎండీ. ఖద్రి, ఎండీ.అమీర్ హుస్సేన్, ఎండీ.ఖలీదు, ఎండీ.సలీం, ఎండీ.సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి పాల్గొన్నారు.

# ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధవులా ఆదుకుంటుంది

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని, నేడు నిరుపేదలు కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ కాలనీకి చెందిన పుట్ట శంకుతలకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,50,000 ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని శుక్రవారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి పునరుద్గాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని తెలిపారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. అనంతరం వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, రాజు నాయక్, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, మే30 (నినాదం న్యూస్) :** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ కార్యకలాపాలకు కార్యాలయం తప్పనిసరి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, మే 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ శ్రీవెన్ ఎనక్లేవ్ కాలనీలో పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్న తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టి జే యు) నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీజేయు కార్యాలయం జర్నలిస్టుల మద్దతుకు, యూనియన్ కార్యకలాపాలకు, సమావేశాల నిర్వహణకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టి జే యు ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే దిశగా కీలకమైన పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో టి జే యు రాష్ట్ర అధ్యక్షులు కప్పరా ప్రసాద్ రావు, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ వి. సత్యం గౌడ్, ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నర్సింహా, ఐ ఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ, కార్యదర్శి బింగి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి. రామకృష్ణ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఎంఎన్ చారి, కిషోర్ చారి, సూర్య, రాము, కోటేశ్వర్ రావు, మహేష్, పర్వేజ్, రమేష్, వెంకటేష్,రజని, నాగమణి స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామి రెడ్డి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు..

# శుభకార్యాలలో పాల్గొని ఆశీస్సులు అందజేసిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ మే 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో జరిగిన పలు శుభకార్యాలలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినేత, మురళి కృష్ణ, మంజు నాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతన పూర్తి చేయాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, మే 30 (నినాదం న్యూస్) :** రానున్న వర్ష కాలనీ దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు.అల్వాల్ డివిజన్ ఆదర్శనగర్ లో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను అధికారులతో కలసి పర్యవే క్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాతొందరలో పనులను పూర్తి చేయాలని అధికారులను కోరారు. మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని తెలిపారు. డిఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ దేవ్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, స్థానికులు యాదగిరి గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు

# చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత



**నాచారం, మే30 (నినాదం న్యూస్) :** చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత. రైల్వే ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం నడుస్తున్న బస్సుల వివరాలను సమీక్షించేందుకు గాను ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సూచరిత శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి పరిశీలించారు. అనంతరం రైల్వే అధికారులతో సమీక్ష జరిపి నిత్యం ఎన్ని రైళ్లు నడుస్తున్నాయి, ప్రయాణికులు ఎంత మంది దిగటం, ఎక్కడం జరుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నడుస్తున్న బస్సుల ట్రిప్పులు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయా లేక ఇంకా ఆవశ్యకత ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి నడుస్తున్న బస్సుల వివరాలను తెలుసుకున్నారు. ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనికి దారేది..!

- ఐదు నెలలుగా కాలనీ ముఖద్వారం మూసే వుంది
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- వచ్చేది వర్షాకాలం కాలనీవాసుల ఆందోళన








**జవహర్ నగర్ మే 30 (నినాదం న్యూస్) :** వచ్చేది వర్షాకాలం ఐదు నెలలు గా కాలనీ ముఖద్వారం మూసి ఉందని మున్సిపల్ అధికా రులు పట్టించుకోవడంలేదని మా పిల్లలు పాఠశాలలకు ఎలా వెళ్లాలని మాకు దారి ఏదని మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 28 వ డివిజన్, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహా కాలనీ వాసుల దుస్థితి ఇది. సిసి వేయడానికి కార్పొరేటర్ల పదవి కాలం ముగిసే ముందు అప్పటి స్థానిక కార్పొరేటర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో డివిజన్ ప్రజలతో కలిసి జనవరి 2025 శిలాఫలకం ఆవిష్కరించి , పనులు ప్రారంభించారు.ఇది ఇలా ఉండగా కొంతమంది ప్రయి వేటు వ్యక్తులు ఆ దారి మాకు రిజిస్ట్రేషన్ ల్యాండ్ అంటూ, ఇక్కడ సిసి వేయొద్దంటూ పనులు ఆపి గత ఐదు నెలలుగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ ముఖద్వారం దారి మూసే ఉంచారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ సొసైటీ సభ్యులు, కాలానివా సులంతా కలిసి సంబంధిత మున్సిపల్ అధికారులకు, రెవిన్యూ అధికారులకు ఈ సమస్యను విన్నవిం చుకున్నా ఫలితం లేకపోయే సరికి మేడ్చల్ కలెక్టరెట్ ప్రజపాలనలో మా సమస్యలు చెప్పుకున్న ఇప్పటికి ఇప్పటి వరకు కనికరిస్తలేరని కాలనీవాసులు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మా కాలనీ కి కనీస వసతులు వస్తాయి అనుకుంటే, ఉన్న దారి కాస్త మూసే శారని ఇన్నాళు ఎండాకాలం పైగా పిల్లలకు పాఠశాలలు లేవు కాబట్టి ఏదో ఒక చిన్న సందులో నుండి రాకపోకలు కొనగించాం. కానీఇప్పుడు వర్షాలు పడుతున్నాయి, పిల్లలకు పాఠశాలలు మొదలై తాయి పిల్లలు పాఠశాలకు ఏలా వెళ్ళాలి...? వర్షాకాలలో మేము మా కాలానికి ఏలా వెళ్ళాలి...? అసలు మా కాలనికి దారి ఉందా...? ఉంటే మా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనికి దారేది... మా సమ స్యను ఇప్పటికైనా పట్టిం చుకోని మున్సిపల్ అధికారులు మున్సిపల్ అధికా రులను, వారిపై ఉన్న అధికారులను వేడుకుంటూ, పాఠశా లలు తెరిసే సమయానికి దయచేసి ఈ సమస్యను పరిష్కరించవల సిందిగా అధికా రులను కోరుతున్నామని మీడియా ఎదుట వాపోయారు. ఇప్పటికైనా ఈ సమస్యని పరిష్కరించా లని స్థానికులు లక్ష్మీనరసింహా కాలనీవాసులు అధికారులను వేడుకుంటు న్నారు. ఈ సందర్భంగా కాలనీవాసి జర్నలిస్టు భాష పాక మహేందర్ మాట్లాడుతూ ఇప్పటికైనా కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని వర్షాకాలంలో గా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వెంకటేశ్వర కాలనీ(వెస్ట్)లో తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టండి

- అధికారులకు సూచించిన భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే30 (నినాదం న్యూస్)) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వర్ నగర్ కాలనీ (వెస్ట్) లో తాగునీటి లో మురికి నీరు కలిసి కలుషితమవుతున్నాయని డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డికి కాలనీ వాసులు తెలిపారు. విషయం తెలియగానే కార్పొరేటర్ తనయుడు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి వెంకటేశ్వర్ నగర్ కాలనీ (వెస్ట్) ప్రాంతంలో పర్యటించి మంచి నీటి ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటిలో కలుషిత నీరు కలవడంతో ప్రజల ఆరోగ్యాలు ఏమవుతాయని అధికారులను నిలదీశారు. సమస్యను వెంటనే శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన నిర్మాణం లో రోడ్డు పనులను కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సతీష్ చక్రవర్తి, అంజనేయులు, నరేంద్ర,ప్రదీప్, సిద్ధిరాములు,రవీంద్ర,బాలరాజ్, యశ్వంత్, మహేష్, శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న, ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల మే 30 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి మండల పరిధిలో గల మహాలింగపురం రోడ్డులో గల సియంఆర్ గార్డెన్‌లో యువ నాయకుడు దేవులపల్లి సందీప్ రెడ్డి సోదరుడు దేవులపల్లి సతీష్ రెడ్డి వివాహ వేడుకలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు. వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలంపల్లి వీరెందర్ రెడ్డి, పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు కెప్టెన్ అంజన్ గౌడ్, శేరి శివారెడ్డి, అంతారం మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, చౌదరి గూడ మాజీ జడ్పీటీసీ రాములు, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారులు ఆకారపు నాగరాజు, రఘునందన్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరు లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

- ఉత్సాహంగా పండుగ వాతావరణంలో జరుపుకున్న నాయకులు కార్యకర్తలు
- రక్త దానం,అన్న దానం,పండ్ల పంపిణీ, దేవాలయంలో దర్గాలో,చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- కార్యక్రమాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



.కరీంనగర్, మే 30 (నినాదం న్యూస్) : రాష్ట్ర ఐటి,ఇండస్ట్రీస్ మరియు శాసనసభ వ్యవహారాలశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్ర మాలు కొనసా గాయి. శాత వాహన యూనివ ర్సిటీ ముందు ఉదయం ఆరుగం టలకే వాక్ ర్స్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకు న్నారు.అన్ని కార్యక్రమాలలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.మాతాశిశు ఆసుపత్రిలో శ్రవణ్ నాయక్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దన్నాసింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కటింగ్ చేశారు.ఇందిరా చౌక్ వద్ద కొట్టె ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖారా?న గడ్డ వృద్ధాశ్రమంలో సుమన్ గ్యాస్ట్రో హాస్పిటల్ ఆధ్వర్యలో పండ్ల పంపిణీ చేశారు, సివిల్ ఆసుపత్రిలో కిరణ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.కోర్టు చౌరస్తా వద్ద పోతారం సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కరీముల్లాషా దర్గాలో ఏండి తాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు క సిఎస్ఐ చర్చిలో కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులంతా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో యువజన కాంగ్రెస్ నాయకులు ఫహాద్,తాళ్లపల్లి శ్రీకాంత్,గుర్రం వాసు ఆధ్వర్యంలో పది మంది యువకులు రక్తదానం చేశారు.నాఖా చౌరస్తాలో సయ్యద్ ఖమ్రొద్దిన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి,సమద్ నవాబ్,చర్ల పద్మ,కర్ర రాజశేఖర్,కాంరెడ్డి రాంరెడ్డి,స్వామిగౌడ్,కాశెట్టి శ్రీనివాస్,పెద్ద సంఖ్యలో అన్ని డివిజన్ల మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశంతో జిల్లాకు ఒరిగింది ఏమి లేదు

- గాలిలో వచ్చి గాలి మాటలు చెప్పి పోయిండు
- ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఎటువంటి స్పష్టత లేదు
- కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణా రావు



.కరీంనగర్, మే 30 (నినాదం న్యూస్): కరీంనగర్లో నీటిపారుదల శాఖ ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం తో జిల్లాకి ఒరిగింది ఏమి లేదని,కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణా రావు అన్నారు.శుక్రవారం రోజున బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయం మానకొండూర్ లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,ఉత్తమ్ కుమార్ హెలికాప్టర్లో వచ్చి జిల్లాకు మంచి చేసి పోతాడనుకునం.గాలిలో వచ్చి గాలి మాటలు చెప్పి పోయిండని విమర్శించాడు.హెలికాప్టర్ ఖర్చు తప్పించి జరిగింది ఏమి లేదు.ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమావేశంలో ఎటువంటి స్పష్టత రాలేదు,ప్రజా పాలనలో లక్షలాది దరఖాస్తులు వచ్చాయి గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని హామీ ఇచ్చారు కానీ అది ఎందుకు జరగలేదు.ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేసి, స్థానిక కాంగ్రెస్ నాయకులను ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా నామినేట్ చేసింది లేదని లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరుగుతున్న అడిగేవాడు లేడన్నారు.ఎల్ 1, 2,3 ఎంపికలపై స్పష్టత లేదా నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ శక్తి 4 లక్షల రూపాయలు మంజూరు చేయడం విఫలమైంది సిబిల్ స్కోరు ఆధారంగా లబ్ధిదారులను ఎన్నికుంటున్నారు. పేద యువతకు సిబిల్ స్కోరు ఎలా ఉంటుంది వారికి మంచి సిబిల్ స్కోరు ఉంటే బ్యాంకు స్వయంగా రుణాలు ఇస్తుందన్నారు. మీరు కాంగ్రెస్ క్యాడర్ను లబ్ధిదారులుగా ఎంచుకుంటున్నందున ఇది రాజీవ్ యువ శక్తి కాదు, కాంగ్రెస్ యువ శక్తి అన్నారు.రైతు బంధు ద్వారా ఎంత మంది రైతులకు ప్రయోజనం చేకూరింది లెక్క లేదు.వ్యవసాయ విత్తనాలు మరియు ఎరువుల -లభ్యతపై స్పష్టత లేదు రైతులు విత్తనాల కేంద్రం దగ్గర క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడి వాళ్ళ చెప్పులు లైన్ లో పెడుతున్నారు.కరీంనగర్లోని కాలువలు, ఓటీ లను శుభ్రం చేయడానికి నీటిపారుదల శాఖకు బడ్జెట్ మంజూరు చేయలేదు ఇప్పటి వరకు వరి సేకరణ కేంద్రాలలో వరి తడిసి ముద్దయినాయి మరియు మిగిలిన వరిని కొనుగోలు చేయడానికి చర్యలు లేవు. వర్షాకాలం ప్రజారోగ్యంపై చర్చలు లేవు మలేరియా, డెంగ్యూ జ్వరాలపై చర్చ లేదు !. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్ని ఉట్టి మాటలను చేపి సమావేశాన్ని నామమాత్రంగా ముగించారన్నారు. ఈ విలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్, శేఖర్ గౌడ్, శతరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జలగరెడ్డిని జనం ముందు నిలబెడతా



.కరీంనగర్, మే 30(నినాదం న్యూస్):

ఒకప్పుడు రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ భూతాన్ని రూపుమాపి రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని కడప మహానాడులో చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో రాయలసీమ ప్రాంత వాసుల సంతోషాలకు అవధులు లేకుండా పోయాయి. ఈ కడప మహానాడు విజయవంతం చేయడానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున వెళ్లి విజయవంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, టిడిపి అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొనడం జరిగింది.మండు వేసవిలో కడప నగరాన్ని జన సునామీ ముంచెత్తిందని. కడప వీధుల్లో పసుపు సైన్యం కదం తొక్కిందని. కడప నగరం, ప్రధాన వీధుల్లోని రహదారులన్నీ పసుపు మయంగా మారిపోయాయన్నారు. ఎటు చూసినా జనమే, జై తెలుగుదేశం, జై ఎన్ టి ఆర్, జై చంద్రబాబు , జై లోకేష్, నినాదాలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది. మహానాడు విజయవంతం కావడంతో తెలుగు తమ్ముళ్లు కొత్త జోష్ లో సంబరాలు చేసుకోవడం జరిగింది. రాయలసీమకు నేనే ముద్దుబిడ్డ అని విర్రవీగిన జలగ రెడ్డి నమ్మలేక చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి సభా ప్రాంగణం సంతోషం వ్యక్తం చేసింది. ఐదు సంవత్సరాలు అరాచక పాలన కొనసాగించిన జగన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం అటు ఎక్కించి పిచ్చి ప్రేలాపనలతో వై నాట్లు, గొడ్డలిపోట్లు అంటూ ఇంకా అబద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఒకటి జగన్ రెడ్డి గుర్తుంచుకోవాలి నీ ఐదు సంవత్సరాల పాలనలో ఆంధ్రప్రదేశ్ అడుగంటడం ప్రజలు చూశారు, అయినా నీలో మార్పు లేదు, ఇక మార్పు రాదు. కడప మహానాడు తో జగన్ రెడ్డి గుండెల్లో గుణప భవిష్యత్తు నాయకుడు, యువగలం అధినేత నారా లోకేష్ అని వారి నాయకత్వాన్ని పార్టీ నాయకులంతా గట్టిగా బలపరుస్తున్నట్టు మహానాడులో తేలి పోయింది. జగన్ రెడ్డి ప్రభుత్వం అహంకారం, అరాచక పాలనను గుర్తించిన ప్రజలు జగన్ రెడ్డి పాలన వద్దు బాబోయ్ అని 150 సీట్లను 11 సీట్లకు కుదించి జగన్ రెడ్డి మదాన్ని అనుచడం జరిగింది. జగన్ రెడ్డి విధ్వంసం పాలనకు ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వకుండా 11 కి పరిమితం చేసి బై బై చెప్పారు . అయినా ప్రతిపక్ష హోదా కావాలని, మొండి కేయడం జగన్ రెడ్డి అసమర్థతకు, అవివేకానికి నిదర్శనం. తెలంగాణకు సంబంధించి ఐదు తీర్మానాలను కడప మహానాడులో ఆమోదించినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలియజేయడం జరిగింది.కడప మహానాడుకు తరలి వెళ్లిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరి దయాకర్ రావు, నాగుల బాలా గౌడ్, తీగుట్ల రమేష్ కుమార్, రొడ్డ శ్రీనివాస్, దాసరి రామకృష్ణారెడ్డి, రొడ్డ శ్రీధర్, లొంక భాస్కర శర్మ, వేములవాడ అడ్ హాక్ కమిటీ సభ్యులు రామస్వామి, అనేక మంది నాయకులు, కార్యకర్తలు మహానాడు సమావేశంలో పాల్గొని విజయవంతం జరిగింది.

## ప్రజలకు సేవలు చేయడం

# నాకు సంతృప్తి నిచ్చింది

- జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.పర్వతాలు



.వనపర్తి ప్రతినిధి, మే 30(నినాదం న్యూస్) నా ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజలకు సేవ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చిందని వనపర్తి జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.పర్వతాలు అన్నారు. ఆయన శనివారం పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా పలు విషయాలను మీడియాతో పంచుకున్నారు. ప్రజలు తమ సమస్యలు ఉన్నాయని కార్యాలయానికి వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా పరిష్కారం చేశానని అన్నారు. నా ఉద్యోగ విధి నిర్వహణలో ప్రజల మధ్య గడపడం నాకెంతో అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. తనకు భార్య జి.దుర్గా, కూతురు, కూమారుడు ఉన్నారని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం దోనూరు గ్రామానికి చెందిన పర్వతాలు ఉద్యోగ రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. 28-3- 1987 లో మహబూబ్ నగర్ జిల్లాలోని ఆమనగల్ లో వర్క్ ఇన్స్పెక్టర్గా ఫస్ట్ పోస్టింగ్ వచ్చిందని తెలిపారు.19-10-1997 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో ఆయన పని పనిచేసినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లాలో 19-10-1997 నుండి 1998 వరకు వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేశానని, 1998 నుండి 2011 వరకు హైదరాబాదు కలెక్టరేట్ లో ఏఈ తో పాటు డిప్యూటీ ఈఈ పనిచేశానని పేర్కొన్నారు. 2011 నుండి 2016 వరకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో డిఈ గా ఇన్చార్జ్ ఈఈ గా పనిచేశానని ఆయన గుర్తు చేశారు. 2017 నుండి 2024 వరకు హైదరాబాదులోని జిహెచ్ఎంసి లో డిప్యూటీ ఈఈ, ఈఈ గా విధులు చేపట్టినట్లు వివరించారు. 28-12-2024 నుండి 31-5- 2025 వరకు వనపర్తి జిల్లాలో గృహ నిర్మాణ శాఖ పీడీగా పనిచేసి ఇక్కడే పదవీ విరమణ పొందుతు న్నట్లు చెప్పారు. ఆయన పనిచేస్తున్న కాలంలో మహబూబ్ నగర్, హైదరాబాద్ లలో బెస్ట్ ఎంప్లాయ్ గా అవార్డులు వచ్చినట్లు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇంతకాలం ప్రజల మధ్య గడిపి పదవి విరమణ చేయడం బాధ గా ఉన్న ఉద్యోగ నిర్వహణలో పదవీ విరమణ తప్పదని ఆయన అన్నారు. ప్రజలు ఎప్పుడూ ఇబ్బందులు పడిన వారి సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నాన ని, వారికి పని చేయడం సంతృప్తినిచ్చిందన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను జూన్2న మంజూరు చేయాలి

- తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు



కొడంగల్, మే 30 (నినాదం న్యూస్) పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను జూన్ 02 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున మంజూరు చేయాలని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తగడి అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు ముద్దాయిపేట వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ లు అన్నారు. పిఆర్సి 23 అమలు పైన రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారు అన్నారు. పిఆర్సి23 ప్రకారం 45% ఫిట్మెంట్ తో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు.

# వినూత్నంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్): రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట యూత్ కాంగ్రెస్ నేతలు వినూత్న రీతిలో నిర్వహించారు. శుక్రవారం శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా పేదలకు అల్పాహారాన్ని అందించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సజ్జు ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద లేబర్ అడ్డ పైన గల కూలీలకు అల్పాహారాన్ని అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. యూత్ కాంగ్రెస్ నేతలు మంత్రి శ్రీధర్ బాబు మాస్క్ లను ధరించి వినూత్నంగా పేదలకు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ సజ్జు మాట్లాడుతూ, నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన తర్వాత ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు కే దక్కుతుందని వారు పేర్కొన్నారు. విద్యావంతుడైన శ్రీధర్ బాబు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా ఉండడం శుభ సూచకమని రాబోయే రోజుల్లో ఆయన ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం మహమ్మద్ ముద్దమల్ల రవి జమ్మికుంటల మాజీ ఉపాధ్యక్షులు పొన్నగంటి రవీందర్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సూర్య ఐ ఎన్ యు సి జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీనివాస్ బుర్ర కుమార్ మాట్ల అశోక్ తిరుపతి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే సంధ్య నవీన్ యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ మహిసా సురేష్ పాతకాల ప్రవీణ్ పాతకాల రమేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్ జావేద్ వెంకటేష్ సూర్య రెడ్డి సమ్మయ్య రమేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్): పేదల సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో 17 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వర్క్ ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో గ్రామస్తులు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి 163 మందిని అర్హులుగా ప్రభుత్వం గుర్తించిందని అందులో భాగంగా మొదటి దాపాలో 17 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధికారులు వర్క్ ప్రొసీడింగ్ కాపీలను అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం రిక్కల విజయ లింగారెడ్డి ఇందిరమ్మ గృహానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారంగా రైతులకు రైతుబంధు, పింఛన్లు, ఉచిత బస్సు, గ్యాస్ సబ్సిడీ, లాంటి పథకాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం చాలా సంతోషమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గూడెపు సారంగపాణి, తిరుపతి, రెడ్డి చిరంజీవి, వంశీ, పంచాయతీ కారోబార్ రమేష్ తో పాటు ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు





- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మిఠాయిల పంపిణీ
- బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని వారి వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజలే తన ప్రాణంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తన సేవలను అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం సఫలీకృతమైందని ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేటు రంగ సంస్థలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే విధంగా కృషిచేసిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుకే దక్కుతుందని వారు అన్నారు. శ్రీధర్ బాబు ఒక మానవత వాది అని కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో మొదటి స్థానంలో ఉంటాడని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో, టీపీసీసీ కార్యదర్శి సాయిని రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దా మల్ల రవి పాతకాల అనిల్ బుర్ర కుమార్ గౌడ్ మంద అశోక్ పోతుల శ్రీనివాస్ పాతకాల అనిల్ దొగ్గల భాస్కర్ పంజాల అజయ్ మేక మల్ల అశోక్ ఎస్సీ సెల్ నాయకులు ప్రభుదాస్ తిరుపతి శ్రీనివాస్ అల్లం చంద్రయ్య శ్రీపతి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

.బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శివాలయంలో అన్నదానం.. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా మని తెలిపారు. సౌమ్యుడిగా ఓటమి ఎరుగని నేతగా పేద ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత శ్రీధర్ బాబుకే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడిగా కాంగ్రెస్ పార్టీకి తన సేవలను అందిస్తూ నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి తన వంతు సేవలను అందించి తెలంగాణలో ప్రైవేట్ రంగ సంస్థలను పెట్టుబడులు పెట్టే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తూ ఐటి రంగాన్ని ముందుకు తీసుకెళుతున్న శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ సాయిని రవి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి నాయకులు అల్లం చంద్రయ్య గొట్టె ప్రభుదాస్ నాయకులు ఘోర కుమార్ గౌడ్ దొంగల భాస్కర్ తిరుపతి శ్రీనివాస్ రాజమౌళి రవి పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్) అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి పెట్టారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టాక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సఫలీకృతమైందని నిరుద్యోగులకు అండగా మేము ఉన్నామంటూ భరోసా కల్పించి వారిలో ఆత్మస్థైర్యం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. విద్యావంతుడైన మంత్రి శ్రీధర్ బాబు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో తనదైన ముద్ర వేసుకున్నాడని ఎన్నో కంపెనీలను సంప్రదించి ఉద్యోగ అవకాశాల కోసం రాష్ట్రానికి ఐటీ పరిశ్రమను మరింత అభివృద్ధి చేసే విధంగా ముందుకు కొనసాగుతున్నాడని వారు పేర్కొన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ బాబు ఆదేశాల మేరకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రణవ్ బాబు సూచనతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు. ఆ శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో మంత్రి శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని తన తండ్రి బాటలో పయనించి ప్రజల సంక్షేమం కోసం ఆయన తన సేవలను అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సారంగపాణి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, మీస రాజయ్య, మ్యాదడ తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, భోగం సాయిరాం, మర్రి వీరారెడ్డి, ఆకుల రాము, బొమ్మ శ్రీనివాస్, రెడ్డి సారంగం, భోగం చిరంజీవి, మారపెల్లి వేణు, నారపల్లి వంశీ, మారపల్లి రమేష్, సరిగొమ్ముల సదానందం, రేణుకుంట్ల రవీందర్, తాడే దిలీప్, మనసాని రవి, తోట రాజు, మురహరి రాజు, మూడెడ్ల రమేష్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి కాలం శిబిరాలు

- విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే సమ్మర్ క్యాంపు
- మండల విద్యాధికారి మంతెన హేమలత



.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్): విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే సమ్మర్ క్యాంపును ప్రభుత్వము ప్రవేశపెట్టడం జరిగిందని జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. శుక్రవారం సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశం ఎంఈఓ అధ్యక్షతన స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆవరణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే6 నుంచి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 13 నుండి 30 వరకు స్థానిక కాకతీయ పాఠశాల లో సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరిగిందని, సుమారు 60 మంది విద్యార్థులు హాజరు కావడం ఎంతో శుభ పరిణామం అన్నారు. వీరికి ఇంగ్లీష్ స్పీకింగ్ స్కిల్, కరాటే, డాన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మండల తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత , లీడర్షిప్, వ్యక్తిత్వ వికాసం పెంపొంద్ డానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడారు. విద్యార్థులు బుక్ రీడింగ్ అలవాటు చేసుకోవాలని, దానివల్ల జ్ఞానంతో పాటు అభ్యసన మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులకు విద్యాశాఖ ఈ కార్యక్రమము చేపట్టడం హర్షనీయమన్నారు. దీనివల్ల విద్యార్థులలో నైపుణ్యము పెరుగుతుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ను విజయ వంతంగా నడిపిన ఎంఈఓ ను శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డాన్స్ మాస్టర్, కరాటే మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అవని


## మీరు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పే సంకేతాలు ఇవే..!

మీ కళ్ళు మృదువుగా ఎలాంటి మచ్చలు లేకుండా స్పష్టంగా మెరుస్తున్నాయంటే మీ శరీరంలో ఆరోగ్య సమస్యలు తక్కువని అర్థం. శరీరంలో రక్త ప్రసరణ బాగా జరిగితే అన్ని అవయవాలకు సరిపడా ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. అందుకే కళ్ళు ప్రకాశవంతంగా కనిపిస్తాయి. కళ్ళు ఆరోగ్యంగా ఉంటే మీ మొత్తం ఆరోగ్యం బాగున్నట్లే లెక్క. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, అలారం లేకుండా స్వతహాగా మేల్కొనడం అనేది మంచి అలవాటు. దీని వల్ల మీ స్లీప్ సైకిల్ సక్రమంగా ఉందని తెలుస్తుంది. మంచి నిద్ర ఆరోగ్యానికి చాలా అవసరం. నిద్రలో ఇబ్బందులు లేదా అలారం మీద ఆధారపడటం వంటివి ఉంటే అవి ఆరోగ్య సమస్యలకు సూచనలు కావచ్చు. మీ చర్మం సున్నితంగా ఎలాంటి మచ్చలు లేకుండా మెరిసిపోతే అది మంచి ఆరోగ్యానికి సంకేతం. శరీరంలో ఎక్కడైనా వాపు లేదా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు చర్మంపై పసుపు పగుళ్లు, నల్ల మచ్చలు లేదా ఇతర గుర్తులు ఏర్పడవచ్చు. కాబట్టి చర్మం ఆరోగ్యంగా ఉంటే మీరు శారీరకంగా బాగున్నారని అనుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయాన్నే మల విసర్జన సాఫీగా జరిగితే అది మీ జీర్ణవ్యవస్థ బాగా పని చేస్తుందని సంకేతం. జీర్ణ సమస్యలు లేకపోతే మీ శరీరం మీరు తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేసుకుంటుందని అర్థం. పేగుల్లో సమస్యలు ఉంటే మల విసర్జన కష్టంగా ఉండవచ్చు, కాబట్టి ఇది సాఫీగా ఉండటం ముఖ్యం. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి తన భావోద్వేగాలపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటాడు. మూడ్ స్వింగ్స్ తక్కువగా ఉంటాయి. ఒత్తిడి, కోపం, చిరాకు, నిస్సహాయత వంటి ప్రతికూల భావోద్వేగాలు తగ్గినట్లయితే మీరు మానసికంగా కూడా బాగున్నారని అర్థం. మానసిక స్థితి స్థిరంగా ఉంటే శారీరక ఆరోగ్యంపై కూడా మంచి ప్రభావం పడుతుంది. ఏదైనా శారీరక ఇబ్బంది లేదా గాయం వచ్చినప్పుడు మీరు త్వరగా కోలుకుంటే అది మీ శరీరం శక్తివంతంగా ఆరోగ్యంగా ఉందని సంకేతం. గాయాలు త్వరగా తగ్గిపోవడం.. శరీరం తగిన రీతిలో స్పందించడం ఆరోగ్యానికి చిహ్నం. దీని వల్ల మీ రోగనిరోధక వ్యవస్థ బలంగా ఉందని అర్థం. మీ శరీరం ఉల్లాసంగా, చురుకుగా ఉంటే ఎలాంటి పనులైనా సులభంగా చేయగలుగుతారు. శారీరకంగా చురుకుగా కదిలే శక్తి ఉంటే మీరు ఆరోగ్యంగా ఉన్నారని చెప్పవచ్చు. శక్తివంతమైన శరీరం మంచి మానసిక స్థితి మీరు బాగున్నట్లు తెలియజేస్తాయి. మంచి నిద్ర అనేది ఆరోగ్యానికి అత్యంత అవసరం. రోజూ అవసరమైనంత సేపు నిద్రపోవడం ద్వారా శరీరం విశ్రాంతి పొందుతుంది. అర్ధరాత్రి వరకు నిద్రపోకపోవడం, నిద్ర పట్టకపోవడం వంటివి మానసిక లేదా శారీరక సమస్యలకు సూచనలు కావచ్చు. అందువల్ల నాణ్యమైన నిద్ర గుండె, మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది. మీ గుండె ఆరోగ్యాన్ని కూడా ఎప్పటికప్పుడు గమనించాలి. రక్తపోటు, షుగర్ స్థాయిలను సరిగా నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. రోజు వ్యాయామం చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం బలోపేతం అవుతుంది. వీటిని గమనించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం. ఈ సూచనలను పాటించడం ద్వారా మీరు మీ ఆరోగ్య స్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆరోగ్య సమస్యలను తొందరగా గుర్తించి సరైన సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీరు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలుగుతారు.



## డోపమైన్ రిలీజ్.. ఆనందానికే కాదు..

### ఆ విషయాల్లోనూ కీ రోల్ పోషిస్తుంది..!




డోపమైన్ అనగానే.. సహజంగా అది హ్యాపీనెస్‌ను కలిగించే హార్మోన్ అనుకుంటాం. ఎందుకంటేఅది రిలీజ్ కావడంవల్లే మనం ఆనందంగా ఉండగలుగుతాం. అధ్యయనాలు సైతం ఇదే పేర్కొంటున్నాయి. అయితే రీసెంట్‌గా నార్త్‌వెస్ట్రన్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన ఒక కొత్త అధ్యయనం మరో ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది. ఏంటంటే.. ఇన్ని రోజులు డోపమైన్ అంటే ఆనందం, సరదా వంటి జాయ్‌ఫుల్ ఫీలింగ్స్‌తో ముడిపడిందనే అందరూ అనుకున్నారు. కానీ ఇది అకస్మాత్తుగా ఎదురయ్యే ప్రమాదాల నుంచి తప్పించుకోవడంలో, వాటిని నివారించడంలో కీ రోల్ పోషిస్తుందని పరిశోధకులు అంటున్నారు. అధ్యయనంలో భాగంగా నార్త్ వెస్ట్రన్ యూనివర్సిటీకి చెందిన రీసెర్చర్స్ జంతువులు ఎలక్ట్రిక్ షాక్‌ల నుంచి తప్పించుకునే క్రమంలో ఎస్కేప్ అవడాన్ని పరిశీలిస్తూ.. హై రిజల్యూషన్ బ్రెయిన్ ఇమేజింగ్‌ను ఉపయోగించి ఎలుకలలో డోపమైన్ యాక్టివిటీస్‌ను ట్రాక్ చేశారు. అయితే ఈ కొత్త పరిశోధన 'డోపమైన డిటాక్స్' అనే ట్రెండీ ఆలోచనను తోసిపుచ్చి, మరో కొత్త ఆవిష్కరణకు తెరతీసింది. ఎలుకల్లో డోపమైన్ యాక్టివిటీని పరిశోధకులు పరిశీలిస్తున్నప్పుడు వాటి మెదడులోని రెండు ప్రాంతాలు వెంట్రోమీడియల్ షెల్, అండ్ కోర్ – బెదిరింపు (core responded to threat signals) సంకేతాలకు వ్యతిరేక మార్గాల్లో ప్రతిస్పందించడాన్ని గమనించారు. అయితే అవి ఈ హెచ్చరిక సంకేతాలను ప్రమాదంతో అనుబంధించడం నేర్చుకున్నప్పుడు మెదడులోని మరొక ప్రాంతం బలమైన డోపమైన్ రిలీజ్‌ను చూపించింది. అంటే డోపమైన ఆనందానికే కాదు, ప్రమాదాల నుంచి, భయాల నుంచి తప్పించుకునే ప్రవర్తను, ఆలోచనను ప్రేరేపించడంలోనూ మానవులకు సహాయపడుతుందని పరిశోధకులు నిర్ధారణకు వచ్చారు. అంతేకాకుండా ఈ పరిశోధన యాంగ్జైటీ, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (OCD) చికిత్సలకు కొత్తమార్గాలను అన్వేషించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.

## డయాబెటిస్ ఎల్లప్పుడూ ఊరికే రాదు..!

### వచ్చేముందు శరీరంలో జరిగే మార్పులివే..



ఇటీవల చాపకింద నీరులా విస్తరిస్తున్న అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ ప్రధానంగా ఉంటోంది. ఒక్కసారి వచ్చిందంటే అది పూర్తిగా తగ్గదు. కాకపోతే ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల ద్వారా ప్రమాదకరంగా మారకుండా కంట్రోల్లో ఉంచుకోవచ్చు.

అయితే ఇది స్ట్రోక్, గుండెపోటు వంటి ఇతర అనారోగ్యాలతో కూడా ముడిపడి ఉంటుంది. కాబట్టి రాకుండా జాగ్రత్త పడాలి. అందుకోసం ప్రారంభంలోనే అంటే ప్రీ డయాబెటిస్ దశలోనే దాని లక్షణాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే మధుమేహం ద్వారా తలెత్తే ఇతర సమస్యలను నివారించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆ లక్షణాలేమిటి? ఎలా నివారించాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**తరచుగా దాహం, మూత్ర విసర్జన :** తరచుగా దాహం వేయడం, ఎక్కువసార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడం వంటి లక్షణాలు కనిపిస్తే మీ శరీరంలో ప్రీడయాబెటిస్ దశ ప్రారంభమైనట్లు అనుమానించాల్సిందే. ఎందుకంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంవల్ల ఇలా జరుగుతుంది. ఈ పరిస్థితిలో శరీరం అదనపు గ్లూకోజ్‌ను మూత్రం ద్వారా తొలగిస్తుంది. కాబట్టి తరచుగా దాహం వేయడం, యూరిన్‌కు వెళ్లాల్సి రావడం జరుగుతుంది.

**అలసట, బలహీనత :** శరీర కణాలకు గ్లూకోజ్ సరిగ్గా చేరకపోవడం వల్ల అలసట, బలహీనత ఏర్పడతాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటే గనుక వెంటనే షుగర్ టెస్టు చేయించుకోవాలి. ప్రీ డయాబెటిస్ దశలోనే కేర్ తీసుకుంటే రిస్క్ తగ్గుతుంది.

**అకారణంగా బరువు తగ్గడం :** బరువు తగ్గడం ఆరోగ్యానికి మంచిదే. అయితే అది వ్యాయామాలు చేయడం ద్వారానో, మీ ప్రయత్నం ద్వారానో జరిగినప్పుడు మాత్రమే. అలా కాకుండా అకస్మాత్తుగా కొన్నిరోజుల్లోనే బరువు తగ్గితే అనుమానించాల్సిందే. ఎందుకంటే శరీరం గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించలేకపోతే, కొవ్వును, అలాగే కండరాలను విచ్ఛిన్నం చేస్తుంది దీనివల్ల బరువు తగ్గుతారు.

**ఆకలి పెరగడం:** శరీరం తగిన శక్తిని పొందలేనప్పుడు ఆకలి వేస్తుంది. అయితే తరచుగా అధిక ఆకలి వేస్తుంటే గనుక అనుమానించాల్సిందే. ఎందుకంటే మీ శరీరం గ్లూకోజ్‌ను శక్తిగా ఉపయోగించలేకపోవడంవల్ల కూడా ఇలా జరుగుతుంది. అంటే డయాబెటిస్ డెవలప్ అవుతున్నదని అర్థం. దీంతోపాటు తరచుగా చర్మం పొడిబారడం, దురద లేదా గాయాలు త్వరగా మానకపోవడం, కంటి చూపు మసకబారడం వంటివి రక్తంలో చక్కెరస్థాయిలు పెరగడంవల్ల జరుగుతుంటాయి. అంటే డయాబెటిస్ కావచ్చు.

**జలదరింపు :** కాళ్లు, చేతుల్లో జలదరింపు, యూరినటరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లు కూడా తరచుగా సంభవిస్తుంటే కూడా ప్రీ డయాబెటిస్, లేదా డయాబెటిస్ లక్షణాలుగా అనుమానించాలి అంటున్నారు నిపుణులు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే కొన్నిసార్లు ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా డయాబెటిస్ డెవలప్ కావచ్చు. కాబట్టి వయసును బట్టి టెస్టులు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవడం, తరచుగా వ్యాయామాలు చేయడం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

## మీ ముఖంలో ఈ మార్పులు కనిపిస్తున్నాయా..?

### వీటిని అస్సలు లైట్ తీసుకోకండి..!

మీరు గమనించాల్సిన ముఖ్యమైన లక్షణాల్లో మొదటిది కళ్ల చుట్టూ ఏర్పడే నల్లటి వలయాలు. వీటిని తరచుగా అలసట లేదా నిద్రలేమికి సూచనలుగా భావిస్తుంటారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇది కాలేయానికి సంబంధించిన సమస్యకు కూడా ఒక సంకేతం కావచ్చు. కాలేయంపై ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం ఆ ఒత్తిడిని ఇలా ముఖం ద్వారా చూపించవచ్చు. మీ చర్మం ముఖ్యంగా కళ్ళలోని తెల్లటి భాగం పసుపు రంగులోకి మారడం గమనిస్తే అది కామెర్లు లేదా లివర్ సంబంధిత సమస్యల ప్రారంభ సూచన కావచ్చు. ఇది శరీరంలో బిలిరుబిన్ అనే పదార్థం స్థాయి అధికంగా ఉందనే సంకేతం. ఇది కాలేయం సరిగ్గా పని చేయడం లేదనీ తెలియజేస్తుంది. కాలేయం సమర్థంగా పనిచేయకపోతే శరీరంలోని విష పదార్థాలు పూర్తిగా బయటకు వెళ్లవు. ఫలితంగా అవి రక్తంలో కలిసిపోయి ముఖం చుట్టూ వాపుగా కనిపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా కళ్ళ కింద, బుగ్గల ప్రాంతంలో ఈ వాపు స్పష్టంగా కనిపించవచ్చు. రక్తంలో విష వ్యర్థాలు ఎక్కువగా ఉండటం వల్ల ముఖ చర్మం తన సహజమైన మెరుపును కోల్పోతుంది. ముఖం తెల్లగా జీవం లేనట్లుగా మారిపోవచ్చు. ఇది కాలేయం బాగా పని చేయట్లేదనే మరో సంకేతం. లివర్ పని తీరు మందగించినప్పుడు శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. ఇవి ముఖంపై ప్రభావం చూపుతాయి. కాలేయానికి ఎక్కువ పని భారం పడటం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. ఇది ముఖ చర్మంపై పిగ్మెంటేషన్, మొటిమలు, వాపులు వంటి సమస్యల రూపంలో కనిపించవచ్చు. ముఖ్యంగా హార్మోన్ల నియంత్రణ సరిగా లేకపోవడం వల్ల శరీరంలో ఇతర ఆరోగ్య సమస్యలు కూడా మొదలవ్వవచ్చు. ఈ విధంగా ముఖంపై కనిపించే కొన్ని చిన్న మార్పులు కూడా శరీరంలో లోపల జరుగుతున్న పెద్ద సమస్యల ను సూచించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్యను ప్రారంభ దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే.. పెద్ద సమస్యలు ఎదురయ్యే అవకాశాన్ని తగ్గించవచ్చు. కాబట్టి మీరు ఈ లక్షణాలను గమనిస్తే ఆలస్యం చేయకుండా వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## ఖాళీ కడుపుతో ఈ ఒక్క డ్రింక్ తాగండి చాలు..

### పొట్ట కొవ్వు ఐస్ లా కరిగిపోతుంది..!

ఈ ప్రత్యేకమైన డ్రింక్ కోసం అవసరమయ్యే పదార్థాలు మన ఇంట్లో సులభంగా దొరికేవే. జీలకర్ర, వాము, సోంపు, నిమ్మరసం, గోరువెచ్చటి నీరు. ఈ పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవన్నీ కలిసి తీసుకుంటే శరీరంలో గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా చెడు కొలెస్ట్రాల్ ను కూడా తగ్గించడంలో సహాయపడతాయి. ఈ డ్రింక్ లో ఉండే జీలకర్ర, వాము, సోంపు వంటి పదార్థాలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో యాసిడ్ స్థాయిని సరిచేయడమే కాకుండా.. ఆహారం తేలికగా జీర్ణం అయ్యేలాచేస్తాయి. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో ఈ గోరువెచ్చటి నీటిని తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కొవ్వు నెమ్మదిగా కరిగిపోతుంది.దీని వల్ల బరువు తగ్గే ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఈ గోరువెచ్చటి నీటిలో ఉండే సహజ పదార్థాలు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో కూడా సహాయపడతాయి. దీని వల్ల శరీరంలోని విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రోజూ దీనిని తాగడం వల్ల శరీరం తేలికగా, చురుకుగా అనిపిస్తుంది. రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు నీటిలో ఒక్కో టీ స్పూన్ జీలకర్ర, వాము, సోంపు వేసి నానబెట్టాలి. ఉదయాన్నే ఆ నీటిని కొద్దిగా వేడిచేసి అందులో అర నిమ్మకాయ రసం కలిపి ఖాళీ కడుపుతో తాగాలి.

# నినాదం మార్కెట్ NINADAM MARKET

## భారత్‌లో వేగంగా విస్తరిస్తోన్న యాపిల్..

### ఈసారి స్టోర్ ఎక్కడంటే?



అమెరికాకు చెందిన ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థ యాపిల్ (Apple) భారత మార్కెట్‌పై దృష్టి పెంచింది. ఈ నేపథ్యంలోనే భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే ముంబై, ఢిల్లీలో రిటైల్ స్టోర్లను ప్రారంభించిన యాపిల్ త్వరలోనే మూడో స్టోరును ప్రారంభించనుంది. ఇందుకోసం కర్ణాటక రాజధాని బెంగళూరును ఎంచుకుంది. హెబ్బాల్‌లోని ఫీనిక్స్‌మాల్‌లో కొత్తగా స్టోరు ఏర్పాటు చేయనుంది. కాగా, ముంబై, ఢిల్లీ స్టోర్లకు మంచి ఆదరణ వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక బెంగళూరు ఫీనిక్స్ మాల్ మొదటి అంతస్తులో 8,000 చదరపు అడుగుల విస్తీర్ణంతో యాపిల్ మూడో స్టోర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ స్థలాన్ని యాపిల్ పదేళ్ల పాటు లీజుకు తీసుకున్నట్లు సమాచారం. అంటే.. రానున్న కొన్ని నెలల్లోనే ఈ స్టోరు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక ఢిల్లీలోని ఔట్‌లెట్ మాదిరిగానే బెంగళూరు స్టోర్ కూడా ఆధునిక సాంకేతికతతో, వినియోగదారులకు ప్రీమియం అనుభూతినిచ్చే విధంగా ఉండనుంది. అయితే, ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. అందుకు అనుగుణంగా ఉత్పాదకతను పెంచేలా కంపెనీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలోనే భారత్‌లో వ్యాపార వృద్ధికి ఇంకా భారీ అవకాశాలున్నాయని యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ తాజాగా వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా దేశంలో మరో నాలుగు రిటైల్ స్టోర్లు నెలకొల్పే యోచనలో ఉన్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవన్నీ పరిశీలిస్తే.. యాపిల్ గ్లోబల్ వ్యూహంలో భారత్ కీలకంగా మారినట్లు తెలుస్తోంది. విక్రయాలకు మాత్రమే కాకుండా ఉత్పత్తి కేంద్రంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. అయితే అమెరికాలో ఐఫోన్లు తయారుచేయనిపక్షంలో, యాపిల్ ఉత్పత్తులపై 25 శాతం సుంకం విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ మరోసారి యాపిల్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలు భారత్, వియత్నాం లాంటి దేశాల్లో యాపిల్ పెట్టుబడులను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో చూడాలి.

## అంచనాల కంటే తగ్గిన భారత వృద్ధి




గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికి సంబంధించి భారత స్థూల జాతీయ ఉత్పత్తి(జీడీపీ) వృద్ధి రేటు 7.4 శాతంగా నమోదైంది. ఇది కొవిడ్ మహమ్మారి తర్వాత ఈ స్థాయిలో జీడీపీ వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. అలాగే, గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 8.4 శాతం కంటే తక్కువగా ఉందని శుక్రవారం ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. సమీక్షించిన త్రైమాసికంలో వృద్ధి అంచనాల కంటే పెరిగినప్పటికీ, గతేడాది కంటే తగ్గింది. ఇదే సమయంలో 2024–25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ నాలుగేళ్ల కనిష్ఠం 6.5 శాతానికి పరిమితమైందని శుక్రవారం జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ), గణాంక, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో నమోదైన 9.2 శాతంతో పోలిస్తే బాగా క్షీణించింది. వృద్ధి నెమ్మదించినప్పటికీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా భారత్ కొనసాగుతుందని ప్రభుత్వాధికారులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితుల మధ్య ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి, అయినప్పటికీ పూర్తి సంవత్సరం వృద్ధి అంచనాల పరిధిలోనే ఉంది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పటిష్టమైన పారిశ్రామిక కార్యకలాపాలు, ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో వృద్ధి నాలుగు త్రైమాసికాలలోనూ అత్యంత వేగంగా ఉంది. నాల్గవ త్రైమాసికంలో ట్రంప్ సుంకాలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం పెరగడం వల్ల ప్రపంచ వాణిజ్యంలో అంతరాయం ఏర్పడింది. అయితే, గ్రామీణ డిమాండ్, ప్రభుత్వ వ్యయం కారణంగా భారత ఆర్థికవ్యవస్థ అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలను తట్టుకుంది.

**క్యూ4లో మెరుగ్గా వ్యవసాయ రంగం**

వ్యవసాయం, అనుబంధ రంగాలు 4.4 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. ఇది గత సంవత్సరం ఉన్న 2.7 శాతం కంటే గణనీయంగా పెరిగిందని గణాంకాలు తెలిపాయి. ఆహార పదార్థాలు తగ్గడం, పండుగ సీజన్‌లో ఖర్చులు పెరగడంతో గ్రామీణ డిమాండ్ బలంగా ఉంది. ఫలితంగా ప్రైవేట్ వినియోగ వ్యయం అంతకుముందు ఏడాది ఉన్న 5.6 శాతం నుంచి 7.2 శాతానికి పెరిగింది.

## డిమాండ్ తీర్చేందుకు మింత్రా 20,000కు పైగా గిగ్ ఉద్యోగాలు




పెరిగిన డిమాండ్ కారణంగా దేశవ్యాప్తంగా 20,000 కంటే ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్టు ప్రముఖ ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ మింత్రా శుక్రవారం ప్రకటనలో తెలిపింది. ఈ నెల 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మింత్రా 22వ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ సందర్భంగా డెలివరీ సేవలకు అధిక డిమాండ్ ఉంటుందని, దీన్ని తీర్చేందుకు కొత్త నియామకాలు ఉపయోగపడతాయని కంపెనీ వెల్లడించింది. ఈ నియామకలు లాజిస్టిక్స్, కస్టమర్ సర్వీస్, లాస్ట్–మైల్ డెలివరీ కార్యకలాపాల విభాగాల్లో జరిగాయి. కీలక సేల్ సందర్భంగా ఏర్పడే అనూహ్య డిమాండ్ సమయంలో కస్టమర్లకు సులభంగా, అవాంతరాలు లేకుండా డెలివరీ సేవలను అందించగలమని కంపెనీ వివరించింది. మొత్తం నియామకాల్లో దాదాపు 4,500 డెలివరీ పార్ట్‌నర్స్, 1,000 కస్టమర్ సర్వీస్ ఏజెంట్లు ఉన్నారు. కొత్త వేర్‌హౌస్‌లలోని ఉద్యోగుల్లో దాదాపు 22 శాతం మంది మహిళలు ఉన్నారని, బెంగళూరు, ముంబై, కోల్‌కతా, ఢిల్లీలోని ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలలో సార్టింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ వంటి పనులకు మహిళలనే ఎక్కువగా నియమించినట్టు కంపెనీ స్పష్టం చేసింది. కస్టమర్లకు అందించే సేవలకు ప్రాధాన్యత కల్పించే లక్ష్యంతోనే 20 వేలకు పైగా నియామకాలు చేపట్టామని, ఇదే సమయంలో తమ డెలివరీ ఏజెంట్లకు ఆదాయాన్ని పెంచే అవకాశాలను అందించడం పట్ల సంతోషంగా ఉన్నామని మింత్రా సీహెచ్‌ఆర్ఓ గోవింద్‌రాజ్ ఎం కె పేర్కొన్నారు.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్..

### దిగివస్తున్న బంగారం ధరలు..! 2 రోజుల్లో ఎంత తగ్గిందంటే..

పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గత నెల లక్ష మార్కు దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 98వేల వరకు చేరుకున్నాయి.. తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. మే 30 2025 శుక్రవారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 97,030 ఉండగా.. 22 క్యారెట్ల ధర 88,940 లుగా ఉంది.. రెండు రోజుల్లోనే పది గ్రాములపై రూ.800 మేర ధర తగ్గింది. వెండి కిలో ధర రూ.100 తగ్గి.. రూ.99,800 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,030గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.88,940లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,030గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.88,940లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,800 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,090లుగా ఉంది. మరో వైపు కిలో వెండి ధర రూ.99,800లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,030, 22 క్యారెట్ల ధర రూ.88,940గా ఉంది. వెండి ధర కిలో రూ.99,800లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,030, 22 క్యారెట్ల ధర రూ.88,940గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,800లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,030, 22 క్యారెట్ల ధర రూ.88,940గా ఉంది. వెండి ధర కిలో రూ.99,800లుగా ఉంది. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## పతంజలి సంస్థకు తప్పని చట్టపరమైన సవాళ్లు



యోగా గురువు రాందేవ్ బాబాకు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు చట్టపరమైన సవాళ్లు తప్పట్లేదు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రజలను తప్పుదోవ పట్టించే యాడ్స్, తప్పుడు ప్రచారం చేసిన కారణంగా కేరళలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా సంస్థ నిర్వహించిన వరుస ఆర్థిక లావాదేవీలపై ఫెడరల్ ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అనుమానం వ్యక్తం చేశాయి. వాటి గురించి వివరణ ఇవ్వాలని తాజాగా పతంజలి సంస్థను కోరింది. దీనికి సంబంధించి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సైతం నోటీసులు జారీ చేసింది. నిధుల మళ్లింపు, కార్పొరేట్ వ్యవహారాల ఉల్లంఘనను పరిశీలిస్తున్నట్టు మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. పతంజలి సంస్థ నిర్వహించిన లావాదేవీలు అసాధారణమైనవి, సందేహాస్పదంగా ఉన్నాయి. ప్రస్తుతానికి దర్యాప్తు ప్రక్రియ ప్రాథమిక దశలోనే ఉన్న కారణంగా మరిన్ని వివరాలు వెల్లడించేందుకు ఏజెన్సీ నిరాకరించింది. ఇదే సమయంలో మంత్రిత్వ శాఖ నోటీసులపై స్పందించడానికి పతంజలి సంస్థకు దాదాపు 2 నెలల సమయం ఉన్నందున ఆలోపు పరిస్థితులు మారవచ్చని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

**గతంలోనూ తప్పిదాలు**

తాజా దర్యాప్తు పతంజలి ఆయుర్వేద సంస్థతో పాటు దాని అనుబంధ కంపెనీలకు చట్టపరమైన, నియంత్రణ సవాళ్ల సంఖ్య పెరిగాయి. గతేడాది పన్ను ఉల్లంఘనలు, తప్పుడు వాపసు క్లెయిమ్‌లపై కంపెనీ షోకాజ్ నోటీసులను అందుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల చికిత్సలపై హామీ ఇచ్చేలా ఉత్పత్తుల గురించి తప్పుదారి పట్టించే యాడ్స్ కారణంగా రాందేవ్‌బాబాతో పాటు సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణలకు కేరళ హైకోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఇదే వ్యవహారంలో వివాదాస్పద ప్రకటనలను ప్రచురించినందుకు వార్తాపత్రికలు కూడా చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నాయి.

## రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి నిలబెట్టేందుకు కృషి చేస్తున్న దుద్దిల్ల శ్రీధర్ బాబు

- పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



.సుల్తానాబాద్, మే 30 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి నిలబెట్టేందుకు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కృ షి చేస్తున్నారని పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని నెహ్రూవిగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్ర మల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు 56 జన్మదిన వేడుకలు, వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పిఏసిఎస్ చైర్మ న్ శ్రీగిరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్ రావు తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీధర్ బాబు తన తండ్రి వారసత్వాన్ని పుచ్చుకొని ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని అని అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు అన్ని విధాల కృషి చేస్తూ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్రంలో ఉన్నటు వంటి యువకులకు విద్యార్థులకు విద్య ఉపాధి అవకా శాలు కల్పించడానికి ముఖ్యమంత్రితో మమేకమై అనేక పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు అని కొనియా డారు. అలాగే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్ప లత అన్నయ్య గౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు దుగ్యాల సంతోష్ రావు, ముత్యాల ర వీందర్, మీ సత్యనారాయణ, రౌతు సురేష్,తొర్రి కొండ ప్రభాకర్, తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

### -బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్




.మంచిర్యాల ప్రతినిధి, మే 30 (నినాదం న్యూస్): సింగరేణి స్థలంలో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు విఫలమయ్యాయని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పేర్కొన్నారు. శు క్రవారం నస్పూర్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నస్పూర్ పట్టణంలోని కొత్త రోడ్ ఏరియా, లక్ష్మీ నగర్, ప్రశాంత్ నగర్ పలు ప్రాంతాల్లో 1500 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో వారు ఇంటికి ఏ చిన్న మరమ్మత్తు చేసుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పదేళ్లుగా బీఆర్ఎస్, 18 నెలలుగా కాంగ్రెస్ పట్టాలు ఇవ్వకుండా మోసం చేస్తుందని పేర్కొన్నారు. ప్రాపర్టీ టాక్స్, కరెంట్ బిల్లు వారి పేరు మీద ఉన్నప్పటికీ వారికి ఇంటిపై ఎలాంటి హక్కులు లేకుండా పోతున్నాయని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చే వరకు వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ కార్మికుల ధర్నా



.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 30 (నినాదం న్యూస్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా శు క్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముంజం ఆనంద్ కుమార్ ఉపాధి కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలని, బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, పని దినాలు, కూలీలు పెంచాలని, జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్సులు, ఉపాధి హామీ పనిముట్లు, కొత్త గ్రామపంచాయతీలలో మరియు ఎఫ్ఏలు ఖాళీలు ఏర్పడిన గ్రామాలలో సీనియర్ మెట్లుగా పని చేస్తున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఆర్డిఓ పిడి దత్తరావుకు వినపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎక్కడ సమస్య ఉన్నా మేము వెంటనే పరిష్కరిస్తామన్నారు. నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి టికానంద్, కార్తీక్, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బక్కన్న, నాయకులు తిరుపతి, శ్రీకాంత్, స్రవంతి, ఉపాధి హామీ సీనియర్ మెట్లు రాజ్ కుమార్, శ్రీరామ్, సందీప్, శంకర్, కార్మికులు లక్ష్మీ , గంగు బాయి, మోహన్, బద్దజీ, వసంత రావు, తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా నియమితులైన హేమంత్ బోరడే ను కలిసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



.శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) : శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా హేమంత్ బోర?డే ఐఏఎస్ ని శుక్రవారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచి అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని సూచించారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీని పై జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే సానుకూలంగా స్పందించారు.

## కరీముల్లా షా దర్గాలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

.కరీంనగర్, మే 30(నినాదం న్యూస్): జన హృదయ నేత ప్రియతమా నేత ఐటీ ఇండిస్ట్రియల్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కరీముల్లా షా దర్గా లొ పూల చాదర్ సమర్పించి ప్రధానం చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. ప్రేయర్ దుఆ తో శ్రీధర్ బాబు అరురారోగ్యల తో చల్లగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చెప్పటాలని రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని ప్రార్ధన లు చేయడం జరిగింది.సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, జిల్లా నగర కాంగ్రెస్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, ఎండీ కలిమొద్దీన్, లేయాఖ్ ఖాద్రీ, సయ్యద్ కమరోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

- వేడుకలకు రానున్న హంపి పీఠాధిపతివిద్యారణ్య భారతి స్వామి
- పాల్గొననున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్




.కరీంనగర్, మే 30(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం పంచాదశ 15వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది.జూన్ 17న శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి, శ్రీ మహాలక్ష్మి, నవగ్రహ సహిత అనంత నాగేంద్ర స్వామి వార్ల ప్రతిష్టాపన శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారిచే జరగగా , శ్రీ మహాశక్తి దేవాలయం నేడు ఒక పుణ్యక్షేత్రంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా మారింది. ఆలయ నిర్వాహకులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలతో దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దేవాలయంలో జరిగే ప్రతి వేడుకకు, కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే ఏకైక దివ్య క్షేత్రంగా శ్రీ మహాశక్తి దేవాలయం ప్రసిద్ధికెక్కింది. ప్రధానంగా ముగ్గురమ్మలు కొలువుదీరిన ఇక్కడి దేవాలయం మహిమాన్విత క్షేత్రమైంది. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహా దుర్గా అమ్మవారు, భోగభాగ్యాలు , సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , జ్ఞానానికి విద్యకు ప్రధానిగా నిలిచే శ్రీ మహా సరస్వతి అమ్మవారు ఒకే చోట కొలువుదీరిన దివ్య క్షేత్రం గా శ్రీ మహాశక్తి దేవాలయము సమస్త భక్తజనుల నీరాజనాలను అందుకుంటుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మవార్లు కొంగు బంగారంగా నిలిచారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఏం మహోత్సవం చేసిన కన్నుల పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉంది. అమ్మవారి దీక్ష స్వీకరణకు, వేలాది భవాని దీక్షాపరులకు శ్రీ మహాశక్తి దేవాలయం సెంటిమెంట్ గా మారింది. ప్రతి ఏటా దీక్షపరులతో, భక్తజనుల కోలాహలం మధ్య శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అలాగే చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి, చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారు ప్రసిద్ధి గావించింది. హైందవ పర్వదిన వేడుకలన్నీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా శ్రీ మహాశక్తి దేవాలయంలో విజయదశమి , శివరాత్రి, వసంత పంచమి, శ్రీరామ నవమి, నాగ పంచమి నాగ చవితి, ఉగాది, దీపావళి, వినాయక నవరాత్రులు, శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల తో పాటు ఇతర పర్వదినా లన్నీ ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. అలాగే ప్రతి నెల సంకష్ట హర చతుర్థి, లక్ష్మీ గణపతి హెూమం, చండీ హెూమ కార్యక్రమాలు ను ఘనంగా నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపడుతున్నారు. అలాగే కార్తీక మాసంలో సామూహిక సత్యనారాయణ వ్రతం, శ్రావణమా సంలో ప్రతి శుక్రవారం కుంకుమార్చనలు, ఒడి బియ్యం సమర్పణ, వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో జూన్ 1వ తేదీ ఆదివారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ పంచాదశ 15 వ వార్షికోత్సవ మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఆరోగ్యంగా బతకాలంటే పొగాకును వదిలేయాలి

- టీడీఎస్ఏ ప్రజలకు సందేశం
- టీడీఎస్ఏ అధ్యక్షుడు బాలసాని మణిదీప్ గౌడ్
- టిడిఎస్ఏ నిర్వహించిన పొగాకు నివారణ వారోత్సవం విజయవంతం



.సుల్తానాబాద్, మే 30(నినాదం న్యూస్): ఆరోగ్యంగా బ్రతకాలి అంటే పొగాకును వదిలేయా లి అని టీడీఎస్ఏ అధ్యక్షుడు బాలసాని మణిదీ ప్ గౌడ్ పిలు పునిచ్చారు.ఈ సందేశాన్ని ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో మే 26 నుంచి మే 31 వరకు పొగాకు నివారణ అవగాహన వారోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో టిడిఎస్ఏ సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలో ప్రజలకు పోగా కు వాడితే వచ్చు హానికర వ్యాధులపై విస్తృత ప్ర చారం చేశారు.ఈ సందర్భంగా టిడిఎస్ఏ అధ్య క్షుడు బాలుసాని మనీదీప్ మాట్లాడుతూ, పోగా కు ఉత్పత్తుల వినియోగం వల్ల నోరు, గొంతు ఊ పిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని, అది వాడే వారికి దూరంగా ఉండాలని ప్రజలకు వివరిం చామన్నారు. అలాగే పోగాకు వల్ల కేవలం ఊపిరితిత్తుల సమస్యలే కాకుండా, దంతాల చుట్టూ ఉండే కంటతడిలో బ్యాక్టీరియా పెరిగి, దంతాల వాపు ను, చీము కారడం చివరకు దంతాలు కదలడం లే దా పడి పోవడాన్ని కలిగిస్తుం ద ని చెప్పారు. అ దేవిధంగా దంతాలపై గోధుమ రంగు లేదా నలుపు మరకలు ఏర్పడేలా చేస్తుందని చెప్పారు.మే 31 ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం సందర్భంగా ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందించే ప్రణాళిక సి ద్ధం చేశామని తెలిపారు. అదేవిధంగా పొగాకు బా నిసలైన వారికి ఉచిత కౌన్సిలింగ్ సేవలు అందిస్తు న్నామని పేర్కొన్నారు. ఈ సేవలను ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ

### -ఓదెల ఎంఈవో వై రమేష్



.ఓదెల (సుల్తానాబాద్), మే 30(నినాదం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని మండల విద్యాధికారి వై. రమేష్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో ని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను సందింబందించిన పాఠ్య పు స్తకాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించ మని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం అం దించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలలకు శుక్ర వా రం ఓదెల మండల మానవ వనరుల కేంద్రంలో అందించమన్నారు .అదేవిధంగా ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు చేరాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



.మంథని టౌన్ మే 30 (నినాదం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్ పట్టణంలోని దత్తాత్రేయ ఆలయంలో పూజలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు రక్తదానం చేశారు. ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంతెన సత్యం ఆధ్వర్యంలో పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే పెద్దపెల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, లైసెట్టి రాజు, టి. రాజు, సాదుల శ్రీకాంత్, సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు .అనంతరం నాయకులు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష 60 ఏళ్ల తెలంగాణ కలలను నెరవేర్చినటువంటి గొప్ప వ్యక్తి శ్రీధర్ బాబు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే వేల కోట్ల నిధులను మంథని ప్రాంతాన్ని తీసుకువచ్చి ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఈ నియోజకవర్గంలో విద్యార్థులకు పోటీ పరీక్షల్లో నెగ్గేందుకు ఉచిత కోచింగ్ సెంటర్లు స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్స్ సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, సన్న బియ్యం పంపిణీతో పేదల కండ్లలో ఆనందం విరజిల్లుతుందని అలాగే రాబోయే కాలంలో నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే ప్రజా నాయకుడు శ్రీధర్ బాబు అని నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తా





.ఎలిగేడు(సుల్తానాబాద్), మే 30(నినాదం న్యూస్) ఎలిగేడు మండలాన్ని దశలవారీగా అభివృద్ధికి కృ షి చేస్తానని, త్వరలో పోలీస్ స్టేషన్ ప్రారంభం చే యబోతున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాలపల్లి, ఎలి గేడు,ర్యాకల్ దేవుపల్లి, రాముల పల్లి గ్రామాల్లో సీ సీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణల తో పాటు పలు అభి వృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గుల పోసి, ఇండ్ల పట్టాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఎలిగేడు మండలాన్ని దశలవారీగా అభివృద్ధి కృషి చేస్తున్నానని,త్వరలోనే పోలీ స్ స్టేషన్ ను ప్రారంభం చేయబోతున్నాం అని చెప్పా రు.నియోజకవర్గం లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి నిర్మా ణం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొను గోలు చేశామని అన్నారు.ధాన్యం తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండ దండలతో పనులు నిర్వహిస్తున్నామని అన్నారు.తాహసిల్దార్ యాకన్న, ఎంపీడీఓ, ఈ ఈ హౌసింగ్ అధికారులు ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి,దుగ్యల సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటశ్వర్ రావు, సత్తన్న, మనోహర్ రావు, రమేష్, రాంచంద్రం రెడ్డి, అంజయ్య, వెంకట్ రెడ్డి, కారణతి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రె స్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు

### -నగర పాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్



.కరీంనగర్, మే 30(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నగరపాలక సంస్థ లో తగిన ఏర్పాట్లు చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించు కొని కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో ఆవిర్భావ దినోత్సవ సన్నహాక సమావేశం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నగరపాలక సంస్థ ద్వారా చేయాల్సిన ఏర్పాట్ల పై కమీషనర్ చర్చించి దిశా నిర్ధేశం చేశారు. అధికారులకు కమీషనర్ సలహాలు సూచనలు చేసి ఆదేశాల జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం జూన్ 2 వ తేదిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నగరపాలక సంస్థ లో ఘనంగా నిర్వహించాలని అన్నారు. అధికారులు కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. నగరపాలక సంస్థ తో పాటు కళాభారతి భవనానికి చక్కటి లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జాతీయ జెండా ఆవిష్కరణ కు సంబంధించిన కార్యక్కమానికి సుందరీకరణ ఏర్పాట్లు చేయాలని కోరారు. నగరపాలక సంస్థ ద్వారా నగరంలో చేయాల్సిన ఏర్పాట్లు ఏమున్నా వాటిని వేగవంతంగా పూర్తి చేసి వేడుకలకు సిద్ధం చేయాలని కోరారు. నగరంలోని తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త జయశంకర్ సార్ విగ్రహం జంక్షన్లను పూలతో అలంకరణ చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ ద్వారా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లన్నీటీని ఎలాంటి లోటు పాట్లు లేకుండ చేయాలని ఆదేశించారు. వేడుకల్లో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ సంజీవ్ కుమార్, డీఈలు అయూబ్ ఖాన్, వెంకటేశ్వర్లు, ఏఈలు సతీష్, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ ఆపరేటర్లకు అవగాహన సదస్సు



.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సీఎండి ఆదేశాల మేరకు జమ్మికుంట, ఇల్లందకుంట ,వీణవంక మండల కేంద్రాల లోని కేబుల్ టీవీ ఆపరేటర్లతో డి ఈ లక్ష్మారెడ్డి సమావేశం నిర్వహించారు.హుజరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట మండల కేంద్రాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ అంబాలకు కేబుల్ ను లాగినప్పుడు సరియైన పద్ధతిలో ఉండేలా చూసుకోవాలని, హెచ్చుతగ్గులు ఉన్నట్టయితే విద్యుత్ శాఖ అధికారులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా కేబుల్ పోల్ బిల్స్ గతంలో ఉన్నవి హెచ్చుతగ్గులను సరిచూసుకోవాలని ప్రతి కేబుల్ ఆపరేటర్ తను కేబుల్ ను సరిగా ఉందా లేదా అని చూసుకొని పోల్స్ కు వైర్లను కట్టలు కట్టలుగా కట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యుత్ శాఖకు సంబంధించిన బిల్లులను ఆపరేటర్లు వెంటవెంటనే చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రాజేందర్, ఏఈ టౌన్ ఇంచార్జ్ వీణవంక ఏ ఈ సురేష్ రూరల్ రమేష్, సుష్మ తో పాటు మూడు మండలాలకు చెందిన కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఆర్టీఐని తిరస్కరించిన పంచాయతీ కార్యదర్శి, జిల్లా అధికారి పై కేసు నమోదు




.జమ్మికుంట, మే 30 (నినాదం న్యూస్):సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ) ప్రకారం దాఖలైన ధరఖస్తూపట్టించు కోక పోవడంతో పంచాయతీ కార్య దర్శి, జిల్లా పంచాయతీ అధికారి పై హుజురాబాద్ కోర్టు ఆదేశాలతో కేసు నమోదు అయ్యింది., వివరాల్లోకి వెళి తే ఇల్లందకుంట మండలానికి చెందిన మల్యాల గ్రామపంచాయతీ నివాసి వేముల తిరుపతి 2023 మే 18న గ్రామపంచాయతీ కార్యాలయానికి పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టు చేసితే పంచాయతీ కార్యదర్శి పోస్టును తిరస్కరించడంతో, అది తిరిగి తిరుపతికి వచ్చిన వెంటనే అ రిజిస్టర్ పోస్ట్ చూడగా రిజిస్టర్ పోస్ట్ పై పంచాయతీకార్యదర్శి"రిఫ్యూజ్" రాసి ఉండడము చూసి అ తరువాతఈ విషయాన్ని 2023 జూన్ 5న జిల్లా పంచాయతీ అధికారి వద్ద ఫిర్యాదు చేశారు . అయినప్పటికీ చర్యలు తీసుకోలేదని తిరుపతి ఆవేదన వ్యక్తం చేశాడు. తదనంతరం న్యాయవాది ఆడెపు లింగమూర్తిని సంప్రదించి, హుజురాబాద్ రెండవ మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేశారు.కేసు వాదనలు పరిశీలించిన కోర్టు, అప్పటి పంచాయతీ కార్యదర్శి మట్ల రాజేష్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## టీజేఎఫ్ రజతోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అల్లం నారాయణ

### రేపటి సభకు జలవిహార్ వేదిక సిద్ధం



**మే30 (నినాదం న్యూస్):** జలవిహార్‌లో మే 31న శనివారం జరగనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 సంవత్సరాల సభా ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం పరిశీలించిన మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజే ఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ. టీజేఎఫ్ ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జలవిహార్‌లో రజతోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏర్పాట్లను అల్లం నారాయణ తీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, టీజేఎఫ్ వ్యవస్థాపక సభ్యుడు ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూ జే కోశాధికారి యోగానంద్, సహాయ కార్యదర్శి యార నవీన్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. సభా నిర్వహణ ప్రధాన ప్రాంగణం, వేదిక, భోజ ఏర్పాట్లను వీరు పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయాలని అల్లం నారాయణ నాయకులకు సూచించారు.

## రైల్వే ప్రమాదాల నివారణకు ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు

**రాష్ట్రం సహకరించకున్నా కేంద్ర నిధులతో పనులు**

**రైల్వే సమస్యలపై అధికారులతో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**






**మేడ్చల్ మల్కాజిగిరి, మే30 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక రైల్వేలైన్లు, రైల్వేస్టేషన్లు ఉన్నాయని. దేశం నలుమూలలకు వెళ్ళే రైళ్లు ఈ ప్రాంతం గుండానే ప్రయాణించడం జరుగుతుంది. రైలు పట్టాలు దాటుతూ ప్రతి ఏడు వందలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ మరణాలకు శాశ్వత పరిష్కారం కోసం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ రైల్వే అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. సికింద్రాబాద్ లో నిర్వహించిన ఈ సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. పలు నిర్ణయాలు తీసుకున్నారు. అవసరం ఉన్న ప్రతి చోట రైల్వే అండర్ పాస్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని కోరారు. ముఖ్యంగా మనుషులు దాటడానికి ఎక్కువ సంఖ్యలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని సూచించారు. ఇవి లేకపోవడం వల్లనే పట్టాలమీద నుండి దాటుతూ చనిపోతున్నారని రైళ్ల సంఖ్య పెరగడం, రైళ్ల స్పీడ్ పెరగడం.. స్పీడ్ అంచనా వేయలేక మునుపటి లెక్కనే దాటేస్తామనే అతి విశ్వాసంతో రైళ్ళకింద పడుతున్నారు.

**సెల్ ఫోన్ మాట్లాడుతూ రైళ్ళను చూసుకోక పోవడం..**

చెవుల్లో ఇయర్ ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ హార్న్ కొట్టిన వినకపోవడం వంటి కారణాల వల్ల మరణాల సంఖ్య పెరుగుతున్నాయని ఎంపీ ఈ సందర్భంగా రైల్వే అధికారులకు వివరించారు. ఈ బ్రిడ్జీలు సరిపోయేన్ని నిర్మాణం చేసిన తర్వాత.. ఆక్సిడెంట్స్ నివారణ కోసం శాశ్వత పరిష్కారంగా రైల్వే ట్రాక్ పక్కన ఫెన్సింగ్ వేయాలని కూడా ఈటల రాజేందర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేకపోయినా రైల్వే, కేంద్ర నిధులతో ఈ పనులు పూర్తి చేయాలని సూచించారు. నెల రోజుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న రైల్వే లైన్ల పై పూర్తిస్థాయి స్టడీ నిర్వహించి రిపోర్ట్ ఇస్తామని అధికారులు చెప్పారు. కేంద్రమంత్రి నుంచి కూడా తగినన్ని నిధులు తీసుకురావాలని అభ్యర్థన చేశారు కచ్చితంగా తీసుకురావడానికి కృషి చేస్తాను అని ఈటల రాజేందర్ తెలిపారు.

**ప్రమాదకర స్థితిలో ఫతేనగర్ బ్రిడ్జి**

ఫతేనగర్‌లో 40ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్ఓబి ఎక్కి దిగటానికి మెట్లు కట్టారు. ఆ మెట్లు కూలిపోయి ఇద్దరు జారండ్ వాసులు తీవ్రంగా గాయపడ్డారు. పేరుకే ఫతేనగర్ రైల్వే స్టేషన్ కానీ ఫతేనగర్ వైపు కనీసం టికెట్ కౌంటర్ కూడా లేదు. గేటు కూడా బంద్ చేసి పెట్టారు.. దీనివల్ల వేలమంది ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై డిఆర్ఎం తో పాటుగా, సేఫ్టీ ఆఫీసర్ ఇతర రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాను. వెంటనే ఐరన్ మెట్లు నిర్మాణం చేయాలని కోరామని ఈటెల తెలిపారు. గేటు ఓపెన్ చేయాలని ఈటల రాజేందర్ మీడియాకు తెలిపారు. రైల్వే వేగన్లు, కోచ్‌లు నిలిపి ఉన్న ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో పలు ప్రాంతాలు సమస్యలు ఎదుర్కొంటు న్నాయి. నాలా నిర్మాణం చేయాలని కార్పొరేటర్ దీపిక ఈ సందర్భంగా వినతిపత్రం ఈటెలకు ఇచ్చారు. రైల్వే పరిధిలో తప్ప బయట నిర్మాణం చేయలేమని అధికారు లు చెబుతున్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్ ఎంసి, రైల్వే అధికారులతో సమన్వయంగా పనిచేసి నాలా నిర్మాణం కోసం తగుచర్యలు తీసుకుంటామని ఈ సంద ర్భంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. వినాయక నగర్, షఫీల్ గూడ, అల్వాల్, బొల్లారం, వెంకటాపురం ప్రాంతాలలో ఆర్ యూబీ, ఆర్ఓబి ల నిర్మాణం కోసం 90శాతం సమస్యలు పరిష్కారం అయ్యాయి. కావున త్వరలో వీటన్నిటికీ భూమి పూజ చేసుకునే పనులు ప్రారంభిస్తామని ఈటల రాజేందర్ తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ డిఆర్ఎం బ్రతేష్ కుమార్ జైన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఆర్పిఎఫ్ ఎస్పి అరోమాసింగ్, సీనియర్ డిసిఎం శఫాలీ, సీనియర్ కోఆర్డినేటర్ రామారావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మద, మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ దీపిక తదితరులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



## రోడ్డు ఇలా.. కార్యాలయాలకు వెళ్లేది ఎలా..?

### వర్షపు నీటితో బురదమయంగా మారిన రోడ్డు

**వనపర్తి ప్రతినిధి, మే 30 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో ఉన్న రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ కార్యాలయం, (ఐసిడిఎస్) సిడిపిఓ కార్యాలయం ముందు రోడ్డు బురదమయంగా మారింది. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రెండు కార్యాలయాలకు వెళ్లాలంటేనే ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లు భవనాల శాఖ కార్యాలయం ఆవరణలోనే (ఐసిడిఎస్) సిడిపిఓ కార్యాలయం కూడా ఏర్పాటు చేశారు. దీంతో పాటు మున్సిపల్ కార్యాలయానికి చెందిన చెత్త ట్రాక్టర్లు, స్వీపింగ్ మిషన్ తదితర వాహనాలు అక్కడే నిలిపి ఉంచడంతో కార్యాలయాలకు వచ్చి పోయే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లు భవనాల శాఖ కార్యాలయానికి సంబంధించిన కాంపౌండ్ గోడను కూల్చడంతో కార్యాలయాలకు అభద్రతా లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలికంగా మొరం వేయించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ శివకుమార్ ను వివరణ కోరగా తమ కార్యాలయానికి సంబంధించిన స్థలంలో ఇతర కార్యాలయం ఏర్పాటు చేశారని చెప్పారు. దీంతోపాటు మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన వాహనాలను మా కార్యాలయం ముందు నిలుపుతున్నారని చెప్పారు. కార్యాలయం ముందు రోడ్డు మరమ్మత్తు, కాంపౌండ్ వాల్, పాత భవనం మరమ్మతుల కోసం రూ.12 లక్షల ఎస్టిమేషన్ చేశామని, నిధులు మంజూరు అయితే పనులు చేయిస్తామని చెప్పారు.



## పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

**అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ**

**పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి**


**కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, మే30(నినాదం న్యూస్):** అడవిని నరకటం దేశద్రోహం కంటే ఎక్కువ అని, ఆలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అడవిని నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కనకగిరి అర్బన్ ఫారెస్ట్ పులిగుండాల ప్రాజెక్టు వద్ద ఏకో టూరిజం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పరిశీలించారు. పర్యాటకుల రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన వన విహారి బస్సును మంత్రి ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్‌తో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, పులి గుండాల ప్రాజెక్టు చరిత్ర, పర్యాటక అభివృద్ధి పనుల పురోగతి ని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి గత నలభై సంవత్సరాల క్రితం పులి గుండాల చుట్టు పక్కల గ్రామాలకు నీటి కరువు ఉండేదని, పులిగుండాల ప్రాజెక్టు నుండి ఇక్కడ ప్రజలు స్వయంగా కాలువ తవ్వుకొని చెరువులు నింపుకొని పంటలు పండించుకునే వారని పులిగుండాల ప్రాజెక్టునే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు జీవనాధారం అని తెలిపారు. ప్రకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని అడవిని నరకటం అంటే దేశ ద్రోహం చేసిన దాని కంటే ఎక్కువ అని అడవి నరకొద్దు అన్నందుకే గతంలో రెండు సార్లు నేను ఓడిపోయానని, ఓడిపోయిన ఫర్వాలేదు కానీ అడవిని నరకొద్దని, నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు ఇచ్చారు. టూరిజం ఉంటేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని, పులి గుండాల ప్రాజెక్టుకు పక్క రాష్ట్రాల నుండి ప్రజలు వచ్చేలా చూసి ఏకో టూరిజంగా అభివృద్ధి చెందేలా చూసుకోవాలని తెలిపారు. పులి గుండాల ప్రాజెక్టు ను సెంటర్ పాయింట్ చేసి అభివృద్ధి చేస్తే పల్లెలబాయి గుట్ట వరకు టూరిజం కోసం వచ్చిన ప్రజలు నేరుగా భద్రాచలం వెళ్ళి రాములోరిని దర్శించుకోవచ్చని అన్నారు. పకృతి అందాలు భవిష్యత్తు తరాలు చూసేలా అడవిని కాపాడుకోవాలని ఫారెస్ట్ ను నరికారని తెలిస్తే ఆ భాద్యత ఫారెస్ట్ అధికారులదే అని మంత్రి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే తరాలను పార్క్ కు తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి సాధించడం ఎలా అనే అంశం తెలియజేసేలా పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రకృతిని ధ్వంసం చేయడం వల్లే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు పార్క్ అభివృద్ధి చేపట్టామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పార్క్ ను సందర్శిస్తున్నారని, ఇక్కడి అంశాలు కుటుంబ సభ్యులతో పంచుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి ఈ పార్క్ లు ఉపయోగమని అన్నారు. ప్రకృతిని కాపాడుతూ అభివృద్ధి సాధించాలని మన సంప్రదాయంలో ఎప్పటీ నుంచో ఉందని, దానిని మనం నిరంతరం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసిఎఫ్ డి. భీమా నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం సరికాదు



**జ్యూరీ చైర్మన్ మురళీమోహన్**

తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

## గత చిత్రాలకూ గద్దర్ అవార్డులు

### 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీ నటుడు, జ్యూరీ చైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మిడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి **ప్రథమ ఉత్తమ చిత్రం:** రన్ రాజా రన్, **రెండో ఉత్తమ చిత్రం:** పాఠశాల, **మూడో ఉత్తమ చిత్రం :** అల్లుడు శీను ఎంపిక చేశారు. 2015లో **ప్రథమ ఉత్తమ చిత్రం:** రుద్రమదేవి, **రెండో ఉత్తమ చిత్రం:** కంచె, **మూడో ఉత్తమ చిత్రం:** శ్రీమంతుడు, ఎంపికయ్యింది. 2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2, రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి, రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో.. రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫోటో, మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.

**ఆరు ప్రత్యేక అవార్డులివే..**

**ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ**
**పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం**
**బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్**
**నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు**
**కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ**
**రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్**

## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు

### అదృష్టంగా భావిస్తున్నానన్న బాలయ్య




తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటిం చిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు–న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు–న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు–న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.

## ముగ్గురు హీరోల భైరవం

### తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్‌లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు–శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ. ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది. కానీ స్క్రీన్‌ప్లేలో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్‌వుడ్ ఎపిసోడ్‌తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్‌కి ముందు ఓ ముప్పై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్‌ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.

## తప్పుచేస్తే.. క్షమాపణ కోరేవాడిని : కమలహాసన్



స్టార్ యాక్టర్ కమల్‌హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్‌లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీ య రంగు పులుముకుంది. కమల్‌హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామ ని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి. అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడు తున్నారు.



## కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక

### మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం..



సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసినవిషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరతకుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741